(ఇరువురును నడిచిపోయిరి.) సా- యముడా, మెల్లగా నడువుము య- అమ్మా! అటులనే కానిమ్ము. సా- యముడా! యిక నిలువుము. సావిత్రి భర్తసమీపమునకు వచ్చి అతని తలను తన తొడపై నిడుకొని యముని పంపెను. రాత్రి పండ్రెండుగంటల వేళ సత్యవంతుడు కన్నులు తెరువగా సావిత్రి సంతోషపడెను. ఈశ్వరా ఇతని వివాహమాడవలదని నారదుడు చెప్పినను మనసా వరించిన యితని వదలి మరియొకని పెండ్లాడనని పట్టుపట్టితినే ఆఫలము కదా యిది. ఆమనోదార్ఢ్యముకదా నన్ను కాపాడెను అనుకొనెను. సత్యవంతు డపుడు, సావిత్రీ! మన మైదుగంటలకు వచ్చితిమి. సంధ్యాకాలము గతించెను. నన్ను లేపకుంటివి. తలిదండ్రులు దుఃఖించుచుందురు కదా యని యడుగగా, మీరు గాఢనిద్రజెందియున్నారని లేపనైతిని. రెండు సంధ్యలునుచేర్చి వార్చుకొనవచ్చును. అత్తమామలు అల్లాడుచుందురు. నేనుసహా మీతోడ వచ్చియున్నాను. విషయమునంతయు ఉదయమున చెప్పెదను. ఇపుడు ప్రొద్దుపోవును అని చెప్పి అన్ని వస్తువులను తాను యెత్తుకొని, భర్తతోడ బయలుదేరి యిరువురును అర్ధరాత్రికి ఆశ్రమమునకు పోయి చేరిరి. ఇంతలోపల ద్యుమత్సేనుడు తన కొడుకు కోడలు రాకుండుటకు కారణము తెలియక చింతించి భార్యతోడ వెదకుచుపోయి మీరు చూచితిరా అని అడుగుచుపోయి ఋషుల శిష్యులను వెదుక బంపెను. రాత్రి తొమ్మిది గంటలకు ద్యుమత్సేనునికి కన్నులు తెలియగా నతడు భార్యను జూచి నాకన్నులు తెలియుచున్నవని చెప్పెను. ఏస్వామి కన్నులనిచ్చెనో ఆస్వామియే బిడ్డనిచ్చును అని ఆమె యుత్తర మిచ్చెను. ఆభార్యాభర్తలు అందందు వెదకుచుండగా సావిత్రిసత్యవంతులు పోయిచేరిరి. ద్యుమత్సేనుడు కొడుకును జూచి పుత్రా నాకన్నులువచ్చినది గొప్పకాదు. నీవు సురక్షితముగ వచ్చితివేయని సంతోషించెను. అపు డచటనుండిన ఋషులెల్లరు సంగతి యేమని యడుగగా, నాకు ఒకటియును తెలియదు. నేను నిద్రించి లేచితిని. నాభార్య నాకు యేసంగతియును చెప్పలేదని సత్యవంతుడనెను. అమ్మా సంగతియేమి చెప్పుమని ఋషులును, ద్యుమత్సేనుడును అడుగగా, నేను యితని మనసా వరించితిని. ఇతని కొక సంవత్సరమే ఆయువు గలదని నారదుడు చెప్పెను. నేను నాయభిప్రాయమును మార్చుకొనలేదు. నీమనోదార్ఢ్యమేనిన్ను కాపాడునని నారదు డనెను. ఆమాటనమ్మి నాతండ్రి నన్నితని కిచ్చెను. నాభర్త మృతినొందు దినమును తెలిసి నేనును అతనివెంట పోతిని. పతిపాదమే గతియని నమ్మియుంటిని. దానిని నమ్మియే పోతిని. యముడు యితని ప్రాణ మపహరించగా అతనివెంటనంటితిని. మామగారి కన్నులు రావలయునని కోరితినని చెప్పగా ద్యుమత్సేనుడు సరి 9 గంటలకు నాకన్నులు తెలిసినవని చెప్పెను. పిమ్మట రాజ్యము రావలయునంటిని. వచ్చునని యనెను. నాతండ్రికి పుత్రులు కలుగవలయు నంటిని. పిమ్మట ఈశ్వరుని భర్తపాదములను స్మరించి సత్యవంతుని సంబంధముగల పుత్రులనడిగితిని. యము డటులే యగునని వరమిచ్చెను. నేను మరలి వచ్చుచుండగా యముడు నన్ను

మోసపుచ్చితినని తెలిసికొని నన్ను పిలిచి చేయునది లేక యోచించుచుండగా త్రిమూర్తులు ప్రత్యక్షమై యితని లలాటలిఖిత రేఖను తుడిచి యితనికి దీర్ఘాయువు ప్రసాదించిరి. యముడు ఆత్మను శరీరమున విడువగా నా ప్రాణనాథుడు లేచెను. సంగతి దెలుపుమని యడుగగా ప్రొద్దాయెనని వచ్చితిని. మీ అనుగ్రహము, పెద్దల యనుగ్రహము, నామనో దార్ఢ్యములచేత యిటులాయెనని యామె చెప్పగా వారు అమ్మా నీవు ఆడుదానివిగ జన్మించినందుకు సార్థకమాయె ననిరి.

అపుడు దేవదుందుభులు ఘోషించినవి. పుష్పవృష్టిగురిసెను. ఈ వేడుక చూడ ఋషులు వచ్చిరి. అహా పతిభక్తికిగల శక్తియెట్టిది. ఎల్లవారికిని యము డనిన భయము. అట్టి యమునికి సావిత్రి యనిన భయము. ఇటులెల్లవారును పొగడుచుండ మంగళ వాద్యములు వచ్చెను. సద్భావముగల మంత్రులు వేచియుండి శత్రుసంహారముగావించి యరణ్యమునకు వచ్చి సకల మర్యాదలతో వీరిని పల్లకిలో గూర్చుండబెట్టుకొని పోయి ద్యుమత్సేనుని రాజుగచేసి, సత్యవంతునికి యువరాజ్యపట్టాభిషేకము చేసిరి. సావిత్రి తండ్రికి నూర్గురు బిడ్డలు పుట్టిరి. ఈసావిత్రి తన్ను భర్తను అత్తమామలను తండ్రిని కాపాడుకొనెను. ఇంతకును కారణము యీమె పతిభక్తియే కదా.

---

(44) కవచ కుండల దానము.

పాండవుల వనవాసమాయెను. పండ్రెండవసంవత్సరము ముగియవచ్చెను. ఇంద్రునికి యోచన కలిగెను. పాండవులు వనవాస అజ్ఞాతవాసములు ముగించి తమరాజ్యము నీయుడని అడుగుదురు. దుర్యోధనుడు యీయడు. (కొన్ని దినములు ఒకయింట బాడుగకు ఉండువారు యింటికి సున్నముకొట్టి సందులో నాల్గు అరటిచెట్లనుంచి మిద్దెమీద కొన్నిక్రోటను చెట్లనుంచి అభిమానముతో నుందురు. ఇంటివాడు యింటినడిగిన యిచ్చుటకు మనసులేక యీయకుందురు. పిమ్మట యింటియజమాని న్యాయస్థానమునకు పోయి వీరిని లేవనెత్తవలసియుండును.) అటుల పాండవులు అడుగగా రుచిమరిగిన దుర్యోధనుడు యీయడు. వీరికి యుద్ధమగును. వారిలో కర్ణుగును వీరిలో అర్జునుడును ముఖ్యులు. కర్ణునికి కర్ణకుండలములు కవచము దేహముతోడ పుట్టెను. వాడు వానితోనుండిన వాని చంపుటకు వీలుపడదు. కవచకుండలములు వాని విడిచిపోయిన వాని చంపనగును. అవి వానియొద్ద నుండిన మనబిడ్డకు కష్టము. అవి వాని నెటుల విడుచును. నేనొక యాచక బ్రాహ్మణుడనై పోయి వాని నడిగెదను. కర్ణుడు దాత. తోడనే కోసి యిచ్చును. అనితలచి ఇంద్రుడు బ్రాహ్మణవేషములో పాండవుల క్షేమముకోరి వచ్చెను. ఇంద్రుడిటుల పోయి అడుగబోవుచున్నాడని సూర్యునికి తెలిసెను. తనపుత్రునికి హానియని యోచించెను. దేవరహస్యము దేవతలకు తెలియును. దేవతలు

ఒకరితోనొకరు మాటలాడుకొనసాగిరి. రహస్యము బయలుపడెను. కవచకుండలములను యాచించుటకు ఇంద్రుడు, యీయవలదనుటకు సూర్యుడు, వచ్చిరి. తనపుత్రుని కాపాడవలయునని ఇంద్రుడు, తనపుత్రుని కాపాడవలయునని సూర్యుడు ప్రయత్నించిరి. సూర్యుడు పెద్ద తేజస్వియైన పురుషునివలె స్వప్నములోవచ్చి లేపగా కర్ణుడు నమస్కరించెను. తండ్రీ! నీ క్షేమమును కోరి వచ్చితిని అని ఆశీర్వదించెను. కర్ణా ఒకమాట చెప్పుటకు వచ్చితిని. అటులే చేసెదనని చెప్పుము. కొందరు చేసెదనని మాటతప్పుదురు నీవటుల చేయవు. చేసెదననిన చేయుదువు. చేసెదవాయని సూర్యుడనెను. కర్ణుడు– మీరెవరు. ఇంత ఆదరణతో చెప్పుచున్నారు. మీకును నాకును సంబంధమేమి సూ– నాయనా ప్రకాశము చూచుచున్నావే. ఎవరుగ నున్నానురా. క– సూర్యుడవుగ నున్నావు. సూ– బిడ్డా నీవు నాయనుగ్రహమున కుంతికి పుట్టితివి. నేను నీతండ్రిని. సూర్యుడను. క– ఇంతప్రీతితోవచ్చి చెప్పుటకారంభించితివే. సంగతి చెప్పుము. సూ– ఈకుండలములు కవచము నీదేహముతోడనే బుట్టినవి. క– ఔను. అటులే చెప్పుదురు. (కర్ణునియొక్క– కవచమునకు ముఖములేదు. విశ్లేషము లేదు. అనగా బత్తాసులువేయుట తీయుటలేదు. దేహముతో అంటుకొని యుండును.) సూ– ఈకుండలములు కవచము చేత నీకెంత శోభ. ఇది యితరులకు ఉన్నదా. (కర్ణుడు అంజలిచేసి వినుచుండెను.) సూ– ఇంద్రుడు బ్రాహ్మణరూపముతో వచ్చును. కవచకుండలములను యాచించును. నీవు మహాదాతవు. ఇత్తువు. అటుల యీయకుము. క– ఇదిచెప్పుటకా వచ్చితిరి. నేనటుల చెప్పను. అట్టివాడుక లేదు. లేదనుట నాకు తెలియదు. నేడువింటిని. ఇంద్రుడు బ్రాహ్మణవేషముతో వచ్చిన లేదనను. సూ– ఓరీ నేను నీ క్షేమము కోరి వచ్చి లేపి చెప్పిన వినవా. నాఆజ్ఞమీరి యిచ్చినయెడల తోడనే చచ్చెదవు. యుద్ధములో శత్రుల చేత సులభముగ చంపబడుదువు. ఇంద్రుడు వచ్చినతోడనే స్తోత్రము చేయును. దానికి యేమరిపోకుము. యాచించును మంచిమాటలు చెప్పును. మోసపోయి యీయకుము. (ఇచ్చుస్వభావము గలవానికి యీయకుమనిన కోపము వచ్చును. కృపణునికి యిమ్మనిన కోపము వచ్చును.) సూర్యుడిటుల చెప్పగనే కవచకుండలములు నాదేహముతోడ పుట్టెను. వీని యిచ్చిన నశింతును.ఇది దేవరహస్యము బిడ్డయని సంగతి చెప్పితిరి. న్యాయమేను. నాకు ఆదిపట్టలేదు. నేను యీయకుండను. ఇంతపెద్దవాడు వేదస్వరూపుడు ఇట్టివాడు బ్రాహ్మణు డడిగిన నీయకు మనుచున్నాడే. నేను అతని పుత్రుడను. దుర్యోధనాదులసహవాసము గలవాడను. ఇట్టివానికి యీయవలయునని తోచుచున్నదే. ఈయనకు యింత తోచలేదే అని ఆశ్చర్యముచేత కొంచెము నవ్వువచ్చెను. దానమిచ్చుటకై హర్షించెను. ఇదివరకు సామాన్యబ్రాహ్మణుల కెందరికో యిచ్చితిని. దేవతలు వచ్చి అడిగిన నీయవలయునని ఆశయుండెను. అడుగబోవువాడు సామాన్యుడా. ఇంద్రుడు. ఆయనకు నాయొద్దకువచ్చి అడుగవలయునని తోచుచున్నదే. ఊరకుండిన ఒప్పినటుల

అర్థమగును. బదులు చెప్పకున్న సమ్మతించినటుల అగును. అది యింకొక దోషమని తలచి కర్ణుడు తండ్రీ అనెను. సూ— ఏమి. క— మీకు పేరేమి. సూ— సూర్యుడు. క— మరియొక పేరేమి. సూ— అర్యమా. క— తండ్రీ. ఒకసంకటము. మీరు వేదస్వరూపము మీకు యేర్పడిన పేరులలో నొక గొప్పపేరు పోవునని సంకటము. నాకు చెడుగు వచ్చిన మీకు దుఃఖము. మీకువచ్చిన నాకు దుఃఖము. సూ— అదియేమి. క— ఎవడు తన చేతులార దానముచేయునో, తనపుత్రుడు పౌత్రుడు తనవంశమువారు దానము చేయ వలయునని కోరునో, వానికి అర్యమా యనిపేరు వేదమున నున్నది. పౌత్రుడు వలదు. సాక్షాత్ పుత్రునికి మీరు చెప్పుచున్నారే. వేదమున చెప్పియున్నదే. అర్యమా యనిన అట్టిబుద్ధికలవానికని మీరు పక్వపరచి చెప్పుచున్నారే ఇక ఆపేరు పోవునే. తండ్రీ నీనాలుక యీవిషయమున తెగించి యీయవలదని చెప్పెనే మిగుల ఆశ్చర్యముగ నున్నది. సూ— (పుత్రవాత్సల్యముచేత) ఓరీ! అధికప్రసంగివిగ నున్నావు. నీక్షేమము నకై చెప్పిన నిటు లనుచున్నావు. నీవు పోదువు. క— తండ్రీ లోకములో యశస్సుముఖ్య మైనది. స్థూలదేహము పోయినను అనేకులు యశస్సను కాయములో జీవించియున్నారు. కావున ఆతలపుచేత యిచ్చెదను. (శయః అనగా చేయి యని యర్థము. యశః అనగా కీర్తియని యర్థము. శయః అనుదాని త్రిప్పిన యశః అగును. అనగా శయః అనునట్టి (వెలికిలగనుండు) చేయి తిరిగిన యశః అనునట్టి కీర్తికలుగును. (దానముచేసిన కీర్తికలుగునని భావము.) కర్ణుడిటుల చెప్పగనే సరి వీనిది మిగుల దాతృత్వముగల చేయి. వినడు నాకు బుద్ధిచెప్పుచున్నాడు ఖండితముగ చెప్పుదమని తలచి, సూ— ఓరీ! నీవు యిచ్చిన తోడనే చత్తువు. నీకు మరణము సమీపించెను. వినాశకాలే విపరీతబుద్ధిః అని యున్నదికదా. క— ఇచ్చిన నెపుడు చత్తును. సూ— ఇపుడే పోవు. యుద్ధమగును. అపుడు పోదువు. కవచకుండలములు ఉండిన అర్జునుడు పోవును. ఇచ్చిన నెపుడు యుద్ధమో అపుడు పోదువు. (ఇది దేవరహస్యము, అది స్వామికి తెలియును, వారివారిబిడ్డలను గాపాడుట ధర్మముగాన అచ్చటచట ప్రేరేపించెను. కవచకుండలము లీయకుండినయెడల యెట్టిసహాయముండినను అర్జునుడు పోవును. కవచ కుండలములు పోయిన అర్జునుడు వీనిచంపును, స్వామి యిటుల యేర్పా టుచేసెను.) క— ఎపుడు పోదును. సూ— ఎపుడు యుద్ధమో అపుడు. క— తండ్రీ యుద్ధ మగువరకు ఉందునా. సూ— ఉందువు. క— ఇంద్రుడు వచ్చి అడిగి యీయకున్న, తలవంచి మహాదాతయని వచ్చితినే యీయలేదేయని అతడు చింతించుచు పోయిన అతనిలో డనే నాప్రాణము పోవును. తండ్రీ రేపే పోవుట శ్రేష్ఠమా, ఎపుడో పోవుట శ్రేష్ఠమా. సంకటపడుచు యాచకుడు గడపదాటగా నాప్రాణము నిలుచునా. సూ— అటులైన నీయవలయునని తీర్మానించుకొంటివా. క— ఇంద్రుడు బ్రాహ్మణవేషముతో చేయిచాచి అడిగిన నిత్తును. ఇదివరకు దాతయనిన పేరు మీవలన పోకూడదు. సూ—

ఏమిరా అంత ఒత్తిచెప్పుచున్నావు. వాడను. అందరివలె నేకదా క- యాచిం
చుచు దినమును వచ్చు యాచకులకు యిచ్చుట హెచ్చుకాదు. (చిన్నచిన్న దానములు
పరలోకమునకు సాధకము. గొప్పదానములు యశస్సునకు ఉపయోగపడును.) ఇంద్రు
నికి ఐశ్వర్యము, ఆధిపత్యము ఉన్నవి. అతడు దరిద్రుడా. కల్పవృక్షము కామధేను
వు చింతామణి మొదలగునవి యేదేది యడిగిన నది యంతయు నిచ్చును. అమూడును వాని
స్వంతము చింతామణి అందరిచేత త్రొక్కబడు స్థలమున అనగా అతనిభవనము దళవరు
సతోడ నున్నది. పాలకు కామధేనువుఉన్నది. కల్పవృక్షము అతని కంచెలో మొలచియుం
డునది. ఇవి ఐదువృక్షములు గలవు. అట్టివాడు అధికారము చెల్లించుచు అడుగలేదు.
యాచింపబోవుచున్నాడు. అతనికి యిచ్చినచో దాతయని నాపేరు స్వర్గలోకమునకు పోవు
ను. నాకీర్తి అభివృద్ధి యగును. సూ- (మరల జాడగ) నాయనా కవచకుండలములు వేసికొన్న
అర్జునుడు చంపకురా కవచకుండలములు పోయిన వాడు చంపునురా. వాడులేకున్న
వేరొక్కరు నీసమీపమునకు రారురా. అర్జునునికిని నిన్ను జయించుటకు కాదురా. క-
ఇంద్రుడు సహాయుడైనను వల్లకాదా. సూ- ఇంద్రుడు బాణమై నిలిచినను నీవు పోవు.
క- భగవద్గీత 2 అధ్యా 27 శ్లో వలె ఎప్పుడైనను పోవలసియున్నది. రేపే పొమ్మనెదరా.
కొన్నిదినములు ఉండమనెదరా. సూ- నాయనా యిమ్ము కొన్నిదినము లుండుము. ఓరీ
యింతచెప్పినను నామాట వినకున్నావు. నేను యింతదూరము చెప్పినదానికి ప్రయోజన
మేమిరా. క- తండ్రీ ఆమాటతప్ప వేరేదియైన చెప్పుము చేసెదను. సూ- ఒకసంగతి.
అదిచేసిన బాగుగ నుండును. క- అదితప్ప యేదియైనను చేసెదను. చెప్పుము. సూ-
ఇంద్రుడు వచ్చిన వానికి యిమ్ము. వానియొద్ద వేరొకటి గైకొనుము. క- అటులే
చేసెదను. సూ- ఇంద్రా నీవు అడిగినటుల కవచకుండలముల నిచ్చెదను. ఆత్మరక్షణకు
వేరేదియైన నిమ్ము అని అడుగుము. క- అహా అడిగెదను. సూ- వానియొద్ద శక్త్యాయు
ధమును గైకొనుము. అది అమోఘమైనది. (గురితప్పనిది.) కర్ణా బ్రహ్మసృష్టిలో నీకెవ
రినిగూర్చి భయమురా. క- అర్జును డొకడే. సూ- వాని చంపిన చాలును. దాని గైకొ
నుము. క- సరి. తండ్రి నాకు హితము చెప్పితిరి. దేవరహస్యమును చెప్పుచున్నారు.
దాతనగుటచేత తమమాట వినలేదు. మన్నింపవలయును. ఆత్మరక్షణకు శక్తి ఆయుధ
మును గైకొను మనుచున్నారు. గైకొనెదను. భగవద్గీత, 17 అధ్యా 20 శ్లో సాత్విక
దానము చెప్పబడెను. ప్రతిఫలముగోరుటచేత సాత్వికదానములో ఒకలక్షణము తగ్గినను
తండ్రివిగాన హితమునాన సమ్మతించెదను. సూ- కర్ణా! పోయివత్తునా. ప్రొద్దాయె
ను. క- తండ్రీ! కవచకుండలములు పుట్టినపుడే ఉండెనని చెప్పుదురే. మీరును అటులే
చెప్పుచున్నారు. అటు లుండునా. స్వామికి అటు లుండతగును. సూ- అది రహస్యము.
వసుదేవుని చెలియలును శూరుని కూతురును కుంతిభోజుని దత్తుకూతురును అగుకుంతి
కన్యగానుండునపుడు అచ్చటికి దూర్వాసుడు వచ్చెను. చాతుర్మాస్యము. ఒకసంవత్సర

ముండెను. అయనకు మిగుల కోపము. వీరిని ఉపచరించుటకు రాజువలన నగు నా. కుంతిని సేవార్థము నియోగించెను. కుంతీ యెన్నిచోటులకో పోతిని. నాకోపమునకు పాత్రులు కానివారు లేరు. నీవు ఉపచరించితివి. సంతోషించితిని. ఒకమంత్రము నుపదేశించెదను. ఏదేవతను పిలిచినను రావలయును అని చెప్పెను. అది పెండ్లికానిది. మంత్రము ఫలించునో లేదోయని జపించెను. నేను వచ్చితిని. ఏల పిలిచితివని అడిగితిని. మంత్రము ఫలించునో లేదోయని పిలిచితి ననెను. అటుల కాదు. నీయంగసంగము కావలయును. లేకున్న శపింతునంటిని కన్యనే మరల పెండ్లికావలయునే అనెను.కన్యాత్వము పోదంటిని. అటుల సుఖముగ నుండిన మరల కన్యాత్వము వచ్చు నంటిని. సరి. కన్యనగుదునంటిరే కన్యనుగ చేసిపొండనెను. అటుల కాదు. నావీర్యము ఊరకపోరాదు ఒక పుత్రుడు కలుగవలయునంటిని. పుత్రుడు కలుగవలయు ననుచున్నారే వానికి మీవలె ప్రకాశమును కవచకుండలములును ఉండవలయును. మహాబాహు మహాశూరుడుగ నుండవలయును. ఇందునకు ఒప్పితిరేని మీమాటప్రకారము చేసెద ననెను. సరియంటిని. మనఃపూర్వకముగ అనుగ్రహించితిని. కుంతికిని నాకును అంగసంగమాయెను. తోడనే గర్భమై ఆమె నిన్ను కనెను. క– తండ్రీ కుంతికాపుట్టితిని. అచ్చటనుండక దుర్యోధ మునియొద్ద చేరితినే అదెటుల. సూ– బిడ్డా! కుండలములు కవచము వేసికొని నీవు నిలిచిన దాని పెండ్లాడువారు వీడెవడని యడుగరా. పెండ్లాడుటకుమునుపు జన్మించెనని చెప్పవచ్చునా. చంపరాదు. శిశుహత్య యగును. అందుచేత పెట్టెలో మెత్తవేసి దిండు వేసి నిన్ను పరుండబెట్టి ఆహారాదులుంచి ఆపెట్టెను అశ్వనదిలో విడిచెను. క– తండ్రీ బ్రతికియున్నానే. సూ– వినుము. అచ్చటినుండి ఆపెట్టె చర్మణ్వతి నదికి పోయెను. అది సంగమప్రదేశము. కావున అచ్చటినుండి గంగకు పోయెను. అటుల గంగలో పోవుచుండి అది చంపావతిపట్టణము చేరెను. అది ధృతరాష్ట్రుని సారథ్యము చేయువారు ఉండు ఊరు. అనగా సూతులుండు ఊరు. అది అచట చేరెను ధృతరాష్ట్రునికి పరమ మిత్రుడు అతిరథుడు వానిభార్య రాధ. మహారూపవతి. వారికి సంతతి కలుగలేదు. అశ్వత్థప్రదక్షిణములు చేసిరి. రామేశ్వరమునకు పోయిరి. కలుగలేదు. ఇరువురును గంగా స్నానమునకు వచ్చిరి. పెట్టె పోవుచుండెను. అదిబాగుగ నున్నది దానిలో నేమున్నదో. నాకు భయముగనున్నది. ఎవరికైనను యెత్తమనుము అని రాధ అడుగగా అతిరథుడు పనివారితో చెప్పెను. వారు దాని ఎత్తిరి. అది ప్రకాశించుచుండెను. తెరువబోగా రాలేదు. యంత్రములు తెచ్చి తెరచిరి. లోపల నేముండునోయని బాణములతో నుండిరి. లోపల నీవు ఉంటివి. వారు నిన్ను పిలుచుకొనిపోయి పెంచిరి. ధృతరాష్ట్రుని స్నేహితుడుగాన నిన్ను హస్తినాపురమునకు పిలుచుకొని పోయిరి.దుర్యోధనుడును నీవును ఒకటిగ చదివితిరి. మీకు స్నేహమాయెను. దుర్యోధనుని స్నేహముచేత నీవు పాండవులకు విరోధివైతివి. యుద్ధ మగును. నేనే కవచ కుండలములను యీయ

మనునటుల చేసితివి. శక్తిని గైకొనుము. ఇక పోవుదునా. క– పోయిరండి. (కర్ణునితో చెప్పి సూర్యుడు పోగనే) ఇంద్రుడు వచ్చెను. కర్ణుడు. రండి. ఇదివరలో నెట్టి యాచకులు రాలేదు. కూర్చుండుడు. ఇంద్రుడు. కార్యార్థినై వచ్చితిని. నీ కవచ కుండలములు కావలయును క– ఇచ్చెదను ఆక్షేపణము లేదు. ఇది ఆత్మరక్షణకై యున్నది. ఆత్మ రక్షణకు యేదైనను శక్తినీయుము. ఇం– అనేకులను సంహరించుటకు కావలయునా. క– ఒకడున్నాడు. ఒకని చంపునటుల యిమ్ము. అంతమాత్రము చాలును. ఒకని చంపును అనిచెప్పుము. ఇం– వాడెవడు. క– పిమ్మట చెప్పెదను. ఇం– ఒకని చంపిన చాలునా. క– చాలును. ఇం– ఒకశక్తి నిచ్చెదను. యుద్ధములో నెవనిమీద వేసెదవో వాడు యెవడైనను చంపియే తీరును. గొప్పవానిమీద వేయుము. వాడెవడు. క– ఎవడైననేమి చంపునాలేదా. ఇం– ఆహా చంపును. కర్ణుడు యిటు లడుగగనే వీడు యిదివరలో నిటుల అడుగలేదు. సాత్వికదానములో కొంచెము తగ్గెను. ఇటుల అడుగుమని సూర్యుడు చెప్పెనేమో. సరి నాపుత్రుని నేను కాపాడుకొనునటుల అతడును అతనికొడుకును కాపాడుకొనుట న్యాయమే. ఈశక్తిని అర్జునునిమీద ప్రయోగించునేమో. అర్జునుని కాపాడుటకు వచ్చి వాని చంపుటకు యేర్పాటు చేసితినేయని ఇంద్రుడు చింతించెను. భగవద్గీత 9 అధ్యా 22 శ్లోకమటుల యోగక్షేమ నిర్వాహకుడగు కృష్ణునికి చింతకలిగెను. ఆహా పాండవుల నిదివరలో కాపాడితిని యిటులనేటప్పించెనని జ్ఞాపకములో నుంచుకొని యుండెను. యుద్ధము ప్రారంభముకాగా ఒకనాడు రాత్రియుద్ధమేర్పరచి ఘటోత్కచుని రప్పించెను. అందరును పారిపోయిరి. మీకేమి పని. నేను మీకై రాలేదు. ఆకర్ణునికై వచ్చితిననుచు ఘటోత్కచుడు వచ్చెను. శక్తిని ఉపయోగించవలయునని స్వామి తలచెను. ఘటోత్కచుడు సేననంతయు కాల్చివేసెను. కర్ణా నేను బ్రతికినకదా శక్తిని వేయుమని దుర్యోధనుడు చెప్పెను. అర్జునునిమీద ప్రయోగించవలయునని కర్ణుడనగా రేపు మనమందరమును చేరి చూతము. నేడు వేయుమని దుర్యోధను డనెను. కర్ణుడు శక్త్యాయుధమును వేసెను. ఘటోత్కచుడు క్రిందపడెను. పాండవులు హాయని యేడ్చిరి. స్వామి సంతోషించెను. కృష్ణా యేల సంతోషమని పాండవులనగా స్వామి సంగతిచెప్పి చెల్లెలు సుభద్ర బాగుపడవలయు ననెను. ఈకథ ముందువచ్చును. కవచమును యీయవలయు ననిన చర్మమును కోసి యీయవలసి యుండెను. అటుల కోయగా చర్మముతోడను మాంసముతోడను వీడివచ్చెను. వాని యిచ్చెను. కర్ణమును కోసి కుండలముల నిచ్చెను. కర్ణుడు కవచకుండలములను కోసి యీయుగా ఇంద్రాదులును బ్రాహ్మణులును పుష్పవృష్టిచేసిరి. ఇటుల దేహమును కోసి యిత్తురాయని అందరు ఆశ్చర్యపడిరి. కర్ణుడు కవచకుండలముల నిచ్చెనని దేవేంద్రుడు చెప్పగా, నేను అడిగినదాని నిత్తునుగాని యిటుల దేహమును కోసి యీయనని కామధేనువు విశేషముగ ఆశ్చర్యపడెను.

(45) యక్ష ప్రశ్నము.

పాండవుల వనవాసము యెటుల ముగిసెనని జనమేజయుఁ డడుగగా వైశంపాయనుడు ఇటుల చెప్పెను. పాండవులు కామ్యకవనమున కొంతకాలము, ద్వైతవనమున కొంతకాలము ఉండుట వాడుక. ద్వైతవనమున తీర్థములు విశేషముగ నుండెను. ఇక మరల నిచటికి వత్తుమా. ఈసంవత్సరము ముగిసిపోయిన యెడల అజ్ఞాతవాసము చేయవలసియుండును. పిమ్మట యుద్ధము రాజ్యభారము యేర్పడును. శేషించియుండుతీర్థములలో స్నానము చేయువలయును. అని తలచి పాండవులు కామ్యకవనమును విడిచి ద్రౌపదితోడ ద్వైతవనమునకు వచ్చి చేరిరి. వారితోడ అనేక బ్రాహ్మణులు వచ్చిరి. వారు ద్వైతవనమున నుండిరి. అటులుండగా నొకదినము అచట వాసముచేసెడు వానప్రస్థుడైన యొకబ్రాహ్మణుని అరణిభాండమును ఒకజింక కొమ్ములతో యెత్తుకొని పోయెను. ఔపాసనమునకై పూర్వారణి ఉత్తరారణి చేర్చి మథించినయెడల అగ్ని పుట్టును. ఆరెండుకొయ్యలను కృష్ణాజినములో చుట్టి భాండములో నుంచియుందురు. బ్రాహ్మణుడు అటుల వానినుంచియుండగా ఒకజింక దానియెత్తుకొని పోయెను. వనప్రదేశమున చెట్లులతలు యీప్రక్క ఆప్రక్క మొలచియుండెను. జింక వానిమధ్య పరుగెత్తెను. అటుల పరుగెత్తి పోవుచుండగా యిరుప్రక్కలనుండిన యెర్రని చిగురుటాకులు అరణిభాండముమీద పడుచుండెను. ఆచిగురులు జింక పరుగెత్తునపుడు గాలివీచి యిటు అటు కొట్టుకొనుటచేత లోపలనుండు అగ్ని బయలుదేరెనాయని తోచుచుండెను అని కవి తనిరి. జింక అటుల పోవుచుండగా బ్రాహ్మణుడు దాని వెంట కొంతదూరము పోయెను. అది కొన్నిచోటులలో దొరకునటులను కొన్నిచోటులలో దొరకనటులను పోవుచుండెను. దీని పట్టుటకు నావలనకాదు. పాండవులతో చెప్పెదను. వారు దాని చంపియో పట్టియో తెచ్చియిత్తురు అని తలచి బ్రాహ్మణుడు మిగుల చింతతో ధర్మరాజుతో సంగతిచెప్పెను. హా మహాబాహో నాధారాగ్నికి హానివచ్చును. లెండు. త్వరితముగ పొండు అనెను. ధర్మరాజును నలుగురు తమ్ములును ధనుర్బాణములతోడ బయలుదేరిరి. బ్రాహ్మణా యిదిగో యనుచు పోయిరి. ధనుసును వంచి బాణమును సంధించి సిద్ధముగ నుండిరి. జింక సమీపమునకు వచ్చును. భీమా యనునంతలోపల దూరముగ పోవును. మరల సమీపమునకు వచ్చును. అర్జునా యనునంతలో దూరముగ పోవును. మారీచుడు రాముని మోసపుచ్చినటుల చేయుచు పోయెను. అది చెడ్డమృగము, ఇది మంచిమృగము. దానివెంట బహుదూరము వీరు పోయిరి. ఆశ్రమమున ద్రౌపదియుండెను. ఇదిగో పోయినత్తమని పోయిరి. అది మాయమృగముకాన అంతర్ధానమొందెను. ఏల బహుదూరము పోయిరి. విడిచిపెట్టరాదా యనిన అది చిక్కునటులను చిక్కనటులను చేయుచు ఆశకల్పించుచు పోయెను.

కంటికి తెలియకుండిన పరుగెత్తవలెను. మాయముకాగా భీమా మంచిది. చిక్కకను ఆశతో వచ్చితిమి. ఇక పరుగెత్తుటకు లేదు. కొంచెము కూర్చుందము. శ్రమపరిహారము చేసికొందము. పిమ్మట పోదము అని ధర్మరాజనెను. అచట నొక పెద్ద మఱ్ఱిచెట్టు ఉండెను. వారాచెట్టుక్రింద నీడలో కూర్చుండిరి. వారు పరుగెత్తుటను మాని కూర్చుండిరేగాని ఆకలి దాహములు తగ్గలేదు. అర్జునా భీమా జింక కానకున్నదే బ్రాహ్మణుని అగ్ని పోయెనే ఇదివరలో నిట్టియాపద రాలేదే. అది సామాన్యమైన జింకయైయుండిన దొరకకుండునా. భగవంతుని శోధన. వనవాసము ముగియబోవుచున్నది. ఏమగునో. బ్రాహ్మణుడు శపించునే. అందరికిని యెన్నియాపదలు వచ్చెను. వనవాసమాయెనని సంతోషించుచుండగా మరల వనవాసము కలుగునటుల బ్రాహ్మణశాపము కలుగునటుల ఆయెనే యని ధర్మరాజు కన్నీరునించి దుఃఖించెను. దేవాంశాసంభూతులు. మహాసామర్థ్యులు. భగవంతుని శోధన. వారికెవరు సహాయులు. ధర్మరాజు దుఃఖించుచుండగా తమ్ములు అన్నా అన్నా యనుచుండిరి. వారు అటుల అనుచుండిరేగాని వారికిని ఆకలి దాహము ఉండెను. అయ్యో బ్రాహ్మణుని అరణి పోయెనే. స్వామి ఇంతకాలము కాపాడి కడపట యిటుల శోధించుచున్నాడేయని నలుగురును చింతించిరి. ధర్మరాజు కన్నీరు విడువగా దిక్కెవరు. స్వామియే కద. కృష్ణా నీకృపవలన అనేక యాపదలనుండి తప్పితిమి. కడపట యిపుడిటులాయెను. అంతర్యామిగ నున్నావు. అల్లాడుచున్నామని నీకు తెలియదా శీఘ్రముగ రమ్ము. అని పిలిచిరి. బాలా కనకమయచేలా సుజనపరిపాలా శ్రీరమాలోలా, రమ్ము, వనవాస సముద్రమును దాటి గట్టుఎక్కనున్నాము. ఇంతదూరము యీదుచువచ్చితిమి, ఇపుడు చేయి నొప్పియెత్తి నీవు విడిచిన మునిగిపోదుము, గట్టుననుండు నీవు చేయిపట్టి లేపవలయును, కాపాడవలయును, కరుణాలవాలా ఘననీలా ఏల దయరాలేదు, బ్రహ్మ మొదలు చీమవరకుగల ప్రాణులపై దయగలవాడవుకదా, పాండవులు నాప్రాణము లంటివే. అట్టి పాండవులు శ్రమపడగా యిటుల పరాకు చేయునగునా. బ్రాహ్మణుడు శపించును, కావున తోడనేరమ్ము, రారా దేవాధిదేవా రారా మహానుభావా రారా రఘువరపుత్రా రారా రాజీవనేత్రా యనిరి. అత్యాతురతతో పిలిచిరి. ఇది వేడుకచేయు సమయము కాదు. ఇతర ఆపదయనిన నికను రెండుదినములు అనుభవింతుము. అగ్నిహోత్రము సకాలమునకు దొరకవలయునని బ్రాహ్మణుడు యెదుర్చుచున్నాడు. ఆలస్యమైన శపించిన భస్మమగుదుము. మేమందరమును పోయిన చింతలేదు. ద్రౌపది ఒంటరిగ నున్నది. అది శ్రమపడునే పాండవులెవరును నిద్రించుచున్నారని బ్రాహ్మణుడు శపించునే యని పిలిచిరి. స్వామి రాలేదు. నిజముగ ఆపదయైయుండిన వచ్చును వేడుకరయేకద. కొంత తామసించెను. అన్నా మనము సదా స్వామిని నమ్మియున్నాము. ధర్మముతప్పకున్నాము. ఎన్నడురాని సంకటము కడపట యేలకలిగెను. భగవదనుగ్రహమునకు పాత్రు

లుగ నున్నారమే యని నకులుడనెను. ఔను. భగవదనుగ్రహము ఋషుల అనుగ్రహము ఉన్నదే. మనము సరిగానున్నామే. పండ్రెండేండ్లు పండ్రెండు నిమిషములుగ గడిపితిమే. ఇంటనుండిన పాపములు చేయుదుము. ఇచట పుణ్యము చేయుచున్నాము. బ్రాహ్మణులకు భోజనము జరుగుచున్నది. తీర్థములలో స్నానము చేయుచున్నాము. నాకను తోచలేదు కడపట యిటులాయె నని ధర్మరాజనెను. నాకు తెలిసెను. అన్నా తెలియులేకనుచున్నారు. మీవలననే యిటు లాయెను అని భీము డనెను. ఆ దెటులని ధర్మరాజడుగగా, అన్నా యీవనమునకు వచ్చిన దెవరివలన. మీవలననేకదా. ప్రాతికామి ద్రౌపదిని పిలుచుకొని వచ్చెనే, పతివ్రత అయోనిజ మనము రేపురమును ఉన్నాము. నేను గదను చేతపెట్టుకొని యున్నాను. అపుడే గదతో వానిరాచియుండక ద్రౌపదికి సంకటము కలిగించితిమే, ఆపాపమువలన నిటు లాయెనని భీము డనెను. అర్జునా నీకేమి తోచుచున్నదిరా యని ధర్మరాజడుగగా నాకుతోచునది చెప్పుదునా, దుర్యోధనుడు ద్రౌపదిని పిలుచుకొని రమ్మనినది న్యాయమే. దుశ్శాసనుడు యీడ్చినది న్యాయమే. వారు దాయాదులుకదా. ఒకసంబంధమును లేని కర్ణుడు వచ్చుచున్నాడే గాండీవము నందుకొనియుంటినే. అపుడే వాని సంహరించి యుండవలయును, అటులచేయలేదు ఆపాపమువలన నిటుల వచ్చెను. అన్నా వీనికేమి సంబంధము. వీ డేల మాటలాడవలయును. అపుడే సంహరించియుందును. శక్తియుండియును మీకై ఊరకుంటిని అని అర్జును డనెను. ఓరీ బిడ్డా సహదేవా నీకేమితోచుచున్నదిరా యని ధర్మరాజడుగగా దుర్యోధన దుశ్శాసనులు దాయాదులు. వారటుల చేసిరి. కర్ణుడు వారికి మిగుల స్నేహితుడు. వాడు మధ్యవచ్చుటయు న్యాయమే. అది అంత పెద్దసంగతి కాదు. వారు కూరులు. మనము శూరులైయుండిన దాయాదులగు వారితో యుద్ధము చేయువలయును. అటులచేయుటకు జూదమాడెనే శకుని అపుడే వలదని చెప్పుదమనుకొంటిని. మీకై మానితిని అని సహదేవుడనెను. భీమార్జున సహదేవులారా, మీరుచెప్పినది సరియేను. నావలననే యిటుల వచ్చెను అని ధర్మరాజు దుఃఖించెను. ఉండిన శ్రమతోడ దుఃఖమురాగా అధికముగ ఆకలి కలిగెను తమ్ములారా నావలననే యిటులాయెను. ఇపుడు చురుకుగ చూడకుడు. లేచుటకు కాలేదు. దాహము కావలయును. నకులా! యిపుడీ పెద్దవృక్షముపైకి పోయి చూడుము ఎచటనైనను తీర్థముండునేమో యని ధర్మరాజనెను. వారికి వీరివలన నెంతకష్టమువచ్చినను జ్యేష్ఠభ్రాతయగుటచేత అంతమర్యాద చేసిరి. నకులుడా వృక్షము నెక్కి నాలుగు ప్రక్కల చూచెను. జలము తెలియలేదు. కొంతదూరములో క్రిందనుండిన పక్షులు రెక్కలు విదుల్చునపుడు జలము పడెను. అందుచేత క్రింద గుంట యుండునటుల తోచుచున్నదని నకులు డనెను. అస్థలమును గురుతుపెట్టుకొని శిన్నగ దిగుమని ధర్మరాజనెను. అన్నా గురుతు పెట్టుకొంటినని నకులుడు దిగెను. నకులా మిగుల పైకి యెక్కితివి. ఆయాసముగ నుండును. కొంత నిద్రా

నించి పొమ్ము అని ధర్మరా జనెను. అన్నా నేను అచటికి పోయి దాహము త్రాగెదను. మీకు తెచ్చుటకు చెంబు కావలయునే యని నకులు డనెను. బాణసంచులను తీసికొని పొమ్ము. నీది యిచ్చటనే యుంచుము. రెంటిని యీ ప్రక్కను రెంటిని ఆ ప్రక్కను వేసి కొని రమ్ము అని ధర్మరాజు నకులునితో చెప్పి బాణములను తీసి కట్టి సంచుల నియు డని భీమార్జున సహదేవులతో చెప్పెను. వా రటులచేసి యిచ్చిరి. అన్నా యిదిగో వచ్చితి నని చెప్పి నకులుడు అన్న ఆజ్ఞను శిరసావహించి పోయెను. సంచులను క్రిందనుంచి గుంట లోదిగి మంచిజలమని త్రాగబోయెను. చేయి వేయపోగా ఓరీ యెవరురాయని వినబడెను. ఆకాశమున నెవరో బెదరించుచున్నటులున్నది దీనికెవరు కావలియని నకులుడు ఆశ్చ ర్యపడెను. ఓరీ ఆవసరపడకుము. చిన్నవాడవు. త్రాగబోవునటులున్నది. ఇది నాగుంట. గట్టెక్కుము నేను కొన్ని ప్రశ్న లడిగెదను బదులుచెప్పి త్రాగుము అని ఒకధ్వని వినబ డెను. నేను చిన్నవాడను యితడు అడుగుప్రశ్నలకు బదులు చెప్పుదునో లేదో. చెప్పకున్న త్రాగవలదనునని నకులుడు దిగి త్రాగెను. ఇది దయ్యమేమోయని నకులుడు దాహము త్రాగి మృతుడై గుంటగట్టున పడెను. నకులుడు రాలేదు. సహదేవా నీవు పోయి సంగతి తెలిసికొని దాహముత్రాగి సందులలో జలము తెమ్మని ధర్మరా జనగా సహదేవుడు పోయి చూచి యితడుజలము త్రాగి పడెనేమో. ఉండనిమ్ము. ఇతడు లేక నేనుండియేమి అని దిగి త్రాగపోయెను. మునుపటివలె ధ్వని వినబడెను. వినక త్రాగెను. నకులుని ప్రక్కన పడెను. స్వామి సన్మార్గములో ఉండువారినే శోధించును. వీరిని మోక్షము వరకు తీసుకొని పోవలయునని అటులచేయును. స్వామి మనకు చెడ్డచేసినను మంచికని తలపవలయును. నకుల సహదేవులు రాకుండగా అర్జునా నీవు పోయి చూచిరమ్మని ధర్మ రాజనెను. వారు చిన్నవారు. అర్జునుడు శూరుడు. ఎవడో దుష్టుడు యిటుల చేసెనని యెవడు దరిద్రుడు. కన్నుల కగుపడక మాటలాడుటేమి. ఎదుటవచ్చి మాటలాడుము. అనెను. ఓరీ నీవు గాండీవిరైన నాకేమి. నేను దేవతను అని ధ్వనివినబడెను. దేవత వైన నాకేమి. రమ్మని అర్జును డనెను. ఓరీ నీవును అటుల పడుదువనెను. అర్జునుడు ఆమాటలువచ్చు శబ్దమును విని బాణములు వేసెను. తల పగులగొట్టవలయునని వేయగా దేవతగాన ప్రయోజనము లేకపోయెను. మిగుల సిగ్గు కలిగెను. దాహముగ నుండెను, సామాన్యుడైయుండిన చంపియుందును. ఈజలము త్రాగెదను. ఆగునదగును. బిడ్డలతోడ పసుండెదనని దిగి త్రాగి గట్టెక్క వారిప్రక్క పడెను. నకులుడుపోయి తామసింపగా సహదేవుని బంపితిని. అర్జునుడు శూరుడు దేవలోకమున అస్త్రవిద్య నేర్చెను. పరమశివుని తల పగులగొట్టెను. నివాతకవచులను కాలకేయులను చంపెను. లోక వీర శూర ధీరు డు. వాడు పోవుటేమి. అని ధర్మరాజనగా అన్నా నేను పోయి చూచివత్తునాయని భీము డనెను. అదిరయే చెప్పవచ్చుచున్నానని ధర్మరా జనెను. భీముడు పోయెను. ఓరీ పెద్దవాడవు. నీవుత్రాగిన ఒకబొట్టుజలమైన నుండదని తోచుచున్నది. తాకకుమని

ధ్వని వినబడెను. గదయున్నది. వీడే యిటుల చేసినటు లున్నది. త్రాగెదను. పోయిన వీరితోడ పోదును. ద్రౌపదికి అన్నయున్నాను అని భీముడు కొలనులో దిగెను. ఓరీ ఒక ప్రశ్న అని వినబడెను. త్రాగి కొనియెదను. ఇపుడేమని దిగి త్రాగి వారితోడ పడెను. సామాన్యుడా భగవంతుని శోధన. ధర్మరాజు చూచుచుండగా భీముడును రాలేదు. ద్రౌపది ఒంటరిగ నున్నదని అచటికి పోకవుందునా, వీరిని వెతుకపోవుదునా యని ధర్మ రాజు యోచించెను. మిగుల దాహముగ నుండుటచేత చేరుదునో లేదో, వారుపోయి యేమైరో, దానిని తలచి పోయిన అది అర్జునుడు సంపాదించినసొత్తు వారులేక దానిని పెట్టుకొని అనుభవింపతగదు, పోయెదను. వారు వచ్చిన సరి, లేకున్న నేనును వారితోడ పోయెదను అని తలచి బయలుదేరెను. ధర్మరాజు వేదాంతి వృద్ధు అశక్త ము దాహము. ఆకలి దానితోడ భార్యమీద కలవరము. గాలి తామరపుష్పముమీద పడి రాగా ఆగాలిని గమనించి అప్రక్కపోయెను. క్రింద చూచుచు పోయెను. వారి అడుగులుకాక యెవరివి యుండవు. ఇది వీనిది వీనిది అని గమనించుచు పోయెను. వారు తామరాకును చుట్టి దాహము త్రాగిరి. అతావరపాత్రను చేత నుంచుకొని క్రింద పడియుండిరి. ఈజలము త్రాగి చచ్చిరని ధర్మరాజు తలచెను. సహదేవా నకులా అర్జునా భీమా అహా పండ్రెండేడులు వనవాసమాయెనే, అది నిర్విఘ్నముగ నేడు ముగియును నను కొంటినే ఏమి భగవంతుని శోధన. ఎంతశూరులు. ఎందరిని చంపితిరి. ఈనిర్జనప్రదేశమున మీకు యిట్టిమరణము కలుగవలయునా అని ధర్మరాజు కన్నులలోనీరు ధారధారగా విడుచుచు భీముని ప్రక్క పడెను. పాండవులు యేవురును పడిరి. ఒకగంట అయెను. నలుగురు లేవలేదు. ఈయన లేచెను. ఏలయనగా వారు జలముత్రాగిరి. ఈయన అటుల జలము త్రాగలేదు. అట్టిమూర్ఛ కాదు. గాలి జల ముతోడవచ్చి మీదపడగా ధర్మరాజు లేచెను. నలుగురిని చూచెను. అహా యేమిభీముడు ఏమి అర్జునుడు. ఏమి నకుల సహదేవులు అని చూచెను. వారిని చూడ మనుష్యులుగ తోచలేదు. అప్పుడి క్పాలకులవలె తోచెను. లేచి నకులసహదేవులమధ్య కూర్చుండి యిటుల అటుల చేతులు వేసికొని యీదైవమునకు కొంచెముకూడ కరుణలేదే. ఈబిడ్డలు పుట్టిరి. తల్లిముఖము తెలియదు. జ్యేష్ఠభ్రాతనగుటచేత నాబిడ్డలనువలె పెంచితిని. మంచి వస్త్రాదులిచ్చిసుఖపెట్టవలసియుండగా పూదవాడి అడవికి తెచ్చితినే. ఇచ్చట నేము న్నది. వాన యెండలకు సహించుచు పనులుచేయుచు కందమూలములు తిని రాళ్ళలో పరుండి అన్నా అన్నా యనుచుండిరే; ఈతల్లి లేనిబిడ్డలు యిందుకునులేక మృతినొం దిరే అనిదుఃఖించి యేడువదొడగెను. అర్జునుడును భీముడును పడియుండిరి వారిమీద చేయివేసికొని తల్లడిల్లి ఈజాడ చూడగా నొక దైవకార్యమని తోచుచున్నది. సకల దైవములకు పెద్దయైన పరమశివుని తల పగులగొట్టితివే ఏకాక గాయమాయెనా. అట్టి శూరుడవే. ఒకశూరుడువచ్చి యుద్ధముచేసి చంపియుండిన దుఃఖములేదు. ఇది యేమి

మాయయో. అర్జునా నీ గాండీవముయొక్క మహిమనుగూర్చి దెబ్బతినిన పరమశివుడు చెప్పవలయును. అట్టినీవు పడ్డితివే అనెను. ఇటుల తిరిగి భీమా తగుశత్రువు దొరకిన ఆహారనిద్రలులేక పోరుదువే. అట్టి బాహుబలము గలవాడవే. భీముడు పోయెననిన అందరును అంతగ దుఃఖించరు. ఏకచక్రనగర జనులను బకాసురుని బారినుండి తప్పించితివి. అట్టిశూరుడు పోయెనని యేకచక్రనగర జనులు అధికముగ దుఃఖింతురే. తండ్రీ దుర్యోధనుడు మొదలగు నూర్గురును భీముడు పోయెనని ఆనందబాష్పములు విడుతురే. దాని జూచి యెటుల సహింతునురా దుర్యోధనుడును వానితోడ శకుని చేయితట్టి హర్షింతునే. అయ్యో నాతోడ ద్రౌపదిని పిలుచుకొని రాకపోతినే నాకే తెలియనిది దానికి మార్గము తెలియునా. కొంతతడవు చూచును. ఎవరు యెత్తుకొనిపోదురో సింహవ్యాఘ్రాదులు నోట వేసికొనునే అని దుఃఖించెను. కుంతీ మాద్రీ మీగర్భములలో అడవిలో పుట్టి అడవిలోనే పోవుచున్నాము. అని భీమార్జునులకును నకులసహదేవులకును మధ్య పరుండి దుఃఖించి తల్లులను ద్రౌపదిని తలచి తానును చావతలచెను. చచ్చుటెటుల నాలుక లాగికొనియా. చచ్చుటతోడ దాహముతో పోవలయునా. ఈజలము త్రాగెదను. వీరును యీజలము త్రాగి పోయినటు లున్నది. నేనును అటులచేసెదను. రెండులాభము లున్నవి. దాహము త్రాగినటులను చచ్చినటులను అగునని గుంటలోదిగి కృష్ణా వచ్చెదవా రావా. వచ్చునటు లుండిన శీఘ్రముగ రమ్ము. మమప్రాణాహి పాండవాః అనిలేయుంటివే. అదయ నిన్నటితో పోయెనా. ఎందుకునిర్దయ. ఎవరున్నారురా యని దిగి జలము త్రాగుటకు యత్నించెను.

ఓరీ ధర్మపుత్రా నిలువుము దాహము త్రాగకుము అని గంభీరముగ ఒకధ్వనివినబడెను. ధర్మపుత్రుడు– ఎవరు. దేవత– ఇంత తెలియలేదా. మనుష్యసంచారము లేదే. ఇచటనుండు తామరకొలనులో నుండు ఒక కొంగను. ఇచటి మత్స్యములను తినుచుందును. ఇది నాస్వంతము. నీతమ్ములు వలదనగా క్రొవ్వుచేత ఈజలము త్రాగి పడ్డిరి. నలుగురును పడిరి. నీవును త్రాగిన వీరితోడ నైదవవాడుగ పడుదువు. నేను బకుడను. ధ– ఓకొంగా నీవు కంటబడలేదే. ఏమిచేసిన నీజలమును త్రాగవచ్చును. దే– నేనడుగు ప్రశ్నలకు బదులుచెప్పిన త్రాగవచ్చును. లేకున్న వీరితోడ పడుదువు. ధ– ఓకొంగా నీవు కొంగగ తోచలేదు. కొంగ అధమపక్షి. దానికి వ్యాకరణము తెలియునా. నీవు పెద్ద దేవత నేను ధర్మపుత్రుడను. నన్ను కాపాడుటకు ధర్మమున్నది. నిన్ను చంపును. నీవెవరు. నిన్న డుగుచున్నాను. నీవు యేమిదేవత. (ధర్మపుత్రుడు యిటు లనగనే దేవతకు సంతోషమాయెను.) దే– ధర్మపుత్రా నిజరూపము జూపుదునా. ధ– అటులచేయుము ఇదియేమి. దే– నేనొక యక్షుడను. కుబేరునితో చేరినవాడను. ధ– ధర్మపుత్రునిముందు కొంగయని యేలచెప్పితివి. దే– వేడుకార్థమై చెప్పితిని. ఇచట సంచరించు యక్షజాతి. మీరువచ్చితిరే మాటలాడుదమని ఆశగనున్నది. ఇపుడు నీరు త్రాగకుము. ధ– లేదు. దే–

నా ప్రశ్నలకు బదులుచెప్పిన త్రాగవచ్చును. వారిని లేపెదను. సుఖముగపోవచ్చును. వారునామాటను మీరి త్రాగిరి. నీవటుల చేయకుము. బదులు చెప్పి త్రాగుము. వారు లేతురు పిలుచుకొని పొమ్ము. అని యిటుల దేవత చెప్పెను. ధర్మరాజు అనేక ప్రశ్నలకు బదులు చెప్పెను. ముఖ్యమైనసంగతులు తెలుపబడుచున్నవి.

(1) యక్షుడు. ధర్మపుత్రా! బ్రతికియుండునపుడే ఒకని చచ్చినవాడని చెప్పవచ్చునా. అటుల యెవరిని చెప్పవచ్చును. సూర్యోదయము మొదలు పునస్సూర్యోదయము వరకు విషయముల ననుభవింపుచుండవలయును. వాని మృతుడు మృతుకు అనవలయును. వాడెవడు. ధర్మరాజు– వర్ణాశ్రమోచితముగ దేవతారాధనము చేయవలయును అతిథులను సత్కరించవలయును సేవకజనులకు నియతకాలములో జీతము నీయవలయును. అమావాస్య మొదలైన పితృదినములలో తర్పణము చేయవలయును. ఆత్మఋణము తీర్చుకొనవలయును. అనగా దేనిని చూచిన మోహము కలుగునో దానిని విడిచి మంచిదానిని చూడవలయును. వినవలయును. భుజింపవలయును. అటుల చేయకున్న ఆత్మద్రోహి యగును. తానును అనుభవింపక ఒకరికిని యీయక ఉండువాడు బ్రతికియేమి. చచ్చియేమి. వాడే బ్రతికియు చచ్చినవాడగును.

(2) య– ధర్మపుత్రా మరియొక ప్రశ్న. దేశాంతరమునకు పోయినయెడల కూడ వచ్చి కాపాడు స్నేహితు డెవడు? ఇంటనుండగా కాపాడుస్నేహితు డెవడు? రోగికి స్నేహితు డెవడు? మరణకాలములో స్నేహితు డెవడు? ధ– దేశాంతరమునకు పోయినపుడు వానివానివిద్య స్నేహితుడై కాపాడును. ఇంటిలో కాపాడునది భార్య. రోగికి స్నేహితుడు వైద్యుడు. వేదవేదాంతము నెరింగిన బ్రాహ్మణున కిచ్చుదానము మరణదశయందున్న వాని కాపాడును.

(3) య– జ్ఞానమని చెప్పుదురే. అదియేమి? శాంతమన నేమి. శమమన నేమి? దయయన నేమి. ఆర్జవమన నేమి? ధ– జ్ఞానమనగా తెలివి తెల్లవారిలేచి దంతశుద్ధి మొదలగు కార్యములు చేయవలయు ననియు ఆహారము గైకొనవలయుననియు ననుట జ్ఞానము కాదు. ఆత్మ పరమాత్మల స్వరూపము తెలియుట జ్ఞానము. సర్వద్వంద్వఓర్పు కలిగియుండుట శాంతము. కామక్రోధముల విడిచియుండుట శమము. సర్వేజనాస్సుఖినోభవంతు అనునది దయ. ఒకచోట ద్వేషము ఒకచోట ప్రీతి కూడదు. సర్వత్రసమబుద్ధి కలిగియుండుట ఆర్జవను.

(4) య– నరకము దేనిచేత వచ్చును. ధ– అనేక విషయములచేత వచ్చును. ముఖ్యమైనది బ్రాహ్మణునికి అది యిచ్చెదను యిది యిచ్చెదను అనిచెప్పి యీయకుండుటయే నరకము.

(5) య– సాధువుకు లక్షణమేమి. ధ– సకల ప్రాణులకు హితుడుగ నుండుట.

(6) య– అసాధువు లక్షణమేమి? ధ– దయలేనివాడుగ నుండుట.

(7) య– దేనివలన జ్ఞానము కలుగును? ధ– భగవత్కథాశ్రవణము వలన.

(8) య– మోక్షము దేనివలన? ధ– భగవద్ధ్యానము వలన.

(9) య– మనుష్యునికి సహాయమేది? ధ– ధైర్యము.

(10) య– దేనిచేత బుద్ధిమంతుడగును? ధ– పెద్దల సహవాసముచేత.

(11) య– శత్రువెవరు. ఏశత్రువును జయించుట కష్టము. ఏశత్రువు అన్నిటిని చంపును. ధ– యక్షా. శత్రువెవరో తెలియునా వారు వీరు కారు. సకల ప్రాణులకును క్రోధము శత్రువు. మనుష్యుల సకలకార్యములను చెరచి యిచటను అచటను చెడుపునది కోపము.(కనుకనే భగవద్గీత 5 అధ్యా 23 శ్లో కోపవేగము కూడదనిరి.3 అధ్యా 34 శ్లో మట్లు కోపము అన్నికార్యములను చెరమననిరి.

(12) య– వ్యాధి యేది? ధ– లోభము. లోభము వ్యాధిచేయుపని చేయును. అన్న ద్వేష్టము పుట్టినవాడు భుజింపనటుల లోభి దేనిని భుజింపడు. మంచి వస్త్రములు గట్టుకోనడు. కావున వ్యాధి వ్యాధికాదు. లోభమే వ్యాధి.

(13) య– మనుష్యుడన నెవడు. మనుష్య లక్షణమేమి? ధ– ప్రియాప్రియములు సుఖదుఃఖములు సమముగ దలపవలయును. సర్వవిషయములలోను సమముగ నుండవలయును. చీమ మొదలు బ్రహ్మవరకు సకలప్రాణులలోను ద్వేషులు మిత్రులు మొదలగు అందరియెడను సమబుద్ధిగ నుండవలయును ఇటుల నడుపకున్న మనుష్యుడు కాడు. వీధిలో తిరుగు పశువేను.

(14) య– సరి నలుగురిలో నొకని లేపుము. పిలుచుకొనుము. ధ– నకులుని లేపు కొనెదను.య– (నవ్వి) పిచ్చివాడా ఇకను నెన్నియో కార్యము లున్నవి.అజ్ఞాతవాసము యుద్ధముకున్నది. అర్జునుని భీముని లేపక బిడ్డలను లేపెదవేమి. ధ– ఔను భీమార్జునులు బహుకార్యములు చేయుదురు. వారు అక్కరలేదు. నకులుడే లేవవలయును.

(15) య– ఏల ? ధ– నాతండ్రికి కుంతివలె మాద్రియును భార్య.అందరును లేచిన లేవనిమ్ము. లేకున్న నాతల్లికి నేనొకబిడ్డనున్నాను. ఆతల్లికి ఒకబిడ్డ ఉండనిమ్ము. నాతల్లికి జ్యేష్ఠపుత్రుడు నేను. ఆతల్లికి జ్యేష్ఠపుత్రుడు వాడు.

(16) య– ఒకడు లేచిన తృప్తియగునా. నాల్గుప్రశ్నల నడిగెదను. చెప్పుము వారు లేతురు. ధ– అటులే చేసెదను.

(17) య– బ్రహ్మసృష్టిలో సుఖియెవరు? ధ– ఎవనికి అప్పులేదో వాడు సుఖి. భార్యాపుత్రాదుల సంరక్షణకై ఊరూరు తిరుగువాడు సుఖికాడు. చేరు అన్నమైనను యింటనుండి భుజించువాడు సుఖి. ఊరూరు తిరిగి అప్పుగొని భక్ష్యములతో భుజించినవాడు సుఖికాడు.

(18) య– ఈబ్రహ్మసృష్టిలో ఆశ్చర్యమేమి.ధ– మనకన్నులకుముందు అందరు దినదినము చచ్చుచున్నారు. అహా వీరు పోయిరే మనమును పోదుమే జాగ్రతగ ను . వ

యునని తలంచము. ప్రభువుకు, చదివినవానికి మహావిద్వాంసునకును చావు ఉన్నది. శ్మశానమునకు పోవువారు యింటిలో జాగ్రతయని చెప్పిపోవుదురు. నిన్నటివరకు ఉండినవాడు నేడు పోయెనని తలపరు. ఇదియే ఆశ్చర్యము.

(19) య- పోవలసిన మార్గమేది? ధ- (నాను యాజ్ఞవల్క్య స్మృతియని లేదు. వేదములు శాస్త్రములు వేఱుగ పోవును. ఒకఋషి ప్రమాణమని చెప్పుటకు లేదు. భగవద్గీత 4 అధ్యా 17 శ్లోకమటుల సూక్ష్మార్థము తెలియుట కష్టము) పదుగురు పోవుమార్గములో పోవలయును.

(20) య- గమనింపవలసిన మాటయేది. ధ- భూమి భాండము. ఆకాశము దానిమూత. భూమియను భాండములో కాలము జనులను నుంచి సూర్యోదయము సూర్యాస్తమయము అను అగ్నిని, రాత్రి పగలు అను కట్టెలును వేసి, మాస ఋతు అయన సంవత్సరములను గరిటతో కలుపుచున్నది. అటుల మిక్కిలిగ కలుపగా నీరగును. అవగా బాల్యము మొదలు వృద్ధాప్యము వచ్చును.

(21) య- ధర్మపుత్రా మిగుల బాగుగ చెప్పితివి. నామనసున నుండినది చెప్పితివి. ఇటు రమ్ము. నీసోదరులు లేతురు. యక్షుడిటుల చెప్పగనే భీమార్జున నకుల సహదేవులు అన్నా అన్నా యనుచు లేచిరి. ఈయక్షప్రశ్నాఖ్యానము నెవరు విందురో చెప్పుదురో అర్థము తెలిసి చేయుదురో వారుకుటుంబముతో నూరుసంవత్సరము లుందురు.

అహా దైవశోధన కాబట్టియే నలుగురును పడిరి. నేను కృష్ణుని దలచితినే ఆయన నావాక్కునుండి కాపాడెను అని తలచి ధర్మరాజు హే దేవతా మొదట కొంగ అంటివి. పిమ్మట దృఢముగ అడుగగా యక్షుడంటివి. అదియును అబద్ధముగ నుండును. నీవెవరు నీరూపమేమి కనుపడుము అనెను. యక్షదేవత ప్రకాశముతో దిగెను. నారవస్త్రములు జట మొదలగువాటితోను మందహాసముతోను ప్రసన్నమాయెను. వీరి నిటుల సంకటపెట్టితినని దేవత సంకటపడెను. నీవు బ్రహ్మచారివిగ కనబడుచున్నావు. నీయొక్క నిజరూపమును చూపుమని ధర్మరాజనగా ప్రకాశించి యముడుగ కనబడెను. బిడ్డా నీతండ్రినిరా. బహుదినము లాయెను. మిమ్ము చూడగోరియిటుల చేసితిని. అరణిభాండమును యెత్తుకొనిపోయినది జింక కాదు. నేనే. నీకేమికావలయును అని యమధర్మరాజనగా బ్రాహ్మణుని అరణిభాండము నీయుమని ధర్మరాజడిగెను. మరియును అజ్ఞాతవాసకాలములో మమ్ము యెవరును తెలిసికొనరాదు. కామక్రోధము లుండరాదు. స్వామి యిటుల చేసెను అటులచేసెను అని తలంతుము. అటులుండరాదు. భగవద్భక్తి యుండవలయును. అని అడుగగా యమధర్మరాజు తనపుత్రుడగు ధర్మరాజునకు వరములను అరణిని యిచ్చి అంతర్ధానమాయెను. పాండవులు అరణిని తీసికొని యేమి భగవద్వ్యాపారమని భగవద్ధ్యానము చేయుచువచ్చిరి.

అట్టి పాండవుల పండ్రెండేడుల వనవాసము ముగిసెను. ఏడ్చుచుండిన బ్రాహ్మణుని దుఃఖముతోడ పాండవుల వనవాసముసహా పోయెను.

---

(46) అజ్ఞాతవాసము.

పాండవులతోడ బ్రాహ్మణులు ఉండిరి. వీరితోడ పోయిన తెలియునుకదా. అందుచేత పాండవులు బ్రాహ్మణుల నుద్దేశించి మిమ్ము విడుచుటకు యిష్టములేదు. ఎవరికిని తెలియక ఉండవలయునుగాన ఒకసంవత్సరము మిమ్ము విడిచి యుండుటకు అనుజ్ఞ నీయవలయును అనిరి. పిమ్మట యెటుల రూపములు మార్చుకొందుమని ధౌమ్యాచార్యులతో యోచించిరి. మరచినను మరగురూపములా. పాండవులతోడ వచ్చిన బ్రాహ్మణులు వీరిసహవాసము ఒకసంవత్సరము లభించదుగాయని చింతించిరని తత్వము. సూర్యుడు అనుగ్రహించిన అక్షయపాత్రముయొక్క మహిమచేత మాకు పెట్టుచుండిన మంచిభోజనము లభింపకపోవునని చింతించిరని కవియనిరి. భగవదనుగ్రహముచే అజ్ఞాతవాసము శీఘ్రముగ గడుపవలయునని బ్రాహ్మణులు ఆశీర్వదించి పోయిరి. పాండవులు బ్రాహ్మణులను ద్వైతవనమునుసహా విడిచిరి. మనకు వరములిచ్చిన ధర్మదేవత మీకు కామక్రోధములుండవు. అజ్ఞాతవాసములో మిమ్మెవరును యెరుంగరు. విరాటరాజువద్దకు పోయిన సుఖముగ నుండవచ్చునని చెప్పెను. కావున మనమేల చింతింపవలయునని పాండవు లనుకొనిరి. ధర్మదేవత ఇటుల చెప్పియుండగా మరియు యోచనయేల యని ధౌమ్యాచార్యు లనిరి. ఐనను తమ్ములతో యోచింపవలదా. ముందు కొంగయనెను. పిమ్మట యక్షుడనెను. బ్రాహ్మణుడనెను. తండ్రియనెను, అని నమ్మకుందురని అర్జునా ధర్మదేవత చెప్పినటుల విరాటరాజునొద్దకు పోవుదమా. భీమా యేమి చేయుదము అని ధర్మరాజనెను. మమ్మేల అడుగవలయునని వా రనిరి. అచటికి పోవుటకు ఆక్షేపణ యుండదు. అచటికిపోయి మన పేరును ప్రకాశించుచు నిలిచినయెడల మనల నెరుంగుదురు. కావున రూపములు మార్చుకొని మిగుల హీనకార్యములు చేయుచుండవలయును. నేను వేదాంతిని, పనిచేయుదును. అర్జునా నేను శూరుడను భృత్యుడుగ నుండునా యందువు. భీమా నీవు నేనా పనివాడనని లేచినయెడల యెరుంగుదురు. మరల పదుమూడు సంవత్సరములు వనవాసము సలుపవలసి వచ్చును. సుఖములు వచ్చును. దుఃఖములు వచ్చును. దుఃఖము వచ్చినపుడు సుఖముకు తలపరాదు సుఖము వచ్చినపుడు దుఃఖమును తలపవలయును. ఎటుల అల్లాడుచుంటినని తలపవలయును. ప్రజలు దుష్కార్యమును సంతోషములోచేసి దానిఫలమును దుఃఖముతో అనుభవింతురు. ఉత్సవకాలములో పూసలపేరును త్రెంపువాడు నానావిధములైన యోచనలు సేయుచు సంతోషమునొందుచు హారము త్రెంపి రాజభటులచేతచిక్క

అంతమాత్రముకాక వచ్చుచు పోవుచు నుండువారిచేతను దెబ్బలుతినును. ఇటులని గరుడపురాణమున చెప్పబడెను. మంచిపదార్థమని అధికముగ భుజించినవాడు, పిమ్మట రోగముచేత కష్టపడును. అటుల మనముచేసిన కర్మమును మనము అనుభవింపవలయును. భగవంతు డేమిసేయును. ఇదివరలో పుణ్యకర్మములకు ఫలము నిచ్చెను ఇక పాపకర్మములకు ఫలము నిచ్చుచున్నాడని తలపవలయును. విరాటమహారాజు మిగుల తగ్గినవాడు మనము గొప్పవారము వానియింట హీనకార్యములు చేయవలసివచ్చినది భగవంతుడు అటుల మననొసట వ్రాసెను. మనము అచటికిపోయి సేవకావృత్తిలో నుండవచ్చునాయని స్వరూపమును దలపరాదు. కావున మీతో యోచించుచున్నాను. పండ్రెండేడులు సుఖముగ గడచెను. స్వరూపమును మరపి అల్పపనులు చేయుచుండుకాలము హెచ్చైనదికాదు పండ్రెండు నెలలేను. భీమా అర్జునా మీకు సమ్మతమేనా చెప్పుడు. లేకున్న వేరువిధమును యోచింతము. అని ధర్మరాజనెను. అన్నా అడుగవలయునా, అట్టికష్టముల కంతయును ఓర్చియుంటిమి. దీనికేమి. స్వరూపమును మరచుటకు హీనకార్యములు చేయవలసినదే అజ్ఞాతవాసమును ఒప్పితిమి. మీరే చేయుచుండ మాకేమని వారనిరి. సరి. తండ్రియు తమ్ములును ఒప్పిరి. మీరేమనెదరని ధౌమ్యాచార్యుల నడిగిరి తండ్రి ప్రశ్నలడిగి బదులుచెప్పగా విని పరమానుగ్రహముచేసి విరాటునియొద్దకు పొండనగా ఆక్షేపణయున్నదా. తమ్ములు ఒప్పిరి. గురువని యడిగితిరి. క్షేమముగ గడపుడు నేనేమిచేయుదునని ధౌమ్యాచార్యులనెను. మా క్షేమమును కోరుచు మామగారగు ద్రుపదునింట నుండుడనిరి. పాండవులు ధౌమ్యాచార్యులను తోడవచ్చినవారిని పంపి అజ్ఞాతవాసమునకై విరాటునియొద్దకు పోబోవుచుండిరి. వానికి భోజనమెటుల. విరటుడు ఉచితముగ అన్నము పెట్టునా. పాండవులనిన పెట్టును. అటులైన అజ్ఞాతవాస మెటులగును. వారిటుల రేర్పాటు చేసికొనిరి.

తమ్ములు— అన్నా తామెటుల మరుగుపరచుకొందురు. ధర్మరాజు— నాకు వయసాయెను. వృద్ధుడను, వంటచేయలేను, అది నునుకాక నాకు తెలియదు. గొప్ప స్థితిలో నుండినవాడను మీరు నలుగురును నన్ను సుఖముగ పెట్టితిరి. కావున హీనకార్యముల చేయజాలను. త్రిదండసన్యాసియటుల పోయి నాకొకవ్రతము ఒకసంవత్సరమొకచోట నుండవలయును అనిచెప్పెదను. రాజు మర్యాదగ పెట్టుకొనును. నేను మార్కండేయముని బృహదశ్వునియొద్ద వినిన కథలు చెప్పుచుండెదను. నాకు పాచికలాట తెలియును, అది వానికి యిష్టము, ఆడుచుండెదను. త— పేరేమి పెట్టుకొనెదరు. ధ— కంకుడని పేరుపెట్టుకొనెదను. త— ఎచ్చటనుంటిరన నేమనెదరు. ధ— రాజా పాండవులను యెరుగుదురుకదా, వారిలో పెద్దవాడు ధర్మరాజు, వానికి నేను ప్రాణసమాన సఖుడను, ఎపుడును మాటలాడుచుండువాడను, తీర్థాటనముగ వచ్చితిని, ఒక

సంవత్సరము గ్రహించెదను. త- అన్నా మీపని బాగుగనే యున్నది, ఒకవిధముగ ఆయెను.

ధ- వారివారి సంగతి వారువారు చెప్పుడు. భీమా నీవేమిచేసెదవు. భీ- అన్నా నేను బాగుగ భుజించువాడను. చిన్ననాటనుండియు బాగుగ అన్నము లభించలేదు. ఇంద్రప్రస్థములో నుండునపుడు పలుగురిని విచారించుటలోను రాజకార్యములతోను సరిపోవుటచేత తృప్తిగ భుజించుటకు లేకుండెను. అన్నా వారింట వంటలవాడనయ్యెదను. సామాన్యమైన వంటవాడుగ నుండను, వంటవారికి యజమానుడుగ నుండెదను. నూరులాడులు తినినను అడుగరు, శ్రీమంతులు. వలలుడని పేరుపెట్టుకొనెదను.

అర్జునుడు- అన్నా నాకు శరీరములో అంతగలము లేదు. ఒకపెద్ద పాత్రము నెత్తజాలను. నాస్వరూపము మరచుట కష్టము. అన్నా దేవలోకములో చిత్రసేనునియొద్ద పాట నాట్యమును నేర్చితిని. తెలిసియున్నదికదా. కొంచెము చదువుదును. విరాటునింట ఆడుబిడ్డలకు ఆటపాటలు చెప్పెదను. ధ- నీకు తెలియును. చెప్పుదువు. పరమసుందరవిగ్రహుడవే. నిన్ను అంతఃపురములోపలికి చొరనిత్తురా. అ- అన్నా నేను దేవలోకములో నుండగా ఊర్వశి నన్ను ఆశించెను. ఇంద్రుడు అభిమానించియుండునని తల్లియంటిని. నాఅంగసంగమునకై యెన్నియో చేయుదురే. నీవు నపుంసకుని యటులనుచున్నావు. అటుల కమ్ము అని అది అనెను. ఇంద్రునితో సంగతి చెప్పితిని. శాపమును త్రిప్పుదునుగాని దానికి కోపమువచ్చి అది మాయూరు విడిచి పోయినయెడల స్వర్గము కాసుకు కొరకాకపోవును. శాపము ననుభవింపవలసినదియే యనెను. తండ్రీ తమతో చెప్పిన శాపమును త్రిప్పక యిటు లనుచున్నారే యంటిని. అశాపము ఒకసంవత్సరమని యుండనిమ్ము అనెను. అజ్ఞాతవాసము సంగతి తెలిసియుండుటచేతను తండ్రిగుగుట చేతను అటులచెప్పెను. ఇటు లొకటి లభించెను. ఒక సంవత్సరము అటు లుండెదను. నాకు ఆడుటకు పాడుటకు ఆడించుటకు సామర్థ్యమున్నది. ఆజ్ఞనిచ్చిన అటుల చేసెదను. ధ- ఇదివరలో నెచ్చట నుంటివి. ఎవరికి చెప్పితివన నేమిచెప్పెదవు. అ- పాండవులయింట వారియాజ్ఞ చేత ద్రౌపదికి పరిచారికగ నుంటి ననెదను. ధ- పేరేమి పెట్టుకొనెదవు. అ- బృహన్నలయని. ధ- మరల పురుషుడు కావలయునే. అ- అన్నా ఒక సంవత్సరము గడచిన దివ్యపురుషుండ నగుదును.

ధ- నకులా నీ వెటులచేసెదవు. న- అన్నా నాకు బాల్యమునుండి గుఱ్ఱము నెక్కి స్వారిచేయుటలో నిష్టము. అనేక గుఱ్ఱములు కట్టియుండవలయును. వానిలో నేది యిష్టమైన దానినెక్కి స్వారిచేయుదును. గుఱ్ఱపులాయములో అందరికి పైవాడనై గ్రంథికుడు లేక దామగ్రంథి అనుపేరుతో నుండెదను.

ధ- సహదేవా నీవేమి. స- అన్నా నాకు బాల్యములో మంచిపాలు లేకపోయెను. తల్లిలేదు, అడవిలో నుంటిమికదా. నేనిపుడు మంచిపాలు త్రాగవలయును.

త్రాగెదను. ధ- ఈసంవత్సరమైనపిమ్మట త్రాగరాదా. స- అపుడు వచ్చినవారిని ఆరాధింపవలయును. ధ- అట్లయిన నేమిచేసెదవు. స- గోసంరక్షణలో నుండెదను. పాలు పెరుగు వెన్న నేయి రాజునకు నేను చూచి యీయవలయును. తంత్రిపాలుడను పేరుపెట్టుకొనెదను.

ధ- ద్రౌపదీ నీవెట్టుల చేసెదవు. ద్రౌ- నేను నాస్వరూపమును మార్చి రాజభార్య మొదలగువారికి తలదువ్వి జడవేసి అలంకారాదులు చేయుచు నుండెదను. అనగా సైరంధ్రీవృత్తి నుండెదను. మాలిని యని పేరుపెట్టుకొనెదను. ధ- ఇదివరలో నెచ్చటనైనను ఉంటివాయనిన నేమనెదవు. ద్రౌ- ద్రౌపదికి సేవకురాలుగ నుంటిని. ఇటువచ్చితిని. కొన్నిదినములు జడలు వేయుచుండెదను. చూచు డనెదను. నన్ను ఉంచుకొనును. అనిపాంచాలి చెప్పెను. వారిట్లు తీర్మానించుకొనిరి.

అడవి విడిచి పట్టణమునకు పోవలసియుండెను. కొంతదూరము జనసంచారము లేనిస్థలమున పోవలసివచ్చెను. ఊరికి పోయినతోడనే కూర్చుండియుండుటకు కాదు. పోయినతోడనే నిలిచియుండవలయును. ఈ రాళ్ళ ముండ్లలో పోయినయెడల పోయినతోడనే పరుండుదును. ఊరుచేర్చినయెడల బాగుగనుండునని పాంచాలి యనెను. నకులా కొంచెము ద్రౌపదిని యెత్తుకొనుమని ధర్మరాజనెను. ఆయనకును భార్యయొకతె యెత్తుకొనవలయునని ఆశయే. అట్లుచేసిన భార్యనెత్తుకొనెనందురని యుండెను. ధర్మరాజు చెప్పగా యెత్తుకొనెను. అతనికి చేయి నొప్పియెత్తగా ధర్మరాజు సహదేవా యనెను. సహదేవుడు యెత్తుకొనెను. పిమ్మట ఆజ్ఞనాయనగా అర్జునుడు భుజమున నెత్తుకొనెను. ఈయొక్క సుఖమునకై వేయు కష్టముల ననుభవింపవచ్చును. ఊరికి సమీపముగ చేరిరి. ఊరిలో ప్రవేశింపవలయును. అర్జునా మనస్వరూపమును మరపవలయునే మనము మారుదుము. గాండీవమును గదయును ఉండిన నమ్మరురా. అటులని ఆయుధములను పారవేసిన పదుమూడవసంవత్సరముకాగా యుద్ధమగునే. అపుడు కావలదా. ఈయాయుధములతోడ మనము సంచరించిన మనల పాండవులని పట్టుకొందురు. అనిధర్మరాజనెను. అన్నా యిటులపోయిన నొక శ్మశానమున్నది. అచట పెద్ద వృక్షమున్నది. మనయేవురి ఆయుధములను కట్టిపెట్టినయెడల యెవరును చూచుటకు న్యాయములేదు. అటుల చేయుదమాయని అర్జునుడనెను. మంచియోచన అటులచేయుదమని ధర్మరాజనెను. వారు అచటికి పోయిరి. ఆయుధములను కట్టిరి. సహదేవా యీమాటను తీసికొని చెట్టునెక్కి కట్టుమని ధర్మరాజనగా సహదేవుడు అటులచేసెను. శమీవృక్షములో అగ్ని యున్నాడు. ధర్మరాజు శమీవృక్షములోనుండు అగ్నినుద్దేశించి అగ్నీ నీయందు ఆయుధముల నుంచితిమి. సూర్యచంద్రులును వాయువును సాక్షులు. ఈయాయుధములను నేను వచ్చిన నిమ్ము అర్జునుడు వచ్చిన నిమ్ము. భీముడడిగిన నీయకుము. వీడు రెండుదినములు వండి ఆహా వీరిపాలనకదా యిట్టికష్టము వచ్చెనని దుర్యోధ

వాదులను చంపుదమని వచ్చి అడుగును. సంగతి తెలిసిపోవును. మరల పదుమూడు సంవత్సరములు వనవాసము వచ్చును. ఈసంవత్సరము కాగానే తీసికొనెదము. అని యిటుల ప్రార్థనము చేసి కట్టిరి. కవి యిటులనిరి. శ్మశానమునకు పోయి ఆయుధములను కట్టి తిరుగవలయును కదా. నలుగురు అటులచేసిరి. భీముడు తిరుగలేడు. అన్నా మనము రూపములను మార్చుకొనిన తెలియకుండును. పాంచాలి సుందరి. రాజగృహము. ఎవడైనను యీచ్చును. అపచారపడును వాని నిచటికి తెచ్చి బాగుగ కొట్టవలయును అనెను. పాండవులు శమీవృక్షమునకు ప్రదక్షిణ నమస్కారములుచేసి సూర్య చంద్రులకు చెప్పి అగ్నికి నమస్కరించి ఆయుధములను కాపాడుడని చెప్పి వచ్చిరి. భీమా యికమీదు భీమాయనరాదు. పాంచాలిని ఓసీయనరాదు. వాడుకగనుండుటచేత అటులవచ్చును. మనము తగ్గుకార్యములు చేయుదుము. ఎంతబాగుగ చేసినను యజమానులు కోపించుదురు. పరమశౌర్యశాలి. ఉప్పు అధికమనియు అన్నము ఆరిపోయెననియు అందురు. అపుడు కోపించుకొనరాదు. శాంతముగ నుండవలయును. భీమార్జునులారా మిగుల హీన కార్యములు చేయవలసివచ్చును. నకులసహదేవులు దూరముగ నుందురు. రాజుకు వారి మీద తరుచుగ కోపము వచ్చుటకు హేతువులేదు. వంట బాగుగ లేకున్న కోపము వచ్చును. బృహన్నలా రాజపుత్రికలకు విద్య బాగుగ రాకుండినయెడల యేమే అన్న ధ్వంసము చేయుచున్నావు వారికి విద్యరాలేదే యనును. నేను బాగుగనే చెప్పితిని. వారికి రాలే దనరాదు. శాంతముగ నుండవలయును. అని ధర్మరాజు చెప్పెను. వారు ఒకరినొకరు విడువపోవుచుండిరి. అచట నొక పార్వతియాలయ ముండెను. ధర్మరాజు నమస్కరించి అంబికా ఒకసంవత్సరము అజ్ఞాతవాసము జరుగవలయును. ఎవరికిని తెలియకుండవలయును. తెలిసెనేని మరల పదుమూడుసంవత్సరములు చేయవలసివచ్చును. అని స్తోత్రము చేసెను. ఆస్తోత్రమును వినినను పారాయణము చేసినను సకల కార్యసిద్ధి యగును. అంతట అంబిక ప్రసన్నమై ధర్మపుత్రా భయపడకుము అజ్ఞాతవాస మగును. ఈస్తోత్రముచేత మిగుల సంతోషించితిని. ఈస్తోత్రమును చేయువారికి సకల కార్యసిద్ధి యగును. మిమ్మెవరికిని తెలియదు. ముఖ్యముగ దుర్యోధనునికి తెలియనే తెలియదు. అజ్ఞాతవాసమై రాజ్యమేలుదురు అని ఆశీర్వదించి అంతర్ధానమొందెను. ద్రౌపదీ యిక యిచట నుండరాదు. అన్నా పోయివత్తునా ద్రౌపదీ పోయెదవా యనుకొనిరి.

ధర్మరాజు కృష్ణాయనిస్మరింపగా త్రిదండ కాషాయ కమండలులతోడ సన్యాసి యాయెను. ప్రణవజపము చేయుచుండెను ధర్మదేవతకు పుత్రుడు ధర్మదేవతయొక్క అపరావతారము భగవదనుగ్రహము ఉన్నది. దివ్యతేజస్సు. ధర్మరాజటుల సన్యాసివేషముతో జపముచేయుచు సన్యాసియగుటచేత అటంకములేక సభకువచ్చెను. రాజు తోడ నేలేచి నమస్కరించి కూర్చుండబెట్టి అంజలిచేసికొని మీకేమికార్యము కావలయును. ఎచటనుండువారు. ఎచ్చటికి పోవలయునని ఉద్దేశ్యము. నావలన కావలసినదేమి. అని

మృదువాక్యములతో నడిగెను. మేము సన్యాసులము. ఒకవ్రతము. ఒకసంవత్సరము ఒక చోట నుండవలసినదిగ నున్నది. సౌకర్యముండిన నిచటనుండి పోవుదమని తలచుచున్నాను. ఒకసంవత్సరముండి పోవుదును. ఒకసంవత్సర మనుచున్నాడే భోజనమనుచున్నాడే అని తలపరాదు. ఈసన్యాసిసంగతి సంవత్సరాంతములో తెలియును. అని సన్యాసి చెప్పెను. విరాటమహారాజు మహాదాత. మహానుభావుడు. అబద్ధమునకు అడంబరము అధికమనినటుల వీరిముఖములోని పళపళమను ప్రకాశమునుజూచి ప్రార్థించి ఉండుడనెను. సన్యాసికి అసనమిచ్చిరి. రాజుతోడ భోజనముసేయుచు కథలు చెప్పుచు సమయముండిన సొకటాలాడుచు నుండెను.

భీముడు వంటవాడని తెలియుటకై గరిటెతోడ వచ్చెను. హిడింబాసుర బకాసుర కిమ్మీర జరాసంధులను అనాయాసముగ సంహరించినవాడు గరిటెను చేతినుంచుకొని వచ్చెను. ఏమి కాలవ్యత్యాసము. ఈసంగతిని తలచిన మనకు వివేకము కలుగును. భీముడటుల వచ్చి అంజలిచేసెను. విరాటుడు– ఎవరు. భీముడు– వంటవాడను. వి– బాగుగ చేయుదువా. భీ– తాముచూడవలయును. గరిటెయున్నదే సకలమును చేయుదును. వి– శీఘ్రముగ చేయుదువా. భీ– చేయుదును. వి– జీతమేమి. భీ– భోజనమేను. అనియిటుల భీముడు చెప్పగా రాజు సేవకుని పిలిచి యితని పాకశాలకు పిలుచుకొని పొమ్ము. వంటవారికి అధికారిగ నుంచుము. నాల్గుదినములు చూతము. అనిచెప్పెను. వలలుడు ఊరుపిండ్లిమొదలు తానే చేయుచుండెను. సరి వీడు గొప్పవాడు. ఉండనిమ్ము. వీనికి పది యిరువది యిచ్చునది కాదు. గొప్పగ నిచ్చెదను అని రాజుతలచియుండెను.

చేత నొకతాళముతోడ అర్జునుడు వచ్చెను. స్త్రీయో పురుషుడో ముఖజాడవలన తెలియలేదు. స్వామీ నపుంసకుడుగ తోచుచున్నది అని విరటుడనగా అటులే తోచుచున్నదని సన్యాసి అనెను. కవియిటులనెను. అర్జునుడు శూరుడగుటచేత స్త్రీగ పోవుటకు కోరలేదు. పురుషుడుగ పోయిన అంతఃపురములోనికి పంపరు. కావున నేదో ఒకవిధముగ నుండనిమ్మని వచ్చెను. ఇటుల అర్జునుడు రాగా వి– ఎవరు, అ– బ్రతుక వచ్చితిని. వి– అదియేమి. ఒకరీతిగ నున్నావు. స్త్రీయగుదువా. పురుషుడవా. అ– రెండునుకాదు. వి– స్వామీ చూచితిరా. నీకేమి బాగుగ తెలియును. అ– తలదువ్వి జడవేయుదును. పాదాది కేశపర్యంతము శృంగారింపుదును. పుష్పములు బుట్టలుబుట్టలుగ తెచ్చిన అతిశీఘ్రములో కట్టుదును. అంతఃపురములోని దీపములను బాగుగ తుడిచి వేయుదును. జడవేయువిషయములో బహువినోదములు చేయుదును. చిన్నబిడ్డలకు పాటచెప్పుదును. ఆటచెప్పుదును. వి– ఇకను నేమిచేయుదువు. అ– తలదువ్వి జడవేయుట ఉండనేయున్నది. పూలుపెట్టి కొప్పుపెట్టుదును. నావలె చేయనట్టి స్త్రీ ప్రపంచ

సృష్టిలో నాకు తెలియ లేదు. అనియిట్లు చెప్పగనే సరి మనబిడ్డ ఉత్తరకు పాటచెప్పనీయుమని విరాటుడు అతని నుంచుకొనెను.

నకులుడు ప్రకాశించుచు చేత జాటి (చబుకు) తోడ వచ్చెను. గుఱ్ఱపుస్వారి చేయుటయందు బ్రహ్మసృష్టిలో నావలె ఒకరుండరు. అశ్వహృదయము నెరుంగుదును. శిక్ష చేయుదును. అనిచెప్పెను. సరి చేర్చుకొనుడని రాజనెను.

తోడనే చేత కఱ్ఱపట్టుకొని సహదేవుడు వచ్చెను. ఎవరనగా నాకు మంత్ర తంత్ర ఔషధములు తెలియును. నన్ను చూచిన ఒకపడి పాలిచ్చు ఆవు ఐదుయింతలు హెచ్చుగ యిచ్చును. నన్నుచూచిన గోవులకటుల సంతోషము. నాపేరు తంతిపాలుడని సహదేవుడు చెప్పగా సరి అనేక గోవులున్నవని రాజు ఉంచుకొనెను. ఇటుల పాండవులు ఆయాకొలువులలో చేరిరి.

రాజభార్యయుండుచోటికి ద్రౌపది దంతపు దువ్వెనతోడ ప్రకాశించుచు వచ్చెను. కవి యిటులనిరి. ద్రౌపది వనదేవతవలె తోచెను. చేతనుండుదువ్వెన అడవిపువ్వువలె నుండెను. వీరు యిన్ని దినములు ఉండిపోయిన వనదేవత వీరిని విడిచియుండలేక వచ్చినటులుండెను. సుధేష్ణయొక్క అంతఃపురద్వారములో నిలిచి నాసామర్థ్యమును చూపెదనని చెప్పిపంపగా పిలుచుకొని పోయిరి. సుధేష్ణ- చేతనేమి. పాంచాలి-దువ్వెన. సు- తలదువ్వుటకు తెలియునా. ఎచట నుంటివి. పాం- యుధిష్ఠిరునిభార్య పాంచాలియొద్ద నుంటిని. (పాంచాలి యిటుల చెప్పగా సుధేష్ణ ఆమెను తనయొద్ద నుంచుకొనెను. రెండుదినము లాయెను. పాంచాలి తలలో చేయివేయగా నెంతో సుఖముగ నుండెను. దువ్వెన తలలో పెట్టునదే తెలియలేదు.) సు- ఓసీ! నీయందము జూడ నిన్ను సేవకురాలుగ నుంచుకొనుట తగదని తోచుచున్నది. పాం- అదెటుల. సు- నీవు మిగుల అందకత్తెవు. రాజగృహము. నినుచూచి రెవడైనను ఆశించి చేయిపట్టి యీడ్చును. నిన్ను శీలరక్షణముచేసి కాపాడుటకు కాదు. ఎవరైనను అయోగ్యులు యీడ్చిన నెటుల. నీవు మరియొకస్థలము చూచుకొనిన బాగుగనుండును. రాజ్యలక్ష్మి జయలక్ష్మి అనువారితోడ నీవు ఒకతెవు. నాభర్త వృద్ధుడు. ఆయననుగూర్చియు కొంత సందేహమేను. నిన్నుచూచినవారు రెవరైనను ఆశింతురు. జీతము వస్త్రాభరణము లీయవచ్చును. నీశీలము నెటుల కాపాడగలను. వేరొక స్థలము చూచుకొనుము. పాం- (నమస్కరించి) నా పాతివ్రత్యమును కాపాడుకొను భారము నాయది. అన్నముపెట్టు భారము మీయది. సు- ఏల అటులనెదవు. పాం- కోపించరాదు. నీభర్త యీయూరికి రాజుకదా. ఆయన నన్ను చూడరాదు. పాం- అదిరేమే పరదేశివి. అటులనెదవు. పాం- నా భర్తలు ఏవురు గంధర్వులు గూఢరూపులై సంచరించుచుందురు. ఎవరైనను నావిషయమున నపచారపడ్డిరేని రాచివేయుదురు. మీకు కనబడరు. నాకు కనబడుచుందురు. సూర్యోదయము మొదలు పునస్సూర్యోదయమువరకు నన్ను చూచుచు కాపాడుచుం

దురు. సు- అటులా అటులచెప్పిరా. పాం- లేకున్న ఏత్తునా. సు- నీపేరేమి. పాం- మాలిని. పుష్పముల నుంచుదాన నగుటచేత నాకు ఆపేరు. సు- ఆ పేరెవరు పెట్టిరి. పాం- సత్యభామకును పాంచాలికిని జడవేసితిని. మెచ్చి వారు ఆ పేరిచ్చిరి. అన్నము పెట్టి కాపాడుము. అభయము వలదు. సు- అటువంటి భయములేదు. మాయింట అమ్మా సుఖముగ నుండుము. యోచనవలదు. అనగా పాంచాలి అచటనుండెను. పాండవులు మారుపేరులతో నుండిరి. పనిచేయుచు పాంచాలి ధర్మరాజును చూడగా నవ్వువచ్చును. అర్జునుడు సన్యాసియై సుభద్రను సవతిని తెచ్చెనే. ఈయనయు మరి యొక సవతిని సంపాదించునేమో యని సందేహించును. నవ్వుకొనును.

ఈఘట్టమునకు అజ్ఞాతవాసమని పేరు. పాండవులు అజ్ఞాతవాసమును ముగించుటకై వారి కోపతాపములను అణచుకొని బూడిద కప్పిన నిప్పువలె స్వరూపమును మరపి యుండిరి.

(47) కీచకవధము.

పాండవులును పాంచాలియు విరాటునియొద్ద చేరి వారివారి పనులలో ప్రవేశించిరి. పాంచాలినిగూర్చి సుధేష్ణ సందేహించినదికదా. అట్టిరూపము గలదగుటచేత పాంచాలి చెడియుండునేమోయని తలచెదరా. చెడలేదు. సువ్రత. ఆమెను చెడచూచువారు చెడుదురు. మిగుల వేగముగ పోవుచుట్టిగుర్రమును ఒకయింట వేసినయెడల దానికి కష్టముగ నుండును కదా. అటుల పాండవులు అజ్ఞాతవాస మగుటచేత వారి శౌర్యమును దాచియుండిరి. వారి తేజస్సు యొకటికి పోదు. బూడిదచేత కప్పబడిన నిప్పువలె నుండిరి. అగ్ని మరిగియున్నను త్రొక్కినయెడ కాల్పదా. పన్నెండు సంవత్సరములు వనవాసము గడచినను అజ్ఞాతవాసమును గడుపవలయునని పాండవులు ఆపద్బాంధు, దీనబంధు, పాండవబంధుడైనను తలచుచుండిరి. ఒకటి రెండు మూడు నెలలాయెను. శ్రావణమాసము పెట్టెను. ఆయూరిలో నొక శివాలయము ముండెను. అందు ఉత్సవము వచ్చెను. అభిషేకాలంకారాది వైభవములు జరుగుచుండెను అనేక విద్యలలో ప్రసిద్ధులైన విద్వాంసులు తమపాండిత్యమును జూపుటకై వచ్చియుండిరి. ఇటుల అనేక విషయములు రాజసముఖమున జరుగుచుండెను. మల్లుర వచ్చి తమసామర్థ్యమును జూపి బహుమానము లందురు. అసమ [illegible]ము జీమూతుడను మల్లుడు వచ్చెను. ముందుగ కొన్నిజతల మల్లులు తమసామర్థ్యమును చూపించినట్లు రాజు జీమూతుని జూచి నీవెవరనెను. జీ- మల్లుడను. రా- నీపేరేమి. జీ- జీమూతుడు. రా- బాగుగ యుద్ధము చేయుదువా. జీ- అదియే యోచనగనున్నది. నాకు తగిన మల్లులు ఉండునటుల తోచలేదు. [illegible] విడిచిపెటిరి. వారుఅసామర్థ్యులు. రా- (ముఖమున కొంతకళ తగ్గగా) ఉండనిమ్ము వాటితోనే

యుద్ధము చేయును. జీ– చేయను. నాకు తగువారు కావలయును. రా– ఏమిస్వామీ ! వీడు వారితో చేయనను చున్నాడు వీనికి తగిన మల్లుడు లేడని తోచుచున్నదే. సన్యాసి– మహారాజా క్రొత్తగవచ్చియుండు వంటవాడు బలాఢ్యుడుగ నున్నాడు. వాని విడిచిన బాగుగ నుండును. అని ధర్మరాజు చెప్పగనే భీముని పిలువనంపిరి. అతడు వచ్చెను. రా– వలలా వీనితో యుద్ధము చేసెదవా. వ– ఆహా. రా– జీమూతా వీడుసరియా. జీ– వీడు సుమారుగ నున్నాడు. మహారాజా! నేను తాకిన వాడు బ్రతుకడు. పిమ్మట నామీద నేరము స్థాపించరాదు. వ– (నవ్వి) మహారాజా నేనే ఆమాట చెప్పవలయు నని తలచితిని. రా– వలలా చంపినను దోషములేదు. శాంతి చేసిన పోవును. సామర్థ్యమును జూపవలయును. అని రాజు చెప్పగా ఆపెద్దసభలో జీమూతవలలులు వచ్చిరి. చెమ్మటయుని భీముడు యింతమన్న నెత్తుకొని చేతులు రాచెను. దీనిలోనే వాడు పోవునటులుండెను. వానికి కాలము తీరెను. ఇక వేరొక వంటవాడు రావలసినదియే యని జీమూతుడు తలచెను. తనకు తెలియునని చూపుటకై భీముడు నానాభేదములు చూపెను. అనేకవిషయములు జరుగవలసియుండుటచేత ఒక్కొకటికిని స్వల్పకాలము నేర్పరచియుంచుదు. ఓరీ ప్రొద్దాయెననిరి. ఆయెనాయని భీముడు వానినిపైకెత్తి మూడు చుట్లు చుట్టి క్రిందకొట్టి కాలితో రాచెను. జీమూతుడు త్రిలోకవీరుడు భీముడు వాని ననాయాసముగ చంపెను. విరాటునికి పరమానందమాయెను. స్వామీ వంటవాడు శూరుడు అనిరాజనగా అందుకే చెప్పితినని ధర్మరాజనెను. గుఱ్ఱములు పనిలేక తినుచుండిన యెడల కాల్కుక్రిందకొట్టును. అటుల భీముడు బలాఢ్యుడు మంచిభోజనము కావున అజ్ఞాతవాసములోను పనిపెట్టవలయునని ధర్మరాజతని చూపెను. విరాటునికి పరమ సంతోషమాయెను. తోడనే వానిబిలిచి ధనము ఆభరణములు వస్త్రములు యిచ్చెను. ఇది ఫాల్గుణమాసము సంగతి. పదినెలలు గడచెను. ఇటుల స్వరూపమును మార్చుకొని పదినెలలు విరాటునింట పాండవులు ఉండిరి. భగవంతుడేల అవతరించెను. భగవద్గీత 4 అధ్యా 8 శ్లో అటుల దుష్టనిగ్రహ శిష్టపరిపాలనార్థముకదా. ఎవరైనను సామాన్య బ్రాహ్మణుని ఉపచరించినయెడల కులోద్ధారమని ఉన్నది. పాండవులు నాప్రాణములని స్వామి చెప్పెను. అట్టిపాండవులకు అన్నపానాదులిచ్చి భరించెనే విరాటునివంటి భాగ్యము యెవరికైనను లభించెనా. పదినెల లాయెను. ఇక రెండు నెలలాయె నేని వీరిని యిచ్చట నుంచరాదు, పిమ్మట వీరిచటికిరారు, ఇచట నొక అయోగ్యుడున్నాడు. వాని చంపవలయును అని స్వామి తలచెను. వాడు పరమపాపి. దుష్టుడు. వాని చంపవలయును. వానిమీద దోషమేర్పడవలయును. స్త్రీనిగూర్చి మరణమేర్పడవలయును. అనితలచి సర్వప్రేరణాశక్తియుండుటచేత విరాటునిభావయు సుధేష్ణకు భ్రాతయు నగు కీచకుని ప్రేరేపించెను. కీచకుడు సుధేష్ణను చూచిరావలయునని తలచి బండిలో నెక్కి మహారాణినగరుకు వచ్చెను. కూర్చుండెను. మాటలాడుచుండెను. అచట నేకద

పాంచాలి సైరంధ్రిగ నున్నది. పనులు సేయవలసియుండుటచేత వాల్గుమారులు యిటుల వాల్గుమారులు అటుల పోయెను, వీడు ఆమెను చూచెను, విరాటుని బావమరదియును సేనాధిపతియును అగుటచేత సుధేష్ణముందే యువతీ! యిటుల రమ్ము. ఏయూరు. మిగుల అందముగ నున్నావు. ఈనగరులో సేవకురాలుగ నుండుటకు కారణమేమి. ఏడవఅంతస్తులో హంసతూలికాతల్పమున శయనింప తగినదానవుగ నున్నావే యనెను. సీతను కారణముగచేసి అనేకులను చంపినటుల యీమెను కారణముగ స్వామి చేసికొనెను. ఆమె సేవకురాలి మర్యాదను జూపుచు తలవంచి నిలిచెను. నీకు భర్త ఉన్నాడా. ఉండిన నిటులుండ కారణమేమి. నేనుపోవునపుడు బండ్లిలో రమ్ము అనివాడనెను. పాంచాలి నోరుమూసి యుండెను. అనేకులు భార్యలు ఉందురని తలచెదవా వారినెల్లను త్రోసిపుచ్చెదను. అనేకదినములుగ ఆశ్రయించినవారని దయతో బత్కుదవా వారిని నీకు భృత్యురాండ్రనుగ చేసెదను. నేను నీకు భృత్యుడనుగ నుండెదను. క్రొత్తభార్యవు నీవు రాగనే ప్రాతభార్యలను విడిచెదను అని కీచకుడనగా భార్యయని చెప్పెనని పాంచాలి కొంచెము మందహాసము చేసెను. కొంచెము నోరు మూసికొని మందహాసము చేసితివే ఆరదుకై రాజ్యమును యీయునగు. నీయందమునకు లోబడి నీసేవకుడ నయ్యెదను. భృత్యునివలె నయ్యెదను. భృత్యుడేయైనయెడల అనుభవించుటకు లేదుగాన భృత్యునివలె నయ్యెదను. నేను యొప్రభుడను నీకు స్వాధీనుడనై యుండెదను అనెను. ఆమెకు కోపము వచ్చెను. తలవంచియుండినది అటుల కొంచెము యెత్తి చూచెను. కోపదృష్టికై చూచుమన్నదని తలపక ఆహాహా చంద్రోదయమైనట్లు ఉన్నదనెను. రావణుడు సీతను జూచి ఏమిముఖ మనెను. అటులెవరు చెప్పవలయును. రాముడు చెప్పవలయును. వీడు చూచుచున్నాడని ముఖము త్రిప్పుకొనెను. పాపి ముఖమును వర్ణించుచున్నాడని తిరుగగా వెనుకటిభాగ మెంతయుంద మనెను. కీచకుడటుల వర్ణించెను, అయోగ్యుడని పట్టరాణి కనుసైగచేసెను. పాంచాలి కీచకునితో నిటులనెను. మీరు సేనాధిపతి. పట్టరాణికి తమ్ముడు. రాజును బావమరది. నేను దాసిని. నాకు పతులు లేరని తలపవలదు. జయుడు యంతుడు జయంతుడు విజయుడు జయత్సేనుడు జయద్బలుడు అను యేవురు గంధర్వులు ఉన్నారు. వారు యెవరికిని తెలియక సంచరించుచుందురు. ఒకానొక కారణముచేత నిటులున్నారు. తామిటు లనరాదు. వారు పరమశూరులు. కంటపడక కాపాడుచున్నారు. నావిషయమున నిట్టి తలపు నుంచకుమీ. నమస్కరించెదను. అని పాంచాలి యనెను. వానికి అపుడే చెయిపట్టి యీడ్వవలయునని యిష్టముండెను. స్వగృహముకాదు. ఆమె యిటుల తిరస్కరించి మాటలాడినదని సహోదరిదగ్గరకువచ్చి అది సరిగా సన్మానింపలేదు. సేవకురాలేకదా. కొంచెము సరిపరచి పంపెదవా అనెను. ఇదియును చెప్పకొనవలయునా. కామాతురాణాం నభయం నలజ్జా అనియుండుటచేత అటు లనెను. ఇంటిలో రెండవ

కట్టుకు పోవుటకు భయపడునట్టిది రాత్రి చీకటిలో నేకాకిరై సంకేతస్థలమునకు నెటుల పోవుననగా మన్మథుడు సహాయుడై యుండునని ఆదిశంకరులు వ్రాసిరి. కామాతురునికి సిగ్గు ఉండదు. చదివినవాడనే అని తోచదు. మన్మథుడు అటుల చేయించును భగవద్గీత 3 అధ్యా 36 శ్లో చెడుకార్యమును చేయవలదని యుండినను లోపలచేరి ఒకడు ప్రేరేపించుచున్నాడు. వాడెవడని అర్జునుడు అడుగగా కామయేష క్రోధయేష అని స్వామి చెప్పెను. కీచకుడటుల లజ్జాభయములు విడిచి చెప్పెను. సుధేష్ణ వలదని మిక్కిలి బోధించెను. తమ్ముడా! ఆదిలోనే మిగుల అందముగ నున్నావే చూచినవారు అపచారపడుదురేయని యంటిని. ఏవురు పతులు ఉన్నారనెను. నీ బావ కొంచెము చూడగా వారితోను చెప్పితిని. ఏవురు భర్తలట. మీరు ముసలివారు. ఇది వరలో గడపితిరి. అని సరిపరచితిని. అప్పటినుండియు ఆయన ఆపెవిషయమై గడగడ వడకుచున్నారు. కంటితోనైన చూతురా ఏమిరా నీకు కొంతైనను సిగ్గులేదే. నన్ను పిలిచి సరిపరచి పంపుమనుచున్నావే. వినాశకాలే విపరీతబుద్ధిః అనినటుల నీకిటుల తోచెను. పదినెలలుగ చూచుచున్నాను. అది అట్టిదిగ తోచలేదు. ఇక కొన్నిదినములు భగవంతుడు యిచ్చినదాని నుంచుకొని ఉండవలయునని యీబుద్ధి వినవుము. అని సుధేష్ణ చెప్పెను. సరి యిది చేయుదనితలచి నిజమైనపాతివ్రత్యమో నీకై ఉండనో తెలియదు. రేపటికి మా యింటికి పంపుము. నేను చూచుకొనెదను. అని కీచకుడనెను. వాడు పెద్దవాడు. సేనాధిపతి. అందుచేత సుధేష్ణ సరి పంపెద ననెను. వానికి నిద్ర లేదు. ఆహారము లేదు. ఏదైననుచెప్పి రేపు పంపెద ననెను. వచ్చిన చూచుకొనెదను. ఎపుడు తెల్లవారునో అనియుండెను. మాలినీ మాలినీ యనుచుండి తెల్లవారగనే పంపెదనంటివేయని ముగ్గురు నలుగురిని పంపెను. సరి వీనికి చెడుకాలము వచ్చెను. తలవ్రాత యెటులలోయని సుధేష్ణ మాలినీ! యనిపిలిచి ఒకపాత్రము నిచ్చి నేడు కీచకు నింట విందట. మంచివస్తువులను మధుమాంసములను కొంచెము మూసికొని తీసికొని పొమ్ము అని అజ్ఞాపించెను. సుధేష్ణ అటుల చెప్పగనే అమ్మా నేను పోను. నిన్న అతడు యెటుల మాటలాడెను. నాతో ప్రత్యేకముగ మాటలాడెను. మీకా సంగతి తెలియదా నాకు మానము పోవును. వానికి ప్రాణము పోవును. నిశ్చయము అని మాలిని చెప్పెను. సుధేష్ణ తన ప్రభుత్వమును జూపెను. నీవు సేవకురాలవు. ఎచటికి పొమ్మనినను పోవలయును. వాడేమో అడిగెను. భృత్యురాలివంటివి. పదినెలలుగ వినుచుంటివి. ఇపుడు యిచటికిపోను అచటికి పోను అనుచున్నావు. పోయెదవా లేదా యనెను. పదినెలలుగ మంచిపేరు యెత్తుకొంటివి. ఇక చెప్పినమాట వినదని పేరేల. భర్తలేవురున్నారు. వారు చూచుచుండినను పాంచాలిమానరక్షకుడు లేడా. వాడును వీరును ఉన్నారు. మానరక్షకులు వారున్నారని తలచి అమ్మా సంగతి చెప్పితిని. పోయిరే తీరవలయు ననినచో పోయెదను అని మాలిని అనెను. సుధేష్ణ పొమ్మనెను. వాడు

మాళిని వచ్చునని అలంకరించుకొని అద్దములో చూచుకొనుచుండెను. ఈమె పోవునపుడే మాలిని రావలయును రావలయును మాలినీ నీపాదధూళి పడెనే యిదియే భవనము. ఏమి నడకయొక్క అందము. కాలియొక్క మార్దవమేమి ఏమిసౌందర్యము. నేడే భవనమాయెను అనెను. నేను పోననిన పామ్మనెనే వచ్చునపుడే యిటు లనుచున్నాడని మాలిని చూడగా ధన్యుడను కడగంటిపార్వకు పాత్రుడనైతిని ధన్యుడను అనెను. పెద్దలవిషయమున అనునటుల అనుచుండెను. ఏదో కార్యార్థమై వచ్చెను. అది యిచ్చిన పోవును అని వాగించెను. ఇదవుడును నిలుచుచుండిరి. మాలినీ నీకు మాలిని (పుష్పములను పెట్టుకొనునది) అని పేరున్నది. ఆపేరు యొక్క అర్థము నీగలో లేకున్నది. పుష్పములను తెమ్మందునా. నీగలో స్వతః అందములేకుండిన పూలుపెట్టి అందముచేయుదురు మాలినీ యను పదమును త్రిప్పి చెప్పిన నీలిమా యగును. మాలిని యను అర్థమును త్రిప్పిన నేయర్థమగునో ఆయర్థము నీతలయందున్నది. (అనగా నీతల యందు నల్లని రంగున్నది) నీతలకు పుష్పములు పెట్టినను అందము పోవును. కావున పుష్పము పెట్టుకొనలేదు అనెను. ఆమె ద్వారకానాథుని ప్రార్థించుచు నిలిచెను. పాంచాలి తలవంచి నిలిచియుండెను. మాలినీ యేల తలవంచి నిలిచెదవు చూడుము. అనిచెప్పి సేవకులను పిలిచి బీరువలలోని సకలాభరణములను చూపుడనెను. చూపిరి. మాలినీ యిదియంతయును నీదేను అనెను. మాలిని తాళలేను. తాపముగ నున్నది. సరస్సులోనుండు తీర్థమును పానము సేయుమనెదవా. అది తాపము తీర్చదు. నీయధరామృతపానముచేత పోవును అని కీచకుడనెను. మహారాణి నిర్బంధముచేసి పంపెను. నిన్న నేను చెప్పితిని. ఏమిభాగ్యము నానిమిత్తమై క్షణకాలమున సకలభాగ్యములను పాగొట్టుకొనబోవుచున్నారే. కూడదు. ఈయభిప్రాయమును విడువుము. ఇది జీర్ణము కాదు. అని పాంచాలిచెప్పెను. వాడు వినక మరల ప్రార్థించెను. పాంచాలి కోపమును కొంచెము చూపెను. నేను నిన్న చెప్పితిని. ఇపుడును చెప్పితిని. నాకు మానము తమకు ప్రాణము పోవునని రాణితో చెప్పితిని. ఇటుల మర్యాదమీరి మాట్లాడనగునా ఎట్టివారైనను యింతవరకు మాట్లాడవచ్చునని ఒక వ్యవస్థ ఉండగా. దానిమీరి మాటలాడుచున్నారే అని కోపించెను. మాలినీ పరిహాసముగ చెప్పితినని వాడనెను అదియేమి. నాకును మీకును గల సంబంధమేమి. అత్తకూతురినా మామకూతురినా. దాసిని. అని పాంచాలి యనెను. ఏమి మాలినీ సరససల్లాపములు చేయబోయిన మిగుల కోపించెదవని వాడనెను. ఈమె సేవకురాలు అజ్ఞాతవాసము. వాడు రాజు పాండవులను తెలుపరాము.వాడు నుడువరాని మాటలు మాట్లాడుచుండెను.అంతఃను వానియిల్లు. ఇటులుండగా పాంచాలి కృష్ణా అపుడు కాపాడినది గొప్పకాదు.అపుడు భీష్మద్రోణులుండిరి. పాండవులు సత్యపాశబద్ధులై ఊరకుండిరి. అటుల మీరిన తమశక్తిని చూపియుందురు. నిండినసభ. ఇది పరగృహము. ఏకాకినై యున్నాను. వీడిటు లనుచున్నా

డు. నీవేగతియనెను మాలిని భయమేల. నిర్జనప్రదేశము. ఎవరున్నారు. మిగుల సరియైన కాలము. నీవు నేను నాకు నీవు అని వాడనెను. అయ్యో యెవరును లేరు.వీ డేమి సేయునో స్వామియే యొకడున్నాడు అని యెంచి పాంచాలి కృష్ణా యెవరును లేరనుచున్నాడు. సర్వాంతర్యామివై యున్నావు అని చూడ ఒక్కొక పదార్థములోను ఒక్కొక చోటను స్వామి దర్శనమిచ్చెను. కృష్ణా నేను యెచట చూచినను నీవుగ నున్నావు మంచివస్తువు లభించిన తపఃఫలమందురు. నాతపఃఫలము భర్తలు మొదలగువారు కారు. అటులైన కాపాడరా. నన్ను ఆపదలలో విడువక కాపాడెదవే నీవే తపఃఫలము అనెను. ఇక భయములేదని తలయెత్తి వానితో యేమియంటివి అనెను. వాడు కొంచెము భయపడెను. ఓరీ అనెను. ఆమె యెవరు. పాండవుల భార్యకదా. అటులనెను. నాకు యేవురు ఉన్నారంటివి. ఆపదలో వత్తురు. మితముగ మాటలాడుము. మీరి మాటలాడకుము. సమీపముగ రాకుము నిలువుము. యోచింపుము. సాహసింపకుము.ఇల్లు వాకిలి ఐశ్వర్యము ఉండియేమి. బుద్ధిలేదని ఆమె అనెను.ఏమీ కొట్టుదునని వాడనగా బ్రతికి యుండ్డవకదా. ఓరీ బుద్ధిలేకపోయెనా. భగవంతుడున్నాడని యెవనికి భయమున్నదో వాడు యమునికి భయపడవలసినది లేదని ఆమె యనెను. కీచకుడు కామవికారము చేత బలాత్కరింపుదమని తలచెను. మరల భయపడుచుండెను. ఏవురుగంధర్వులలో నొకడు వచ్చిన నెట్లని భయము. వాడామెసమీపమునకు వచ్చెను.ఆమె అదలించగా తొలగును. సామాన్య భాగ్యమా. రావణుడు సీతానిమిత్తమై అంతయు పోగొట్టుకొని నటుల అంతయు పావునే. ఈశ్వరా యెందుకు పెద్దలవలె బుద్ధినియవు అని మాలిని ద్వారకానాథుని ప్రార్థించి ఓరీ సమీపమునకు రాకుము అనెను. అయ్యో యింతచెప్పియును వినలేదు. అది పతివ్రతయేమో. నేను యేమిప్రయత్నించినను చెడలేదు అని తలపవలసి యుండగా కీచకుడటుల తలపలేదు. సమయమిదే నన్నుబ్రోవ. జాలమేల తాళజాల యని ప్రార్థింపనారంభించెను. ఇక యిచట నుండరాదని మాలిని పోబోయెను. ద్వారమును దాటెను. వాడు కామవేగముచేత ఆమెవెంటబోయి పట్టెను. పాపబుద్ధి యటులచేసెను. ఆమె యెవరిని నమ్మియుండెను. స్వామినికదా. ఆయన యెచ్చటనున్నాడు. ద్వారకలో నున్నాడా మనసులోనున్నాడా. స్వామియొక్క అనుప్రవేశము చేతను అనుగ్రహముచేతను ఆమెకొక బలముకలుగగా వాని త్రోసెను. వాడు క్రింద పడెను. వీడు క్రిందత్రోసితినను ఆగ్రహముచేత లేచికొట్టును. ఇదివరకు వశముగుదునని వేడుకగ మాటలాడెను. ఇక యేమిచేయునో అని మాలిని భయపడి పదియడుగులలో పోయి రాజసభలో ప్రవేశించెను. ఆసమయములో నామెమనసు యెటుల క్రుళ్ళి యుండును. పాపి తరుముచు వచ్చుచున్నాడు. ఇపుడు యెచ్చటను పోరాదని రాజసభకు పోయెను. వాడు వెనుకనే వచ్చుచుండెను. ఆహా సభలోకి రాడని పోగా వచ్చుచున్నాడేయని మాలిని కన్నులతో వాని చూచుచు మనసుతో స్వామిని తలచుచుం

డెను. పాండవులు పరమ భాగవతోత్తములు. ఆమె పరమసాధ్వి. స్వరూపము జూపు
టకు లేదు. ద్రౌపది పరమపతివ్రతా శిరోమణి. ఇట్టుల సంకటపడుచుండెను. వేశ్వరే
నీవేగతి. ఈరేడులోకములకు ఆధారభూతుడై భరించి యుండువాడవు. వాడు బలిష్ఠు
డనెదవా. నినువినా నేరెస్వరు. సభలోకి పోయినయెడల రాడని తలచితిని. ఇచ్చుచు
న్నాడు. ఎల్లవారును ఊరకున్నారు. అని ప్రార్థించెను. అందరును ప్రార్థించుచుండిరి.
కీచకుడు ఆమెసిగలో చేయివేసి క్రింద త్రోసెను. ఆమె పడెను. భయముచేత విరా
టుడు నోరెత్తలేదు. అజ్ఞాతవాసమగుటచేత ధర్మరాజు ఊరకుండెను. ద్రౌపది తిరిగి
చూడగా కీచకుడు యమునివలె నుండెను. వాడామెను కాలితో తన్నెను. లేవపోగా
మరల తన్నెను. కవి యిట్లులనిరి. కీచకుడు చేతికి శ్రమకలుగగా కాలితోను కాలికి
శ్రమకలుగగా చేతితోను తన్నెను. ఈశ్వరా పాండవులు సహించిరి. మమ్ము శోధింప
నారంభించిన సహింతుమా యోచించి మాయోగ్యతకు తగినటుల శోధించుచున్నావు
అనిరి. ఆసభలో నుండినవారు హాహా యనిరి. రాజు చూచుచుండెను. భర్తయు ప్రక్కన
నుండెను. కృష్ణుడు సమయము చూచుచుండెను. కృష్ణా నీవు ద్వారకలోనుండి రావల
యునా. సూర్యనారాయణునిలో లేదా చూచుచున్నావాయని ద్రౌపది సూర్యుని
చూచెను. సూర్యునికి సహించలేదు. సూర్యునిరథమునకు యిరువురు చామరస్త్రీలును
గంధర్వులు అప్సరసలు పనిచేయగల శిల్పులును ఉందురు. ఆపదలను పోగొట్టుటకు ఒక
రాక్షసుడున్నాడు. సూర్యుడు వాని బంపగా వాడు క్రిందికి దుమికెను. స్వామికి
తెలియును అజ్ఞాతవాసమగుటచేత సాక్షాత్తుగ వచ్చుటకు లేదు. అందుచేత కృష్ణుడు
సూర్యునిగనుండి వానిపంపెను అని ద్రౌపది తలచెను. ద్రౌపదిని కొట్టుచుండిన కీచకుని
ఒకటికి పదిగ రాక్షసుడు కొట్టి అంతర్ధానమొందెను ఈమె త్వరితముగపోయి రాజు
యొద్ద నిలిచెను. వాడు నిలిచియే యుండెను. విరాటునికి కీచకునియెడ భయము.
భార్యయెడ దాక్షిణ్యము. కాబట్టి వాని నేమనలేక స్వామీ స్వామీ యనుచుండెను
గుంపులు కూడిరి. భీముడు గిరసెను అర్జునుడు తాళము; నకుల సహదేవులు గుర్రము
లను ఆవులను విడిచి వచ్చిరి. భీమసేనుడు ధర్మరాజు ప్రక్కలో నిలిచెను. ఆయన సహిం
చలేక చేతులురాచి సభకుబయట బయలులోనుండిన ఆకాశపర్యంతము పెరిగియుండిన
గొప్పవృక్షమును చూచెను. భీముడు ధర్మరాజు సమీపమున నుండుటచేత ధర్మరాజు తన
బొటనవ్రేలితో భీముని బొటనవ్రేలును అదిమెను. మరియొకడైన త్రిదండమును తీసికొని
కొట్టును. మాలిని యీజాడను చూచెను. అజ్ఞాతవాసమగుటచేత నొకవిధముగ
తోయని మొరపెట్టుచు మహారాజా నిండినసభలో నిటుల చేయవచ్చునా అడుగవలదా
అనెను. అశ్రమశ్రేష్ఠుడైన యొక స్వామిని ప్రక్కలో గూర్చుండబెట్టుకొని యీయన్యా
యమును చూచెదవా. ఇంతకంటెను అన్యాయమేమున్నది. అని విశేషముగ దూషిం
చెను. రాజు ఊరకుండెను. మేమందరమును ఊరకుండగా యిది యిటు లనుచున్నది.

పోనిమ్ము. దాని ఆయాసము తీరనిమ్ము అని ధర్మరాజు ఊరకుండెను. అజ్ఞాతవాసములో కాపాడువాని అటుల దూషింపవచ్చునాయని యోచించి మాలిని మిగుల బుద్ధిశాలివని తలచియుంటిని నేనును రాజును సభికులును యేమిచేయుదుము. నీకర్మము కష్టపడితివి. ఇక స్వామి కాపాడునని తలపరాదా. మహారాజు మిగుల సంకటపడుచున్నాడు. నోటికివచ్చినటుల మాటలాడనగునా నీవు సేవకురాలు. రాజెవరని తలచితివి. భగవద్గీత 10 అధ్యా 27 శ్లో భగవంతుని విభూతిరూపముకదా నీపాపఫలము ననుభవింపవలదా. భగవంతుని కృపాకటాక్షము కలుగదా. నీవు సభకు వచ్చినదే తప్పు. భయము సిగ్గులేక నిండినసభలో నేనొకడుండగా మాటలాడెదవా యని ధర్మరాజ సెను. ద్రౌపది ధర్మరాజు చెప్పిన మాటలను ఉపదేశముగ గ్రహించి, వాస్తవము ఏభగవంతునిగూర్చి మొరపెట్టి కాపాడబడితినో ఆభగవంతుని దలపుమనుచున్నారు. వాడు దుష్టుడు. వీరేమి చేయుదురు అనుకొని నేను దీనను. అనాథను. నీవు దీనబంధు. నాథుడవని భగవంతుని స్మరించుచు కన్నీరుతుడిచికొని సుధేష్ణయొద్దకు పోయెను. ఆహాహా మిగుల దుఃఖించినటు లున్నది. ఆపాపి మిగుల సంకటపెట్టినటు లున్నది. ఇది సంకటపడినటులైన రాజ్యమే పోవును అని సుధేష్ణలేచి అమ్మా యేమాయెనే అనియడిగెను. దుష్టుడు యేమో అనెనని మాలిని చెప్పెను. అమ్మా నాకై సహింపుము. శపింపకుము. నాభర్త బాగుగ నుండడు. నాకు పంపుటకు యిష్టములేదు. భగవంతుడున్నాడని పంపితిని అని సుధేష్ణ అనెను. అమ్మా మీరేమిచేయుదురు రాజును సభికులును యేమిచేయుదురు. నాతలవ్రాత అని మాలిని యనెను. మరల పనిచేయుచుండెను. మాలిని రాత్రిపనిచేసి దొడ్డివాకిటనుండి పాకశాలకు పోయెను. అప్పటికి రాజు భోజనమునకు రాలేదు. అందుచేత భీముడు గుడ్డపరచుకొని పరుండియుండెను. పెద్దవాడు. వంటవాడగుటచేత వస్త్రములు నల్లగనుండెను. పర్వతముమీద నల్లని మేఘములు సంచరించుచుండినటు లుండెను. అతని శ్వాసము చెట్లశబ్దమువలె నుండెను. ద్రౌపది మెల్లగ పోయెను నిద్రపోవుచుండగా లేపవచ్చునాయని దగ్గరపోయి నిలిచెను. శ్వాసవిడుచుచుండెను. ఈమె తలవంచి కన్నీరు విడువగా అది కుచస్థలము మీదపడి చెదిరి అతనిమీద పడెను. భీముడు లేచి పాంచాలీ యేల యేడ్చుచున్నావు. నీకేమి వ్యసనము అనగా పాంచాలి కన్నీరు ధారధారగ విడుచుచు యేమివ్యసన మనుచున్నారే. మిమ్మయేవురిని పెండ్లాడి. అందమునకు వ్యసనమా అభిమానమా వీరపత్నియను పేరు పోయెను. సిగ్గు పోయెను. దుఃఖమే అనెను. అదేమని భీము డడిగెను. కీచకుడు నాసిగలో చేయివేసి త్రోసి తన్నెను. నేను సిగనిచ్చితిని. వాడు తన్నులిచ్చెను. అని పాంచాలి చెప్పెను. ఆమాటలు బాణములవలె నాటెను. పాంచాలీ వాడు నిన్ను తాకెనా యని భీము డడిగెను. తాకెనా తన్నెనని పాంచాలిచెప్పెను. ఎచటయని భీముడనగా సభలో. మీరును వచ్చితిరే. ఇదివరలో అనేకసంగతులలో కాపాడితిరి. ఇచట కానటులున్నది. అజ్ఞాతవాసమేకదా. నన్నెచ

టనైన విడిచిపెట్టుడు. మీరేవురును సుఖముగ నుండుడు. అజ్ఞాతవాసములో నాశీలమును పాతివ్రత్యమును కాపాడుకొనవలదా. నేను కర్తనా. మీరు యేవురున్నారే అని పాంచాలి యనెను.

భీముడు తన పాగ చూరినగుడ్డతో కన్నులు తుడిచి పాంచాలీ నాముందు నీవు యేడ్వవలయునని భగవత్సంకల్పము. వానిచంపెదను. నీవు భుజంపుము అని ఆమెదేహముమీదమన్ను తుడిచెను. ఆమె దుఃఖముచేత మన్ను కడుగ లేదు. భీముడు దానిని తుడిచెను. నేను తిరిగిన ఇంద్రుడు హంసవాహనుడైన బ్రహ్మ గరుడవాహనుడైన కృష్ణుడు వృషభవాహనుడైన పరమశివుడు యెదుట నిలుతురా. గదయేల అనెను. అట్లైన నెపుడు ఎచట చంపుదురని పాంచాలి యడిగెను. వాడు మరియు వచ్చును. దుర్బుద్ధిపుట్టినవాడు రాకపోడు కోపముతోగాక నవ్వుచు మాటలాడుము, ఊరికి వెలుపల నొకభవనమున్నది, ఉత్తరకు నృత్యముచెప్పునట్టి స్థలము, రాత్రికి అచటికి యేకాంతముగ వచ్చియుండుమనుము, నేను చూచుకొనెదను అని భీముడనెను. మరునాడు వాడు వచ్చెను, మాలిని కొంచెము నవ్వెను, ఏలనే అటులచేసితివని వాడనగా సిగ్గుచేతనని మాలినిచెప్పెను, మనము యెచట సంధింతమని వాడడుగగా పాంచాలి అస్థలమును చెప్పెను. మాలినీ నిన్నటిదినము నేను నిన్ను కొట్టితినికదా, అందుకు ప్రతిగ అపుడు నన్ను కాలితో తన్నుము సహించెదను అని కీచకుడనెను. గంధర్వులు వచ్చునితలచి యుంటిని, అసామర్థ్యులని తెలిసెనని మాలిని అనెను. ఏమి అచట గంధర్వులు గంధర్వులని భయపడుచు నామనోరథము తీర్చకపోరాదని వాడనగా మరల అంతఃపురస్త్రీల ముఖము చూడకుండునట్లు చేసెదనని మాలిని అనెను.అటుల సంతోషపెట్టెదనని చెప్పుచున్నదని వానియర్థము,మరలి పోవు, చచ్చెదవని ఆమెయర్థము, పాంచాలి యీ సంగతిని భీముని కెరిగించెను. వేడుకచూచుటకై నీవును రమ్మని భీముడనెను. పాంచాలి సంకేతప్రకారము పోయి మంచముమీద నొకమూల పరుండియుండెను, భీమసేనుడు మధ్యలో పరుండెను. కీచకునికి ఒకప్రక్క స్థలము విడిచియుండిరి. కీచకుడు తాంబూలము వేసికొని దివ్యమైన వాసనలు యెత్తుకొని పోయెను. చీకటి యగుటచేత యెచటనేయనిపోయి యిటుల అటుల తడవెను. వాడు ఆమె మాటను నమ్మెను. ఉన్నదనితలచి రమ్మ, నీవెపుడు సౌఖ్యము నిచ్చెదనంటివో అపుడే యింద్రలోకము లభించినటులాయెను. కుచమేరుమధ్యనుండి అధరామృతపానము చేయనీయుము. దేవేంద్రలోకమునకు పోయినటులే యనెను. భీముడు రసమును సమయమును అనుసరించి స్త్రీవలె మాటలాడెను. నిన్న శ్రమనిచ్చితినే దానినంతయును తీర్చుకొనవలయును, మంచముమీద కూర్చుండు మనెను. వాడు మంచముమీద కాలునుంచి కూర్చుండబోయెను, సమీపమునకు వత్తునాయనగా రమ్మని భీముడనెను. వాడు వచ్చెను. భీముడు కీచకుని నుదుట గ్రుద్దెను. ఏల అటుల చేసెననగా బ్రహ్మదేవుడు

అచట దీర్ఘాయువు అని వ్రాసియుండిన చెటుల దాని ముందు తుమ్మవలయునని కొట్టెను. రక్తము కారెను, హా అయింటి వంటవాడుగ నున్నాడని లేచెను. భీముడు వానిగొంతులో చేయివేసికొని పొరలెను. సంకేతభూమి నర్తనమంటపము గడగడలాడెను. అజ్ఞాతవాసముగాన మాటలాడరాదు, వారు ఒకరి నొకరు కొట్టుకొనుచు జయము జయము అనుచుండిరి. భీముడు ఊ అనగా పాంచాలి మంచమువిడిచి క్రింద దిగివచ్చెను. భీముడు కీచకుని అదుమగా తలయు కాళ్ళును దేహములోపల పోయెను మరల అనుమగా బాహువులు దేహములో చేరెను. చర్మము పోయెను. భీముడు దీపము పెట్టి పాంచాలికి అమాంసపిండమును జూపెను. నేను మిమ్ము పెండ్లాడినది యిపుడే సార్థకమని ఆమె అనెను. నిన్ను నిందించి కొట్టినవాని నిటుల చేసితిని, చాలునా, వీడుమాత్రముకాదు, యివిషయమున నెవరు అపరాధపడుదురో వారినెల్ల నిటుల చేయుదును అని భీముడనెను. కీచకుని గొట్టిన భీమునిచేతిని పాంచాలి ముద్దు పెట్టుకొనెను. నేనుండరాదని భీముడు పోయెను. పాంచాలి వెలుపలికివచ్చి హాయని అరచెను. అచటివారామెను సంగతి యేమనగా యితడు నన్నిచటికి రమ్మనెను, దానిని వచ్చితిని గంధర్వులు వచ్చిరి, చంపిరని చెప్పెను. ఉపకీచకులు నూటయేవురు వచ్చి అన్నమరణము తెలిసి దీనికై గంధర్వులు వచ్చిరి. దీనివలననేకద వీడిట్టుల చేసెను అనియెంచి పోయి విరాటరాజుతో సంగతి చెప్పిరి. ఏమి చేయుదునురా యని అతడనెను. అన్నపిండమును చితిలో పెట్టునపుడు దానిని సహా పెట్టి కాల్చవలయునని వారనిరి. విరాటుడు సమ్మతించెను. చరమవిమానమును అలంకరించి యుంచిరి. విమానమునకు టెంకాయలు కట్టియుండిరి. అవి భీముడు కొట్టిన దెబ్బలు వచ్చినిలిచినటులుండెను. చరమవిమాన స్తంభమునకు పాంచాలిని కట్టిరి. శ్మశానమునకు తీసికొని పోయిరి. నీవలననే యిటు లాయెను అని తిట్టుచు బెదరించుచు పోయిరి. స్వామియే గతియని పాంచాలి యుండెను చితినేర్పరచి పిండమును దానిపైనుంచి యీమెను సహా కూర్చుండబెట్టిరి. పాంచాలి కృష్ణాయనెను. హత్యచేసినవాడగుటచేత భీముడు యేమగునోయని యుండగా శబ్దము వినెను. హా యనుచు వచ్చెను. గాఢాంధకారముగ నుండెను. దివటీ చేతపట్టుకొని కృష్ణాయనుచు అతిత్వరితముగ వచ్చెను. ఈయన వచ్చుచుండగా గాలికొట్టెను. వారు దుఃఖసముద్రములో మునిగి యుండిరి. వారికి వంటవాడని తెలియలేదు. ఓరీ అన్నను పిండము చేసినవాడు గంధర్వుడు వచ్చెనని అందరు పరుగెత్తిరి. చెట్లుతీసినూటయేవురు ఉపకీచకులను చంపెను. పెద్దవానిజంపి వానితోడ తమ్ములను బంపెను. మిగిలియుండినవారు ఒకడే యిట్లున్నాడు అందరును వచ్చిననెట్లని పారిపోయిరి. భీముడు పాంచాలి కట్టువిప్పెను. ఆమె భర్తయొక్క పరాక్రమమును సాక్షాత్తుగ చూచెను. భీముని మెడలో చేయివేసికొని యీ బ్రహ్మ

సృష్టిలో నీతో సముడుండునా యనెను, బ్రహ్మసృష్టిలో నీవంటి పతివ్రత యుండునా యని భీముడు ఆమెను ఆలింగనము చేసికొనెను.

(48) దక్షిణ గోగ్రహణము.

భీముడు ప్రధానవీరులను చంపగా సామాన్యులు పారిపోయిరి. సుధేష్ణ పాంచాలిని చూచి మాలినీ అపుడే పొమ్మంటిని. నీశీలసంరక్షణ కాదంటిని నేనే చూచుకొనెద నంటివి. అటులే ఆయెను, నీకై నూటఆర్గురు చచ్చుటయా, ఇంత అయెను. ఇక నెవరును అటుల చేయ రనెదవా, అటులకాదు, నిత్యమును చచ్చుచుండువారిని చూచుచుండినను మనమును పోదు మనుకొందుమా, తప్పుచేసినవాడు శిక్షింపబడుచుండగా యితరునికి బుద్ధివచ్చుచున్నదా, శిక్షింపబడినవానికే బుద్ధివచ్చుచున్నదా, మరల నేరములు చేయుచుండలేదా, ఇక మాలినీవిషయమున ప్రవర్తింపరాదని తోచదు నీవు మిగుల అందకత్తెవు. బ్రహ్మ నీయందము కొంచెము తగ్గించియుండరాదా, నిన్ను చూచినవారికి వివేకము తగ్గును. మిగుల అందముగల స్త్రీలనుచూచు పురుషులమనసు వివేకమును విడిచి వారినికోరును. ఎట్టివారైనను మనసు రాజస తామస సుఖములను కోరునేగాని సాత్త్వికసుఖము కోరదు. భగవద్గీత 2 అధ్యా 60 శ్లో అటుల గొప్ప విద్వాంసునికి పెద్దరాజుకు అటులతోచును. అమ్మా నీవలన రాజ్యమే పోవును, నీవు యీయూరిలో నుండకుము. నీకు యెచట యిష్టమో అచటికి పొమ్మ అని సుధేష్ణ చెప్పెను. అజ్ఞాతవాసము స్వల్పదినములే యున్నది, ఎచటికి పోదును, అనితలచి పాంచాలి సుధేష్ణకు నమస్కరించి అమ్మా యిక పదుమూడుదినములు ఉంచుకొనుడనెను. పుట్టినవానికి చావునిశ్చయము బావమరది పోయెను అని విరాటరాజు భార్యను పిలిచి ఆమెను యిక ఉంచకుము. ఎవరికేమి యనర్థము వచ్చునో రాజ్యముపోవును కావున నమస్కరించి యిపుడే పొమ్మను మనెను. అమ్మా రాజుతో చెప్పి యిక పదమూడుదినములుఉండుటకు అనుజ్ఞ నీయు మనుడు. గంధర్వులకు ప్రతీముఅంతవరకు ఓర్చుకొనుడు. పదుమూడుదినములైన గంధర్వుల ప్రతీమగును. అని మాలిని అనెను. మంచిది. దాని మీద తప్పులేదు. పతివ్రత, వాడు వినలేదు, దైవము శిక్షించెను, ఇన్నిదినములు అన్నముపెట్టి కడపట విరసమా పదుమూడుదినములు ఉంచు మనవచ్చునని తోచుచున్నది, జాగ్రతగ కాపాడెదను అని సుధేష్ణ రాజుకు చెప్పిపంపెను. రాజు సమ్మతించెను. నీవు ఉండరాము. పొమ్మనిన నొకగంధర్వుడు వచ్చునేమొ వచ్చిన నెటులని భయపడి అమ్మా పదుమూడుదినములే కద, పిమ్మట గంధర్వులు పిలుతురా, పోయెదవా, నేను పొమ్మంటినని వారితో చెప్పకుము అనిచెప్పి సుధేష్ణ మిగుల జాగ్రత్తతో చూచుచుండెను. పదుమూడవదినము కాగనే భగవదనుగ్రహముద్వారా వనవాసము గడిచినటుల

అజ్ఞాతవాసము ముగిసెను. ముగిసెనని వీరికి తెలియును. దినము లెన్నుచుండిరి. ఇక నేమిచేయవలయును. మనము పాండవులని తెలియవలయునే. భృత్యులు భృత్యురాలని తలచియున్నాడే. ఇన్నిదినములు భుజించితిమి. మనము పాండవులనిచెప్పి యిన్నిదినములు కాపాడితిరనిచెప్పి అనుగ్రహించి పోవలయునే. అదియునుగాక యిక మరల వనమునకు పోనేల. ఊరికి పోవలయును. ఏయూరికి పోవచ్చును అని యేమియును తోచక స్వామిని స్మరించిరి. వనవాస అజ్ఞాతవాసము తీర్పరచినపుడు స్వామి ఉండలేదు. పాండవులు అనేకదుష్టులను సంహరింపవలసి యుండుటచేత కొంచెము మరిగియుండెను. పిమ్మట సత్యభామతోడ వనమునకు పోయెను. పాండవులకంటె నధికముగ దుఃఖించెను. కృష్ణా అపుడేల రాకుంటివి వనగా సాళ్వునితో పోరుచుంటి ననెను. పాండవులు యీసందర్భము నెరిగినవారగుటచేత కృష్ణా నీసంకల్పప్రకారము వనవాస అజ్ఞాతవాసము లాయెను. స్వరూపమును జూపక పోవుట యుక్తముకాదు. ఎటుల చూపుదును. పదుమూడు సంవత్సరము లాయెను. ఇక వచ్చి తగు కార్యములుచెప్పి మమ్ము ఇంద్రప్రస్థములో రాజ్యములో చేర్చుటకు కర్తవు అని ప్రార్థించిరి. వీరు పరస్పరము మాటలాడుచుండిరి. మారుపేరులుగాక అన్నా భీమాయని పిలుచుకొనుచుండిరి. స్వామీ నీవు భగవద్గీత 9 అధ్యా 22 శ్లోకమటుల యోగక్షేమ నిర్వాహకుడవు. సామ దాన భేద దండోపాయములను ఆయాసమయములలో చక్కగ చేయుటలో శక్తిగలవాడవు. యోగేశ్వరుడవు. (సర్వఉపాయములకు ఈశ్వరుడవు.) చేయుటకు చేయుంమటకు శక్తిగలవాడవు. భగవద్గీత 7 అధ్యా 7 శ్లో నీకు మించినవస్తువు లేదు. కావున నీవే చేయవలయును. స్వామీ నీవుగొప్పవాడని చెప్పుటకు మాకు తెలియునా. పెద్దలెరుగుదురు. మేము పుట్టినదిమొదలు నిన్నటివరకు అల్లాడుచునేకద యున్నాము. వేదాంతవిచారమునకు ప్రొద్దెక్కుచున్నది. నీవే పెద్దయని వేదవ్యాసాదులు చెప్పగా వినియున్నాము. నీతో చెప్పక చేసినందున నిటులాయెను అని ప్రార్థించిరి. సర్వహృదయనివాసి స్వామికి తెలిసెను. కాపాడెదనని అపుడే వారికి తెలుపుటకు లేదు. కార్యము చేయవలసియుండెను. కావున దుర్యోధనుని ప్రేరేపించెను.

పాండవులు వనవాసము ముగించి అజ్ఞాతవాసమును యేర్పరచుకొనగా వారును ఎన్నుకొనుచుండిరిగాన అజ్ఞాతవాసమని తెలిసెను. సమర్థులగు దూతలను పిలిచి వారు యీప్రపంచములో నెచట నుండినను వెదకి పట్టుడు. మరల పదుమూడుసంవత్సరములు పంపుదముఅని పంపిరి. భగవంతునియొక్క ధౌమ్యాచార్యులయొక్క తండ్రియొక్క (యమధర్మరాజుయొక్క) గ్రామదేవతయొక్క కటాక్షముచేత దుర్యోధనుని దూతలు పదుమూడుసంవత్సరములు కాగా పోయి చేరిరి. దుర్యోధనుడు కూర్చుండియుండెను. మహారాజా పాండవులు పదుమూడు సంవత్సరములు గడపి వత్తురు. వారు దృఢవ్రతులు. మేము యెంతశ్రమపడి వెదకినను దొరకలేదు అని దూతలుచెప్పిరి. మూఢుడగు దుర్యోధనుడు

ప్రాణములతో నున్నారాయనెను. అదియును తెలియలేదు. వనవాసములో అచట యిచట ఉన్నారని తెలియుచుండెను. ఇప్పుడు తెలియలేదు వారనిరి. ప్రాణములతో నుండిన మాతురని గుంటలో పడిపోయిరని దుర్యోధనుడు సభచేర్చెను.

భీష్మద్రోణులు కర్ణుడు దుశ్శాసన శకునులు సభలో నుండిరి. మీకేమి తోచుచున్నదని దుర్యోధనుడు భీష్మద్రోణుల నడిగెను. చెప్పిన కోపమువచ్చును. పాండవులను స్మరించిన మృత్యువు పోవును. వారికి మృత్యువా. ఏకై పోయిరనెదను. ఆదృష్టవంతులకు రొచ్చటికి పోయినను అదృష్టమే. వారికి అక్షయపాత్రము లభించెను. పుణ్యకథలు వినుచుందురు వైరివాడా అని భీష్ముడనెను. తాతచెప్పెనే. దుర్యోధనా పాండవులకు ఒకదురితమా. పాండవులు వారిలో జ్యేష్ఠుడైన ధర్మదేవత అపరావతారమైన ధర్మపుత్రుడు యెచట వాసము చేయునో అచటనుండువారికి మరణము లేదు. పాండవులను హింసింపవలయుననినవారికి విరా యితరులకు రాగమోహములు రోగములు నుండవు. అపమృత్యువు ఉండదు. మహాపాపులకు మృత్యువగును. దుష్టనిగ్రహము కావలెనా అని ద్రోణాచార్యులు అనిరి. బాగుగ విచారించితిరాయని దుర్యోధనుడడుగగా రాజ్యము రాజ్యమును అడవియడవియును ఊరూరును చూచితిమి. స్వల్పమైనను వారిసంగతి తెలియలేదని దూతలు చెప్పిరి. అటుల తిరిగితిరే విశేషములేమియు తెలియలేదా యని దుర్యోధనుడడుగగా తెలిసెను అంతలో సంతసింపకుడు. వారిసంగతి తెలియలేదు.

మత్స్యదేశములో విరాటరాజుయొక్క బావమరిది కీచకుడు చచ్చెను. ఏవురు గంధర్వులు ఒక స్త్రీకై వాని చంపిరి అని దూతలు చెప్పిరి. అన్నా సరి. ఏవురు గంధర్వులన పాండవులేను ఆడుదన ద్రౌపదియేను. చంపినది భీముడేను. అని దుశ్శాసనుడనెను. శస్త్రము లేదట. యుద్ధము లేదట. ధనుసు బాణము లేదట. అటుల చంపుటకు యీభీముని విరా యింకొకనికి బ్రహ్మసృష్టిలో అగునాయని దుర్యోధనుడనెను. అన్నా వింటిరా. నిన్నరాత్రి సర్వమును అస్థి మాంసము చేర్చి ముద్దచేసి మృత్యువుకు యిచ్చెను. ఇటుల పాదాది కేశపర్యంతము పొడిపొడిచేసి రక్తములో కలిపి పిండముచేసెను. ఇటుల చేయగలవాడు యిలోకమున ఉండడు. భీముడే చేయును. అజ్ఞాతవాసముగాన పేరు చెప్పుటకులేక మనభీముడే చంపెను. గంధర్వులను వ్యాజము. కీచకుని వానితమ్ములను చంపెను. నేను ప్రమాణముచేసెదనని దుశ్శాసనుడనెను. ఇక వెదకవలసిన పనిలేదు. సర్వాంగమూరుడు వానినొక్కే రాత్రి చంపెను. ఆడుదన ద్రౌపదియే అని దుర్యోధనుడు చచ్చెను. పాండవులు అయోగ్యులు. వారు యేయర్థారిలో కలహములేక ఉన్నారు. జరాసంధుని చంపిరి. వనవాసములో కిమ్మీరుని చంపిరి. బకాసురుని చంపిరి. అజ్ఞాతవాసములో నూరకుండిరా. అచట కీచకుని చంపిరి. ఎచటను ఊరకుండరు కత్తిరియులు ఏమిచేయవచ్చును. వారిని వెతకవలయును. ఇప్పుడే షట్చక్రవరల పరుగులాడు

సంవత్సరములు అడవికి పంపవలయును. ఇక నాలుగుదినములు శాసించిన పదుమూడు సంవత్సరములు పూర్తిఅగును అనెను. దుర్యోధన దుశ్శాసన కర్ణ శకునులు త్వరపడు చుండిరి. వలదు. కడవరకును విరోధమా. నూటఅర్గురిని చంపినవాడు భీము డనుచున్నారే. బ్రహ్మసృష్టిలో వానివినా కాదనుచున్నారే. వాడు వచ్చి మిమ్ము చంపడా వలదు అని భీష్మద్రోణులనిరి. వీనికి ఆమాటలు చెవికి యెక్కలేదు. భగవత్ప్రేరణ భగవద్గీత 8 అధ్యా 8 శ్లో అటుల వానిసంకల్పమని జ్ఞానులగు భీష్మద్రోణులు తలచిరి. వాని యన్నము తినినందున చెప్పవలయునని చెప్పిరి. దుర్యోధనా నీవు చెప్పినది నిజము. వాడు భీముడే అని నీవు నవ్వుకొనుచుండిరి.

దుర్యోధనుని స్నేహితుడును త్రిగర్త దేశాధిపతియును అగు సుశర్మను దుర్యోధనుడు పిలిచి నీవు చతురంగబలములతోడ విరాటుని రాజ్యమునకు పొమ్ము. యుద్ధము వలదు. ఆలస్యమగును. దినములు గడచును. వారిని కనుగొనవలయును. పెద్దపోరు వలదు. దక్షిణపుకోటవాకిలిని పట్టి అచట ఆవులను కట్టుకొనుము. ఇన్నిదినములు అన్నము తినిన వారు ఊరకుందురా. వారితోడ యుద్ధమునకు వత్తురు. వారు బాణము వేయునప్పుడే మనవారని తెలియును అనిచెప్పెను. భీష్మాదులు అంతసామర్థ్య లనుకొనిరి. సుశర్మ అఖండభూమండల చక్రవర్తిచేత ఆజ్ఞాపింపబడి చతురంగబలములతోడ పోయి ఆయూరు చేరెను. మంచికార్యమునకై పోవువారు తెల్లవారి పోదురు. దొంగ రాత్రి వేళ చీకటిలో పోవును. సుశర్మ ఆయూరు చేరగనే సూర్యాస్తమయ మాయెను. గంధర్వమనగా గుర్రమని యర్థము. సుశర్మయొక్క సైనికులు యీగంధర్వమును తెమ్ము ఆగంధర్వమును తెమ్మ అని చెప్పుకొనునపుడు గంధర్వశబ్దముచే చెప్పబడునది గుర్రమని భావింపక (కీచకునిచంపిన) గంధర్వులని గంధర్వుని తేవలెను తేవలెననుచు పరుగెత్తిరి. రథము రత్నము మొదలగు శబ్దములలోనుండు 'ర' అక్షరము విని మారీచుడు రాముడని భయపడెను. వీరును అట్లులే భయపడిరి. సుశర్మ దక్షిణపు కోటవాకిట తన సైన్యమును నిలిపి గోధనము నపహరించెను. వేయిగోవులను తరుమగా అవి అరచుచు పరుగెత్తినవి. ఆశబ్దమును సైన్యముల శబ్దమును చేరెను. దూళి రేగెను. శంఖ భేరీవాద్యములు చేయుచు పోయిరి. గొల్లవారు మహారాజుతో చెప్పిరి. రాజు ఆజ్ఞాపించగా చతురంగ సైన్యములును బయలుదేరెను. పాండవులు దినములెన్ని అజ్ఞాతవాసమాయెనని ధర్మరాజు నడిగిరి. ఓరీ ' యిక భయము లేదు. మనయొక్క యజమానుడు అన్నముపెట్టిన ప్రభువు పోవుచున్నాడు మనము నలుగురమును మనఃపూర్వకముగ పోవలయును అని ధర్మరాజు అనెను. అర్జునుడు పేడియగుటచేత రాలేదు. నేను సవ్యాపినై యుండినను గోంతెత్తు యుద్ధముచేయుటకు నేర్చితిని. కథలు చెప్పుట పాగటము లాడుటవలె యుద్ధము వంతెనము తెలియును. వంటవాడు కీచకుని చంపలేదా. దామగ్రంథికి గుర్రముల విద్య మున సామర్థ్యమున్న దితంత్రీపాలుడు వచ్చినవానిగొంతు వినివరియుడి ఆవులు వచ్చును

వానికి ఆవుల హృదయము తెలియును కావున మేమును తమతోడ వచ్చెదమని ధర్మ రాజు చెప్పగా విరాటుడు మంచిదనెను. ఇంద్రుని ఐరావతమునకు నాలుగు దంతములు. ఐరావతమువలె రాజు పోగా దంతములవలె పాండవులు ముందు పోయిరి. వీరు నలుగు రును వచ్చుటచేత రాజునకు ధైర్యము వచ్చె. ఓరీ వచ్చిన దేవరరా నిలిచి యుద్ధముచేసి తీసికొని పోవచ్చునని కొనిమ్మని అనుజ్ఞనిచ్చెను. భీముడు సింహధ్వని చేసెను. కవి యిట్లనెను. ఓరీ యని భీముడనగా అతనిగర్జనము యీసంవత్సరములో యిట్టింత యాహారము నైకొనెనని తెలుపుచుండెను. ఆయన తాను తినినది బయటపడరాదని యుండెను. అది బయటపడెను. వలలుని సింహధ్వనిచేత శత్రులమనసుకదా వడకవలెయును. దశదిశలు గడగడ లాడెను. వీరు సామాన్యుడు కాడనిరి. యుద్ధము లో సింహనాదము శంఖధ్వని యగుచుండును. అనేక వాద్యములు పరస్పర బాణప్రయోగ ము వీరవాదము జరుగును. ఇట్టుల సైన్యములను విరాటుడును సుశర్మయు యుద్ధము నారంభించిరి. సుశర్మ త్వరితముగ వచ్చి విరాటుని చేయిపట్టి క్రిందద్రోసి అశ్లేత్రా టితో కట్టెను. ధర్మపుత్రుడు చూచెను. అన్నము పెట్టి కాపాడిన ప్రభువురా. వాలా ఆకట్టు విప్పుమనుమురా అనెను. వాడు శత్రువులలో చేరులోపల చేయుమురాయనెను. అన్నా యిదిగో యని భీముడనగా వాడు విని పోయి రథములో గూర్చుండెను. విరా టుని విడిచి పోయెను. వీరు పోయి కట్టువిప్పి వదలించవలయును. ఎప్పటనో చూచు చుండ వాడటులచేసెను అనిరి. మీరేమి చేయుదురు. పూర్వకర్మము. ఇపుడైనను విడిచి పెట్టితిరే యని రాజనెను. దేహమును తుడిచిరి. భీమా మనము నలుగురముండగా వాడటుల చేసెను. వాని కేమిధైర్యము. వాడు వచ్చి యీడ్చి కట్టెనే. మన యజమా నుని నెటుల కట్టెనో అటుల చేయుమని ధర్మరాజు భ్రూసంజ్ఞ చేసెను. ఇటుల అటుల చేయుమని చెప్పిన సామర్థ్యము కాదు. కడగంటచూచి సంజ్ఞచేసెను. భీముడు సుశర్మసైన్యములను బాగుగ కొట్టెను. మహానుభావుడా వారిని కట్టితివే చేతికిచేయిగ ఫలము ఇపుడు చూడుమని కట్టెను. సుశర్మ విరాటునికి యిచ్చిన దశను ధర్మరాజు ఆజ్ఞచేత భీముడు సుశర్మకిచ్చెను. సుశర్మకు భయముండెను. వీరికేమి భయము. సుశర్మ ను క్రిందద్రోసి తన్నెను. పాదాది కేశపర్యంతము మన్నుగ నుండెను. వాని కట్టి రథ ములో గూర్చుండబెట్టెను. రాజగుటచేత నేమియుచేయరాదు. విరాటునిముందు తీసి కొనిపోగోరెను. రథములో గూర్చుండబెట్టి అందరును చూడుడనెను. గొంతుపట్టుకొని మొత్తెను. సుశర్మ భీమసేనుని వశమాయెను. భీముడు జాగ్రతగ పట్టి మొత్తెను. కొంచె ము అధికమయుండిన వాడు చచ్చును. వానితెచ్చి ధర్మరాజునకును విరాటునకును చూపి చూడుడు, చూడుడనెను. అన్నా చూడుడనగా ధర్మరాజునకు సహించలేదు. యుద్ధము చేసిన చేయవచ్చును. కట్టుమనగా పోయి మన్నుచేసి రథములో గూర్చుండబెట్టి అంద రికిని జూపుచున్నాడు. అధికప్రసంగి యని ధర్మరాజు అనుకొని ఓరీ అదాసుడు.

ద్రోంగలించవచ్చును. అధముడా. విడువుము అనెను. సుశర్మకు దుఃఖము.- అయ్యో కట్టుటకై దుఃఖింతువా. అధము డనినందునకా. మన్న అగుటకా. నొప్పిగనుండుటకో దేనికి దుఃఖింతును. చాలును. దుర్యోధనుని స్నేహమునకు ఫలము లేదని తలచితిని. ఫలించెనని అనుకొనెను. ఓరీ విడిచెదను. అటులే పరుగెత్తి పోయిన మరల పట్టుకొను రాజాకును స్వామికిని నమస్కరించి పొమ్మని భీముడనెను. వాడు నమస్కరించి నేను ఓడిపోతిని అని మన్నింపు వేడెను. పొమ్మనెను. ధర్మపుత్రుడు పరమదయాళు గాన వీడు తప్పెను. లేనివాడు కారాగృహమున వేయుదురు. వాడు కాపాడబడెను. వాడు సైన్యములను పిలుచుకొని ఊరికి పోయెను. అర్ధసైన్యము మిగిలియుండెను. అర్ధరాత్రియును మిగిలియుండెను. సుశర్మ అర్ధసైన్యములతో ఊరు చేరెను. నేను మిమ్ము కాపాడినందునకు ఋణము తీరెనని విరాటుడనగా యికను చాలదని వారనిరి. వారు పరుగెత్తిపోయిరి. వీరికి భయమేమి. చంద్రికలో అచ్చటచట శ్రమపరిహారము చేసికొనుచు మెల్లగ పోయిరి. సుశర్మసేనాపతులు పోగా ఏమిసంగతియని దుర్యోధను డడిగెను. సుశర్మ తన మెడచూపెను. మంచికాలము. ఎవరు యిటుల చేసిరని దుర్యోధను డడిగెను. ఒక సన్యాసితో చేరి నలుగురున్నారు. ఐదవవాడు కానకున్నాడు. అడుదియును లేదు. వారు చేసినది చూడగా మనవారుగనే తోచుచున్నారు. రాత్రివేళ. దాసినోడ దెబ్బలు. రూపము మార్చియున్నారు. తెలియలేదు. మీరు ఉత్తరముగ పొందు మరియొకడున్నాడు. వాడు వచ్చును. వీరు పోవుటకులోపలనే పొండని సుశర్మ చెప్పెను. దుర్యోధనాదులు పోదమనిరి. భీష్మద్రోణులను కర్ణ దుశ్శాసన శకునులను పిలుచుకొని దుర్యోధనుడు సూర్యోదయములోపల ఉత్తరపుకోటవాకిట వచ్చి చేరెను. సూర్యోదయదర్శనము సైన్యదర్శనము ఒకటిగ అయెను. పాండవులు భగవదనుగ్రహముచేత బాగుగ నున్నారు. వారిని చూతమని భీష్మద్రోణులు వచ్చిరి. అర్జునుడు ధనంజయుడు సవ్యసాచియొక్క సంబంధముండిన యుద్ధము పెరుగును. న్యాయప్రకారముగను నాగరీకమును యుద్ధము చేయును.

---

(49) ఉత్తర గోగ్రహణము.

దుర్యోధనుడు దక్షిణగోగ్రహణములో తమసైన్యములకు కలిగిన అపజయమును [illegible]ని. ఉత్తరపుప్రక్కనుండు గోసమూహమును అపహరించుటకై సైన్యములతోడ [illegible] వచ్చిచేరెను. దుర్యోధన దుశ్శాసన కర్ణ శకునులు ఒకలక్ష గోవులను విప్పిరి. గోవులు పరుగెత్తుచుండెను. పార్శ్వవాయువు స్వభావమేమనగా ఒకప్రక్క వ్యాధిని వైద్యుడు కుదుర్చగా రెండవప్రక్క ప్రారంభమగును. అటుల విరాటుని పురమునకు ఒకప్రక్కను [illegible] వార్త వచ్చెను. భీముడను వైద్యుడు మాన్పగా రెండవప్రక్క[illegible]

వచ్చెను. దుర్యోధనాదులు ఉత్తరముగ వచ్చిరి. విరాటుని పుత్రుఁడగు ఉత్తరుని (భూమింజయుని) గవాధ్యక్షుఁడు సమీపించి మహారాజా దుర్యోధనాదులు వచ్చి మునుఁదొక హారి గోవులను విప్పగా తండ్రి పోయిరి. మగల వారువచ్చిరి. ఆత్మావై పుత్రనామాసి యనే యనుచుండుటచేత నారికి బదులుగ మీరురండి. ఒకటిరెండు గోవులా. లక్షగోవుల నపహరించిరని వాఁడెను. ఉండనిమ్ము. తండ్రిరానిమ్ము అని ఉత్తరుఁడనగా రెన్నిదినములు పెద్ద కష్టమని యుండవచ్చును ఏయుద్ధము వచ్చినను తండ్రియేకద పోదురు. మీపేరు ప్రఖ్యాతిజెందుటకు లేకున్నది. స్త్రీలకు వీరపత్ని అనగా వీరుని భార్య అనియు వీరమాత యనియు పేరులున్నవి. మీతల్లికి వీరపత్నియను పేరున్నది. వీరమాతయను పేరుసహా రావలదా. రథము వచ్చెను. ధనుసునెత్తికొని శత్రులను జయించుటకు బయలుదేరుము అని వాఁడు తెలిపెను. ఉత్తరుఁడుచెల్లెలు మొదలగువారుండఁగా అంతఃపురములో నుండెను. అచట పాంచాలి యుండెను. తండ్రిలేనిసమయములో యుద్ధమునకు రమ్మనుచున్నాడే సరియైన సారథిలేడే. సారథి యుండినయెడల ఆరవ పాండవుఁడు బయలుదేరె ననునటుల యుద్ధము చేయుదును అశ్వహృదయము తెలిసిన సారథి యుండినయెడల వీఁడే అర్జునుఁడని తోఁచునటుల చేయుదును. మనకు అర్జునునిగూర్చియేకద భయము. వీఁడు అయర్జునుఁడేమో అని శత్రువులకు తోఁచునటుల చేయుదును అని ఉత్తరుఁడనగా, రథము సిద్ధమైయున్నది. తగువాని చూచుకొని బయలుదేరుడనెను. పాంచాలి తలదువ్వుచుండెను. అచటనే అర్జునుఁడు ఉండెనుకదా. ఉత్తరునికి చెప్పుమని సైగచేసెను. ఈబృహన్నల బాగుగ సారథ్యము చేయునని ఆమె చెప్పెను. ఏకటుల తెలియునని వాఁడడుగగా అర్జునునికి సారథ్యము చేయుచుండెను. నేను పాంచాలికి తలదువ్వుచు చూచితినని ఆమె చెప్పెను. ఆమె అటుల సంబంధము నేర్పరచెను. ఉత్తరుఁడు తనచెలియలగు ఉత్తరను జూచి అమ్మా నీవు చెప్పిన బృహన్నల సారథ్యము చేయునసెను. బృహన్నల యిటులన్నాఁడు. వచ్చునో రాడో. తగిన వస్త్రములిచ్చి రమ్మనిన వచ్చునని పాంచాలి చెప్పెను. ఉత్తరా ఊరక తాళము త్రొక్కువానిని తోడుకొనిపోయెదను. సారథ్యము చేయునటులనే పిలువుమని ఉత్తరుఁడనగా తోడనే ఉత్తర పోయి పిలుచుకొని వచ్చెను. బృహన్నలా నీకు సారథ్యము చేయుటకు తెలియునటనే. ఇది సమయము. ఇదిచెప్పిన నెప్పుడని ఉత్తరుఁడనెను. నావలన నగునా యని బృహన్నల అనెను. ఇదివేషము. ఎటులైనను బయలుదేరవలయునని ఉత్తరుఁడు కవచము నిచ్చెను. తెలియనివాని యటుల లంపటనని బృహన్నల యొకటనో వేసికొనెను. అర్జునుఁడు వస్త్రములు ధరించి పాంచాలిని జూచెను. ఆమెయును నతనిచూచి నేఁడు యేర్పడిన యుద్ధము నపుంసకత్వమును పోఁగొట్టునని తలచెను. ఒకనికి నపుంసకత్వము వచ్చి పోవలయుననిన శ్యామాకమను ధాన్యముచేత సోమకదేవతకు యాగముచేసినయెడల నపుంసకత్వము పోవునని తైత్తిరీయవేద వాక్యము. ఈదినము వాభర్తయగు అర్జునుని నపుంసకత్వము

పోవలయునే. అందుకు భీష్మద్రోణులతో నేర్పను యుద్ధమే యోగము. నేడు పరమ పురుషుడై వచ్చును అని పాంచాలి అనుకొనెను. అర్జునుడు పోయెను. బృహన్నలను సారథిస్థానములో నుంచుకొని చిన్నయజమానుడు బయలుదేరెను. అన్నా ఒకసంగతి. పాంచాలి వస్త్రాపహరకాలమున అనేక వస్త్రములు వచ్చెనటనే. వారు దాచి లోపల ఉంచియుందురు. ఇపుడు కట్టుకొని వచ్చియుందురు. ఎటులైనను పరిపరచి ఆవస్త్రములను తేవలయును. అన్నా నీవు వారిని క్రిందత్రోసి బృహన్నలను విప్పుకొని తెమ్మనుము అని ఉత్తర చెప్పెను. ఏమిరా తెచ్చెదవాయని ఉత్తరుడనగా ఆహా భీష్మద్రోణులను త్రోసి ప్రజ్ఞలేకచేసినయెడల తెచ్చెదనని బృహన్నల చెప్పెను. బృహన్నలా క్రిందత్రోసెదను. నీవు అన్నివస్త్రములను మరువక తెచ్చెదవాయని ఉత్తరుడనెను. ఈవస్త్రములను సేయపనిలేదు. అనేకవస్త్రము లేర్పడెను. ఇటుల స్వామి ఉపకరణములులేక పాంచాలియొక్క తొడలో నేసెను. అవ్యాపారము మనలను కాపాడనివ్వనిరి. అన్నా అట్టి వస్త్రములను బొమ్మలకు కట్టుటకు తెమ్మని ఉత్తర అనెను. రథము పోవుచుండెను. బృహన్నలా యుద్ధమనిన నేమిచేయవలయును. అర్జునునికి సారథ్యముచేసితివే చెప్పుమని ఉత్తరుడడిగెను. అయాయిండ్ల వాకిట యుద్ధముచేయునటుల వ్రాసియుండిన చిత్రములను బృహన్నల చూపించెను. పిమ్మట సముద్రమువలెనుండిన సైన్యముయొద్ద నిలిపెను. అజ్ఞాతవాసము ముగియవచ్చుచున్నదే. ఉండినటులుండి యుద్ధమెటుల చేయవచ్చును. కృష్ణుని రప్పించి అడుగవలయును అనియుండగా స్వామి యనుగ్రహముచేత యుద్ధమేర్పరచెను. వానిసంకల్ప మెట్టిదో యనితలచుచు ఉత్తరుని పిలుచుకొని బృహన్నలయను అర్జునుడు పోయి సైన్యములకెదుట రథమును నిలిపి వానికి చూపెను. వానికి రోమాంచము భయము కలిగెను. బృహన్నలా భయముగ నున్నదనెను. బాగుగ చూడుముని అర్జునుడనగా వాడు కన్నుమూసికొనెను. బృహన్నలా ఊరక యింటికి పోదము. నన్ను యింటికి పిలుచుకొని పోయిన పొమ్ము. లేక నీవు రానిపక్షమున నాకు అనుజ్ఞనీయుము. రథమునుండి దుమికి ఊరికిపోయి చేరెదను అని ఉత్తరుడనెను. అటు లనకుమని అర్జునుడు అనుటకు లోపలనే వాడు దిగి ధనుసును మానమును విడిచి పరుగెత్తెను. వికారములు ఏమియేమి చేయవలయునో అన్నియుచేసెను. వసంతాది ఆరుఋతువులలో కలుగు వికారములన్నియు వీనికి కలిగెను. వసంతఋతువులో (కురవము) గోరింటపూలు మొలచును. ఉత్తరునికి (కురవమ్ము) కుత్సితమైనకంఠధ్వని కలిగెను. గ్రీష్మఋతువులో తాపముచేత జలము నదులలో ఎండిపోవును. వీనికి అంతస్తాపమైనోరెండెను. వర్షఋతువులో వర్షము కురియును. వీనికి కన్నీరుకారెను. శరదృతువులో ధార్తరాష్ట్రములు (పక్షులు) కూయును. ఒకడు వచ్చి పోవుచున్నాడని వీనిగూర్చి ధార్తరాష్ట్రులు (దుర్యోధనాదులు) హాస్యముచేసిరి. హేమంతఋతువులో జనులు ధనంజయుని (అగ్నిని) ఆశ్రయింతురు. ఉత్తరుడు ధనంజయుని (అర్జునుని) నాశ్రయించెను. శిశిర

ఋతువులో వడకు గలుగును, దీనికిని వడకు కలిగెను. జనులకు ఒక్కొక్కఋతువులో నొక్కొక వికారము కలుగును. దీనికి అన్ని వికారములును ఒకేసారి కలిగెను. ఇంత భయపడినందున క్రిందనుమికి పరుగెత్తెను. అర్జునుడు సారథికదా, దిగి చేతిపగ్గమును రథమునకు కట్టి పరుగెత్తిపోయి బహుదూరముపోయిన ఉత్తరుని జుట్టులో చేయి వేసెను. వాడు ప్రార్థించెను. కవి యిటులనెరి. పరుగెత్తివచ్చి జుట్టుపట్టుకొనిన అర్జునునిచూచి ఉత్తరుడు మిగుల హీనకంఠస్వరముతో చెప్పెను. ప్రాతచిత్రములో అర్థవర్ణము (రంగు) పోయియుండును. అటుల అర్థవర్ణము (అక్షరము) పోయి చెప్పెను. ఉత్తరుడు— బృహన్నలా నీకు నామీద యేమికోపము, ఇంట నిన్నెవ్వరైనను ఆడమాడించిరా, కానిమ్ము వీని పిలుచుకొనిపోయి యిటులచేయుదమని తలచియుంటివా. నీకు నమస్కారము, రథము త్రిప్పుము. అర్జునుడు— ఏమీ రథము త్రిప్పవలయునా, ఉ— ఇదివరకు తండ్రిసంపాదించినది చాలును, అ— ఆవులు దూడలతోడ పోవుచున్నవే, గొల్లవాడకు నిప్పుపెట్టిరే, ఉ— పోనిమ్ము, అ— గొల్లవారిని కొట్టుచున్నారే, ఉ— కొట్టనిమ్ము, నీవుఉండు విధముజూడ విడువననితోచుచున్నది, అన్నిటిని మించినది నా ప్రాణము, దానిని విడిచి యితరములను గణనింపుమనెదవే, నాకు మాతల్లిని చూడవలయుననియున్నది, నాకు నాతల్లిముఖము ఇష్టము, అచ్చట నన్ను విడువుము. బృహన్నలా జీతము పుచ్చుకొనెదవే నన్ను నాతల్లియొద్ద విడువుము, ధనాగారములోనుండు ధనమును నీకు విశేషముగ నీయుమనెదను. మహాప్రళయకాలములో నాలుగుసముద్రములు బయలుదేరి హోయని వచ్చినటులున్నదే. అ— ఓరీ! యుద్ధమున నేమన చిత్రములను చూపితిని. ఉ— గుఱ్ఱములు యేనుగులు చిత్రముగా దుండునటులుండిన పరుగెత్తను. అచ్చటి గుఱ్ఱములు సకిలించవు ఏనుగులు గర్జించవు, సైన్యములు కదులవు, అటులుండిన యుద్ధముచేయుదును. అ— ఏమిరా విరాటమహారాజు గర్భమున నెటులపుట్టితివి, చిన్నవాడవు, పరుగెత్తుచున్నావు, అతడు ముసలివాడు, వృద్ధపులి, యుద్ధమునకు పోవుచున్నాడు, నీవు సైన్యముమీద పడక పరుగెత్తుచున్నావు, ఉ— మీరు దూషింపుడు, కొట్టినను సహించెదను. అ— సారథి భయపడిన రథి ధైర్యముచెప్పవలయును. మత్స్యకేకయరాజులకు యింతకంటెను అగౌరవమేమి. ఉ— బృహన్నలా నీవు కొట్టుము కొట్టుము. పడెదను. నన్ను మాత్రము విడువుము. అ— ఓరీ కీర్తియో అపకీర్తియో నీయది. నాకేమి. అక్షేపణలేదు. ఉత్తర వస్త్రములను తెమ్మనెనే. బృహన్నలా : తెచ్చితివా యనిన నేనేమి చెప్పుదును. నాయజమానునియొద్ద ఆశతో నడిగిన నెటులుతెత్తు నుండవలెనమ్మా. ఆమెతోడిబాలికలు మీయన్న తెచ్చెనాయనిన నేనుచెప్పుదును. నీచెల్లెలికి చెప్పవత్తును. ఆమె వారికెటులచెప్పును. నీవు మానములేనివాడవు. అది మాని. అటులచెప్పుచు ప్రాణము విడుచును. మహామానియైన ఉత్తర 'నారకేమి' యనుత్తరము చెప్పనేరా ఉత్తరా, (అని అనేక ధర్మశాస్త్రములు నీతి, శాస్త్రములు చెప్పి, నీకు పౌరుషములేదు,

నిచెలియలు చాలుక లాగుకొనును. నీతండ్రివినిన నేమిచేయునో అని బిట్టాపట్టుకొని ధైర్యము కలుగవలయునని చెప్పెను. వానికి ధైర్యము కలుగలేదు,) ఓరీ రథముగా కూర్చుండుము. ఉ- ఏల ఊరికి పిలుచుకొని పోయెదవా, అ- పోయెదను, ఓరీ నీవు లేకున్నను నేను యుద్ధముచేయుదును, నీకు కీర్తి రావలదా రమ్ము. (అని అర్జునుడు రథమును శ్మశానమునకు తోలుకొని పోయెను.) ఉ- బృహన్నలా ఏల యిచటికి తెచ్చితివి, అ- మాటలాడకుము. (పాండవులు తమ ఆయుధములతో వచ్చిన గుఱ్ఱపు దురని చెట్టును కట్టిరి. ఇపుడు వాని తెచ్చుటకై పోయెను. అజ్ఞాతవాసమును అర్జునుడు యెన్నుకొని నపుంసకత్వమును విడిచెను. ఎందుకనగా పెండ్లాడుటకు. ఎవరిననగా జయలక్ష్మిని. అర్జునుడిటుల యేడ్చుచుండు ఉత్తరుని రథములో కూర్చుండబెట్టుకొని గాండీవధనుసును యెత్తుకొనుటకై శ్మశానమునకుపోయి వృక్షముక్రింద రథమును నిలిపి ఓరీ రథమునుండి దిగుము చెట్టెక్కుము అనెను. వాడు యెక్కను మాటవిప్పుము. పళపళమనుచుండు ఒక ధనుస్సున్నది చూడుము. దాని నెత్తుము అనెను. వాడు యెత్తెను. ఎవరిదియో యనుకొనెను. అడుగుటకు దిగులు. ఇదంతయును యెవరిదని తిన్నగ అడిగెను.) అ- పాండవులని వినియున్నావా. ఉ- వినియున్నాను. అ- ఇవి వారివి. ఉ- వారేవురే. అ- వారివేను. ఉ- బృహన్నలా నీవేల యెత్తుమనుచున్నావు. అ- వారిచ్చటనున్నారు. ఉ- ఎచట నున్నారు. వారి ఆయుధములు ప్రకాశించుచున్నవే. అ- ఇచటనే యున్నారు.(అని యిటుల మాటలాడుచుండి రథముదిగి హే దేవతలారా మీయనుగ్రహముచేత అజ్ఞాతవాసము ముగిసెను. నాకవచము వేసికొనెదను. ధనుసు నెత్తుకొనెదను అని వేసికొనెను.) ఉ- మీరెవరు. అ- గాండీవమని వింటివా. అది అర్జునునిది. ఇది గాండీవము. నేను అర్జునుడను. మాటకట్టుము. చెట్టెక్కుము కట్టుము. (ఉత్తరుడు అటులచేసెను.) అ- నేను అర్జునుడను. నాకు సారథ్యము చేయుము. ఉ- నాకు సారథ్యము చేయుటకు తెలియదే. అ- ఓరీ కూర్చుండుము. నేనే సారథ్యము చేసికొనెదను. అని శమీవృక్షమునకు ప్రదక్షిణముచేసి పోయి చేరిరి. ముందు నపుంసకుడు సారథిగను ఒక భయపడువాడు రథిగను ఉండెను.ఇపుడది మారెనని తలచిరి. ఓరీ అర్జునుడుగ నున్నాడనుకొనిరి. భీష్మద్రోణులు మనశిష్యుడని చూచిరి. అర్జునునికి యుద్ధభయము అజ్ఞాతవాసభయము లేదు. అజ్ఞాతవాసము ముగిసెనని ధైర్యముగ నుండెను. ఓరీ భయపడనేల. బృహన్నలయని తలచి భయపడితివి. ఇపుడేల భయమురా అనెను సైన్యములకుమధ్య నిలిచెను. సముద్రమధ్య జలమును పానముచేయుటకై బడబాగ్ని నిలుచునటుల సైన్యములకుమధ్య నిలిచెను. నీకు అర్జునుడు ఫల్గునుడు పార్థుడు కిరీటి శ్వేతవాహనుడు భీభత్సుడు విజయుడు కృష్ణుడు సవ్యసాచి ధనంజయుడు అని పది పేరులు. నాకిసైన్యము లక్ష్యములేదనెను. ఇటుల వచ్చిన అర్జునునిచూచి నీవు ఒకడవు [illegible] నెటుల యుద్ధముచేయుదువు. నాకు సర్వశస్త్రాస్త్రపారంగతులు అని

ఉత్తరుడడిగెను. అర్జునుడే నన్ను ఘోషయాత్రలో గంధర్వులతో యుద్ధమొనర్చినపుడు అక్కడ కాపాడెను. పాతాళ గృహవాసులను కుమారుడు కిరీటి యుద్ధమొనర్చితినే. ద్రౌపదీ వివాహములో ద్రౌపది వానిమెడలో హారము వేయగా వీరందరును అసూయచేత రాలేదా. అపుడెవరు సహాయము. అసహాయ శూరుడను. భయపడకుమని చెప్పి దేవదత్తమను శంఖము నెత్తి ఊదగా పర్వతములును వృక్షములును గడగడమనెను. ఉత్తరుడు భయపడగా అర్జునుడు ఓదార్చెను. రథచక్రధ్వనిని శంఖశబ్దమును గాండీవటంకార శబ్దముచేత శబ్దము కలుగగా అర్జునుడు భయపడవద్దనెను. బహుదినములుగ యుద్ధము లేకుండినందున అర్జునుడు చేతులు రాచెను. బాణము వేయుపోవునపుడు ధనుస్సు చూచి ధనుసా నీకు మంచి భోజనము లభించబోవుచున్నది అనెను. అర్జునుని గాండీవము యొక్క ప్రభావము [illegible] తెలిసిన పరమశివునికే తెలియును. అట్టి ధనుసుతో బాణములను ప్రయోగించి పుంఖానుపుంఖముగ వేయనారంభించెను. మొదట నేమిచేసెననగా భీష్మద్రోణులమీద భక్తిగలవాడగుటచేత వచ్చిన పిమ్మట యుద్ధము చేయకుండరాదని రెండు బాణములను ధనుసులోనుంచి భీష్మాచార్యుల పాదములలోను ద్రోణాచార్యుల పాదములలోను వేసెను. అవి వారి రెండు పాదములను తాకి పోయెను. ద్రోణాచార్యా మన అర్జునుడే వనవాసము ముగించి ప్రకాశించుచున్నాడని భీష్మాచార్యుడనెను. రాత్రికాలములో జగత్తంతయును వ్యాపించియుండిన అంధకారమును యిచటుల పోవునని యుండగా సూర్యుడు వచ్చినపుడే అనాయాసముగ తొలగిపోవు తెలియజేసి ప్రకాశించును. అట్లు అర్జునుడు ప్రకాశించుచున్నాడనుకొనిరి. బాణమును యెత్తుట సంధించుట వేయుట అను మూడుకార్యములలో యెత్తుటదిమాత్రము తెలియుచుండెను. సంధించుట వేయుట తెలియలేదు. ఆ రెండుక్రియలకు ఆశ్చర్యమోక్షము వచ్చెను. దుర్యోధనుడు యేనుగులను విడిచెను. భీష్మద్రోణులకు అర్జునుని నిస్సహాయుడు [illegible] సంశయము. వేయియేనుగులు తొండము లెత్తుకొని గర్జనము చేయుచు అర్జునునిదారికి వచ్చెను. బాణము వేయగా యెత్తియుండిన తొండములను నరికెను. శత్రువులను జయించుటకు ముందు తొండముల నేల నరకెననగా [illegible] వేసినట్టు వారు పంతుకొందురు. అపుడు దిగ్భ్రమగ నుండుటకై అట్టులచేసెను. ఏనుగులు అట్లు [illegible] పోయెను. నేను వచ్చినవాడను శూరుడను. నా చేతనున్నది గాండీవము. వచ్చినవారు ఎవరు? ఏనుగులనా త్రిప్పుచున్నారు. కర్ణుడెవడు. [illegible] మమ్ము అవమానించిన వాడెవడు అర్జునుడనగా వాడు పరుగెత్తెను. వాని తరిమి రాజని గొడుగుపట్టగా నిలబడియున్నాడే అయ్యో దుర్యోధనునికి గొడుగేమని బాణమును వేయగా దాని చింపివేసెను. ద్రోణుని ధ్వజము [illegible] నిలిచియుండెను. ద్రోణుడు యెంతవరకు ధ్వజమును [illegible]. తనకు సరియైనవాడు లేకుండెనే కదా. తనకు మీద [illegible]

నమ్ముచున్నా అనెను. నారదుడు గురుడు. ప్రహ్లాదుడు శిష్యుడు. గర్భములో నుండగనే నారదుడు ప్రహ్లాదునికి ఉపదేశించెను. శిష్యుడేర్పడగనే ప్రహ్లాదనారదయని నారదుడు వెనుకవాడాయెను. కనుక నాముందర నీకుధ్వజమాయని అర్జును డనెను. బ్రహ్మశిరస్సుయొక్క ఉపసంహారము తెలియను నీవేమని అశ్వత్థామనుగూర్చి అనెను. తాతాయనిగర్జించగా భీష్ముడు మూర్ఛనొందెను కర్ణ దుర్యోధన భీష్మ ద్రోణ అశ్వత్థామ శకునులను పరుగెత్తునటుల చేసెను. సకల సైన్యములకు ముఖము వాడెను. ఈ ఉత్తరగోగ్రహణ కథకు మహాభారత నిగ్రహమనిపేరు.

---

(50) ఉత్తరా కల్యాణము.

అర్జునుడు · అర్గురు కూరు లేచట యని అట్టహాసముచేయుచు యుద్ధముచేయ నారంభించి అర్గురిని జయించెను. కర్ణుడు దెబ్బలుతిని పరుగెత్తుచుండెను. ప్రమాదమాడి మోసముచేసినవాడు పరుగెత్తుచుండెను. దుర్యోధనునికి యేకచక్రాధిపత్యమేల. గొడుగుతీసివేయుము. మేము వనములోనుండ వీనికి గొడుగాయని అర్జునుడు కొట్టెను. గురువుకు ధ్వజమేలయని కొట్టెను. భీష్మాచార్యులు మూర్ఛనొందెను. ఈ యర్గురు కూరులిటులకాగా సైన్యము వాడెను. ముఖములో ధైర్యములేకుండెను అర్జునుడు ఉత్తరగోగ్రహణ యుద్ధమును అటులచేయుచుండెను. ఆకాశములో నిలిచి దేవతలు చూచుచుండిరి. వారిలో నారదుడును చూచుచుండెను. దేవతలు వచ్చి యుద్ధమును చూచి పోవుదురు, మరల వత్తురు. మరల పోవుదురు. ఇటుల చేయుచుండిరి. నారదుడు పోలేదు. పాండవులు భగవంతునికి మిగుల ప్రీతులు. వీరు యుద్ధము చేయుదురు. అపుడు అర్జునుని సామర్థ్యమును చూచుటకు కాదు. ఖరుడు పదునాలుగులక్షల రాక్షసులు ఒకప్రక్క నుండగా రాముడొకడు మరియొక ప్రక్కనుండి యుద్ధముచేసినటుల అర్జునుడు యిరువురు అనేకులతో యుద్ధము చేయుచున్నాడు. ఇట్టి యుద్ధము యిక మీదను జరుగదు. ధర్మరాజ భీమ నకుల సహదేవు లుందురు. అనేకకూరులును వత్తురు. అపుడు అర్జునుడు తన సకల పరాక్రమ [illegible]ములను చూపుటకు కాదు అని నారదుడు పరమానందముతో పాండవులయెడ పక్షపాతముగలవాడగుటచేత మనఅర్జునుడు యుద్ధముచేయుచున్నాడు రేమి ఆనందము ఆశ్చర్యమని చూచుచుండెను. ఇతరులు మధ్యాహ్న సంధ్యకు పోయిరి. ఇది అద్భుతకార్యము. ఆదిమొదలు అంతమువరకు తప్పిపోరాదని సంధ్యకు పోయిన [illegible] నారదుడుపోలేదు. సంధ్యను విడిచెనా లేదు. ఆచ్చటనే సంధ్యావందనమును చేయుచు యుద్ధమును చూచెను. ఆనందమువలన కన్నీరుకారగా [illegible] సంధ్యావందనము నొనరించెను. అనగా అంత ఆనందముతో చూచెను. అర్జునుడు [illegible] తలలెత్తకుండ చేసెను. అలప్పుడైన రాజుయొక్క గోవులు పోవునియు

ఉత్తరం చెలఁడిగానే యేమిచేయుదుననియు ఉత్తరుని పొమ్మనిన పోవునాయనియు వారు మేల్కాంచియుండగా నెటుల చీరలు తేఁ వచ్చుననియు అర్జునుఁడు యోచించి సమ్మోహనాస్త్రము వేసెను. శూర వీరధీరుడైన అర్జునుఁడు తన అస్త్రముచేత శత్రుల సకల శస్త్రాస్త్రములను ధ్వంసముచేసి సమ్మోహనాస్త్రమును వేయఁగా అది బయలు వెడలి పోయి శత్రుల సైన్యములో పడి చెదరి అనేక బాణములాయేను. ఏమియో వచ్చెనని వారు చూచుచుండఁగా అవి చిన్నది పెద్దదిగ పడెను. సేనలు భేదింపబడిన దేహములు గలవారై క్రిందపడిరి. దుర్యోధనమహారాజు సైన్యములు పడిరి. గోడ సున్నము పూసినను చందనము పూసినను గొడ్డలితో కొట్టినను కదలకుండును. అటుల బాణములు పడఁగా ఒకవిధమైన చెప్పలునులేక నిశ్చేష్టితులై యుండిరి. ఎల్లవారును క్రిందపడి నిద్రించుచున్నారు. ఓరీ పొమ్మని అర్జును డనగా ఉత్తరుడు యోచించుచుండెను. నిద్రించుచున్నారు పొమ్మని మరల అర్జును డనెను. మరియొక సారి చెప్పువరకు ఉండిన యుడల నీగలో చేయివేసి కొట్టునను భయముచేత ఉత్తరుడు రథమువిగి పోబోయెను. ఓరీ సాధారణమైన నగలు విడిచిపెట్టి అపూర్వనగలు తీసికొనుము. వారు కట్టుకొని యుండు వస్త్రములలో నొకటైనను విడువకుము. నీవు విప్పి వచ్చువరకు లేవరు. భయపడకుమని అర్జును డనెను. ఉత్తరుడు పోయి నగలు మూటకట్టి వస్త్రములు త్వర త్వరగ విప్పుచుండెను. ఓరీ అయినదా. ప్రొద్దాయెను. పగటిపూట నిద్రించరాదు. వస్త్రములకై పడద్రోసితిని. అందుకై వారు నిద్రించరాదు. అది అకార్యము అని అర్జును డనగా ఉత్తరుడు వస్త్రములను మూటకట్టుకొని పరుగెత్తివచ్చెను. ఎవడు లేచి కొట్టునోయని ఓరీ రారా యని అర్జునుడు చెయియిచ్చి యెత్తెను. వాడు రథములో కూర్చుండెను. అస్త్రము బాగుగ పనిచేయగా వారు నిద్రించిరి. వలవేసినవాడు కొంచెము కొంచెముగ లాగునటుల అర్జునుడు కొంచెము కొంచెము అస్త్రమును ఉపసంహరణ చేయుచురాగా మొదట భీష్మద్రోణాదులు కన్ను తెరచి చూచిరి. ఏమియాశ్చర్యము. ఏమి భీష్మద్రోణులు పడిరని దేవతలును దేవతాస్త్రీలును వేడుక చూచుచుండిరి. ఉత్తరుడు వస్త్రములు తేగా ఆదివరకు వస్త్రహీనులైరి. వీరిని చూడవలసెగాయని స్త్రీలు ముఖము త్రిప్పుకొనపోగా త్రిప్పుటకు వీలుకాలేదు. గుంపుగనుండుటచేత అటులుండెను. దేవజాతియగుటచేత కన్నులు మూయుదమనిన మూతబడవు. అందుచేత త్రిప్పుకొనిరి. ఆ కేమి అస్త్రమో వేగమో శక్తియో ఏమి అర్జునుడో అని అర్జునునిమీదను పుష్పవృష్టిగురిపించిరి. అర్జును డేల వారిని నిద్రింపజేసెననగా యుద్ధములో మిగుల శ్రమ పడిరి. శ్రమపరిహారము చేసికొననిమ్మని అస్త్రమును వేసెనని కవియునిరి. భీష్ముడు లేచి చూచి ఓరీ దుర్యోధనా వలదురా వారి అజ్ఞాతవాసము ముగిసెనురా. వారల యుద్ధము యొప్పుడు యేర్పడునో అపుడు యేర్పడనీయుము. భద్రపరముగ నుందము ఇంటికి పోదము అనగా దుర్యోధనుడు తెలిసికొందమని వచ్చితివే. మీద వస్త్రమున్నదా. చూడుము అనగా దుర్యోధనుడు

చూచుకొనెను. వస్త్రము లేకుండెను. తిరిగి చూడగా తమ్ములకు సైన్యములకు కర్ణాదులకు వస్త్రములు లేకుండెను. వారు పసుండియుండిరి. ఓరీ నీకు తెలియలేదురా. వాడు మన వస్త్రాభరణములను తీసికొనిపోయెనురా. వాడు ఓరీ పొమ్మనెను వాడు వచ్చెను. వచ్చి అభరణములను చిన్నమూటగను వస్త్రములను పెద్దమూటగను కట్టెను. కలదని నేనును ద్రోణాచార్యులును చెప్పలేదా. కట్టుకొనియుండిన వస్త్రములును పోవు అని భీష్మాచార్యులు చెప్పిరి. భీష్మాచార్యులు మహాత్ముడగుటచేత సమ్మోహనాస్త్రము వారియెడ కొంచెముగ పనిచేసెను. అందరికిని తెలియకుండెను. ఆయనకు తెలియుచుండెను. ఈసంగతి భీష్ముడు చెప్పగా దుర్యోధనుడు తన్ను యితరులను చూచుచు అసహ్యపడుచుండెను. అర్జునుడు అస్త్రమును తీసి యీదిగంబరులను చూడరాదని తిరిగి భీష్మద్రోణాదులమీద రెండు బాణములను వేసెను. ఆబాణములు వారిని యేమియూ చేయలేదు. వచ్చి ప్రదక్షిణముచేసి నమస్కరించి పోయెను. వివస్త్రులను చూడరాని కాస్త్రము. జుగుప్సకలుగును. వారికి మానభంగమని అర్జునుడు తిరిగి ప్రత్యేకముగ రెండుబాణములను వేసెను వారియుత్తరువును పొందినటులాయెను. ఉత్తరుడు సారథిస్థానములోను, మూటలతోనుండ తాను రథిస్థానములోనుండి తిరిగెను. దుర్యోధనాదులకు సకల సైన్యములకు వస్త్రములు లేకుండెను. నాకు వస్త్రము లేదు వారికి ఉన్నదా లేదా యని ఒకరినొకరు చూచుచుండిరి. దుర్యోధనుడు సిగ్గుచేత పరుగెత్తి రథములోనుండు ధ్వజమును తెమ్మని చించి కాశీనమును పెట్టుకొనెను. అపుడు తమ్ములు చూచుచుండిరి. దీనికంటెను ఘోషయాత్రలో గంధర్వులు యెత్తుకొనిపోయినది మేలు. ఇంతవికారము కాదు. ఇది పరస్పరము చూచుకొనవలసియున్నదే అని దుర్యోధనుడనెను. వారేల వివస్త్రులైరనగా పరిభవలక్ష్మి కలిగెను. పరిభవలక్ష్మి ననుభవించుటకై అటులైరి. అని కవియనిరి. జయలక్ష్మి జయించిన వచ్చును. భగవంతుని నమ్మి భగవద్ధ్యానము చేయుచు భగవంతునికి ప్రియులైయుండిన మహాభాగవతోత్తములకు అపచారము చేయుటచేగా దుర్యోధనాదులకు మానభంగమాయెను భగవద్భక్తులకు అపచారము చేసినవారు యటులగుదురని స్వామి చూపెను.

అర్జునుడు మరల గాండీవమును కట్టిపెట్టుటకై శ్మశానమునకు రథము తోలుమని ఉత్తరునితో చెప్పెను. అటులే రామూడదాయని ఉత్తరు డడుగగా కానిమ్ము సమయము వచ్చునని అర్జునుడనెను. ఓమ్మట బృహన్నలవేషధారియై సారథియై ఉత్తరుని రథిగ కూర్చుండుమనెను. వాడు అటులచేయననెను. అర్జునుడు వాని బలాత్కారముగ కూర్చుండబెట్టి వచ్చెనటులే బృహన్నలరూపముతో పోయెను. మరియొకరై [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] జయించి వస్త్రములను ఉత్తర [illegible]. [illegible] అటులచేయుమా అని తొమ్మి కొట్టుకొనుచు. అర్జునుడు భగవ[illegible] అటు లనక స్వామి [illegible] మనెను. మరి వేను [illegible]

వరయ్యా నీవేయని మరల మరల చెప్పవలయునా. సరియైన మార్గమున నడచువారిని కాపాడునట్టి దొరవుకదా జగదీశా జయించి వస్త్రాభరణములను తీసికొని పోవుచున్నాను. నీవలననే వారు అటులగుట అని ప్రార్థించెను. ఓరీ భయపడకుము. జుట్టును బాగుగ ముడివేసికొనుము. ఈసంగతి ఊరిలో తెలియరాదు. కన్నీరు వచ్చినది. ఆగిన తెలియరాదు. తుడుచుకొనుము. ఈ యమ్ములపొదిని తగిలించుకొనుము. ధనుసు నెత్తుకొనుము అనిచెప్పి అర్జునుడు ఉత్తరుని భుజమాసస్థానములోనుంచి అలంకరించెను. మాటవిప్పి అంగవస్త్రముల ధరింపుమనెను. ఓరీ ఊరికిపోయి వీడని చెప్పకుము. ఇకను కొలచెము కార్యమున్నది. నేను జయించితి ననుము. నాసంగతి యెత్తితేని కొట్టుదును. నీతలిదండ్రులతో చెప్పకుము అనెను. వాడు లేదు లేదనెను. వారు వచ్చుచుండిరి. ఊరు చేరలేదు. విరాటుడు నలుగురిని పిలుచుకొని పరమానందభరితుడై ఊరుచేరెను. శత్రులు ఉత్తరదిక్కును పట్టినందున పుత్రుడు సైన్యములతోడ యుద్ధమునకు పోయియున్నాడని తెలిసికొని గొప్పగొప్పవారు చుట్టుకొనిన బిడ్డకు యేమియు తెలియదు. మరియును సైన్యముసహాయమునకై పోవలయునని విరాటుడనెను. అదిరేమి. అటుల అనుచున్నారని ఊరివారు అనగా తాళముకొట్టు నపుంసకుని పిలుచుకొని పోయిన బిడ్డ బ్రతుకునా పొండని విరాటుడనెను. ఏమి సమాచారమువచ్చునో బిడ్డ ఉన్నాడో లేడో అని యీశ్వరుని ప్రార్థించుచుండెను. బిడ్డ జయలక్ష్మితో వచ్చినాడని చెప్పిపంపుమని అర్జునుడనగా చెప్పవచ్చునాయని ఉత్తరుడడిగెను. చెప్పుము. నేనును అచటనే యుండువాడనుకదా అని అర్జునుడనెను. ఉత్తరుడు చెప్పిపంపెను. విరాటుడు ఆనందపడెను. ఈశ్వరుని తలచి ప్రార్థించెను. బిడ్డ జయలక్ష్మితో వచ్చుచున్నాడని తోరణములు పతాకములు ధ్వజములు కట్టుమనెను. దీనినంతయును అర్జునుడు చూపించుచుండగా వాడు సిగ్గుపడుచుండెను. ఓరీ నీవో నేనో జయలక్ష్మితో వచ్చుచున్నామా లేదాయని అర్జునుడనెను. అటుల పోయిరి. ధర్మపుత్రుడు విరాటునితోడ వేడుకగా నుండునపుడు సొగటాలు ఆడుచుండును. అటుల ఆడునపుడు యీసంభాషణ జరిగెను. విరాటుడు- కంకా మాబిడ్డ నపుంసకుని పిలుచుకొనిపోయి జయలక్ష్మితో వచ్చెను. చూచితివా. ధర్మరాజు- బృహన్నలతోడ పోయినందున జయించునని నాకు తెలియును. వి- ఏమిరా బృహన్నలవలననా జయించెను. నీవు స్తోత్రము చేయుచున్నను నేను చేయగా వినవా. ధ- మహారాజా దీర్ఘాలోచన చేయుము. కోపించకుము. అన్ని విధములుగను చేయింపుము. ఉత్తరుడు జయలక్ష్మితో వచ్చుచున్నాడని ప్రకటింపకుము. బృహన్నల జయించి జయలక్ష్మితో వచ్చుచున్నాడని ప్రకటింపుము వి- మాబిడ్డ సంగతియేమి. ధ- వాడు సాహాయ్యము చేసియుండును. ఆ సైన్యమును చూడగలుగునా. రాగనే సంగతి తెలియగలదు. ప్రకటింపకుము. అటుల ప్రకటింపగోరిన బృహన్నలయని ప్రకటింపుడు. వి- కంకా అధికప్రసంగము వలదు. మాటలాడున

పుడు అధిక ప్రసంగము వలదందును. ఇది స్వాంతవిషయము. సన్యాసియనియుండ నిటుల నొక్కి మాటలాడుచున్నావు. బృహన్నలకా జయము. మావాడు సారథియా. (అని విరాటుడు అనుచుండిన పాచికను విసరివేసెను. అది సన్యాసిముఖముమీద తగిలెను. రక్తము వచ్చెను. ఉత్తరకు జడవేయుచుండిన ద్రౌపది వచ్చి అయ్యో మహానుభావునకీని నాకను యిటుల రావచ్చునా. సామాన్యుడని కొట్టెను అని కన్నీరురాగా అణచుకొని, విరాటుడు ఉట్టి అపరాధపడిన అతని తపసు పోవును. ఒకసంవత్సరము అన్నము పెట్టిన వాడు చెడరాదు. ఒకబొట్టు రక్తము పడినట్లైన యితడు చెడును అని తనవస్త్రము తో అడిమి బంగారుపాత్రము తెచ్చి ముఖము కడిగెను) వి- నీవేల అటుల చేయుచున్నావు. రక్తము కారనీయుము. నీవేల అడుగవలయును. నిన్న పిలిచితినా. ద్రౌ- ఒకసంవత్సరము మీయన్నము భుజించితినే. వీరిదేహమునుండి యెన్ని రక్తబిందువులు పడునో అన్ని సంవత్సరములు వర్షములేక క్షామము కలుగును. జనులును నీవును దుఃఖపడుదురని మీయన్నము భుజించినదాన నగుటచేత అటుల చేసితిని. వి- అటులా పొమ్మ. (రథము వచ్చి నిలిచెను. అర్జునుడు దిగెను. ప్రభువును దిగెను. విరాటుడు పుత్రునిజూచి బిడ్డా వచ్చితివాయని గట్టిగ కౌగిలించుకొనెను. అంతకుముందు సుశర్మ కట్టియుండెనుగాన బాహువులు నొప్పిగనుండెను. మన సుండక పట్టుకొనెను. పుత్రా జయించి వచ్చితివా భగవదనుగ్రహము. పుత్రరత్నమురా అనెను. వీడు తలవంచి నిలిచెను. బృహన్నల క్రిందదిగి వస్త్రములను యెత్తి తండ్రిప్రక్కన నిలిచియుండు ఉత్తరచేత నిచ్చెను. అర్జునుడు ఉత్తరను తనపుత్రునికి పెండ్లిచేయబోవుచున్నాడు. కావున కోడలు కాబోవుచున్నది. అర్జునుడు ఉత్తరచేతి వస్త్రమునిచ్చుట యెటులుండెననగా వివాహమునిశ్చయమై నిశ్చితార్థమునకుయిచ్చినటు లుండెను. విరాటుడు ఓరీ ఆమూట నిటు తెమ్మని, సేవకురాలు మొదలు పట్టరాణికరకు ఉత్తరకు అర్జును డిచ్చినదిపోగా మిగిలిన దానిని అందరికి యోగ్యతకు తగినటుల యిచ్చెను. ద్రౌపదికి యీయలేదు. ఈద్రౌపది తొడలోనుండి అనేక వస్త్రములు వచ్చెను. ఆమెకు యీయవచ్చునాయని తోచెనని కవి యనిరి. ఉత్తరుని ఊరివారందరును స్తోత్రము చేయుచుండిరి. నేనడిగినటుల అన్న తెచ్చినేయని ఉత్తరే సంతోషపడెను. వీనికి సిగ్గుగ నుండెను. రాజు అంతఃపురమునకు పోయెను. పితాపుత్రులకు యేకాంతమున సంభాషణ జరిగెను. వి- పుత్రా నీవు జయించి వచ్చుచున్నావని జయభేరి వేయుమనగా సన్యాసి వలదనెను. అందుచేత అతని కొట్టితిని. ఉ- అహహా అటులచేసితిరా, సన్యాసియే, పాదముల బడుడు, వి- పడెదను, సంగతియేమి, ఉ- నేను జయించలేదు, వి- సంగతియేమి, (చెప్పనారంభించగా అర్జునుడు వలదని సైగచేసెను,) ఉ- నేను జయించలేదు, వి- మరిఎవరురా, ఉ- (ఊరకుండెను,) వి- ఎవరురా, ఉ- ఎవడో ఒకడు కవచము వేసికొని ప్రకాశించుచు వచ్చెను. వాడు యేదేవత పుత్రుడో, నేను భయపడి పరుగెత్తగా దేవపుత్రుడు జుట్టుపట్టి యీడ్చెను.

యుద్ధము అనేకప్రకారములుగ చేసెను, వి- పుత్రా ఏలరా గోవులు పోయిన పోనిమ్మని యుండరాదా, ఉ- అటులే తలచితిని, వి- వాడెటులుండెను, ఉ- ఏమిప్రకాశము కలిగియుండెను, ఎటుల యుద్ధము చేసెను, వి- వాడెవడు, ఉ- దేవపుత్రుడు, వి- నీవేమి చేసితి, ఉ- నేను హోయని అరచితిని, (ధైర్యముచేత శత్రులముందు సింహధ్వని చేసితిననియు, భయముచేత అరచితి ననియు రెండర్థములు,) పరుగెత్తుటకు యెంతశక్తియుండెనో అంత పరుగెత్తితిని, (రథమునిగి పరుగెత్తితి ననియో, యుద్ధములోకి పోయితిననియో రెండువిధములుగ చెప్పెను.) రథి సారథి పథిగా నుంటిని. వి- అన్నియు సరిగా తెచ్చితివా. ఉ- దేవపుత్రుని అనుగ్రహముచేత యుద్ధములో అనేకప్రయత్నములు చేసితిని. ఒకటిరైనను అపార్థము కాలేదు. (అర్జునునిసహాయము లేక నిష్ప్రయోజనము కాలేదు) విజయముతో వచ్చితిని. (జయముతో వచ్చితిననియు అర్జునుని ముందుంచుకొని వచ్చితిననియు అర్థము.) వి- ఆదేవతను చూపుమురా. పుత్రభిక్ష నిచ్చినవాడు. ఉ- తండ్రీ పిలిచితిని. తండ్రి చూచి సంతోషించునంటిని. మిక్కిలి కార్యమున్నదని పోయెను. వి- ఎపుడు వచ్చునురా. ఉ- నేడో రేపో యెల్లుండియో వచ్చును. వి- వచ్చునా. చూడగోరుచున్నాను. దేవదూతయట. సుధేష్ణ నీయదృష్టము. తాళముకట్టువాని పిలుచుకొని పోయెనని తలచితిని. నాతపఃప్రభావముచేతను నీపతివ్రతాత్వముచేతను భగవదనుగ్రహముచేతను వచ్చి కాపాడెను. సు- వాని చూడవలదా. తగుమర్యాద చేయవలదా. ఉ- ఎన్నియో దేవకార్యములు. వచ్చును. అని వీరిటుల మాటలాడుకొనిరి. విరాటుడు ధర్మరాజును కొట్టినందుకై అన్నా అతని తెచ్చి శిక్షచేదనని భీముడనెను. మనము రేపు రాజలక్షణములతో పోయి ఆసనములలో కూర్చుందము. విరటుడు మనపాదములం బడిన మన్నింపుదము. పాండవులని తెలిసియు అవమానించిన తగినటులచేయుదమని ధర్మరాజనెను. ఆరాత్రి అటుల గడిచెను. వ్రతము నిర్విఘ్నముగ ముగియగా మరునాడు స్నానముచేసి వస్త్రములు ధరించి విరాటునిసభలో ఆసనములలో పంచపాండవులు కూర్చుండిరి. విరాటుడు పుత్రుని పిలిచి వీరెవరనగా యితడు అర్జునుడని వాడు చెప్పెను. ఎవరు కాపాక్షరని విరాటుడనగా యితడేయని ఉత్తరుడు చెప్పెను. వీరెవరని విరాటుడడుగగా ధర్మనందన భీమసేన నకుల సహదేవులని అర్జునుడు తెలిపెను. ఇంతలోపల ద్రౌపది దివ్యవస్త్రము ధరించి వచ్చి నిలిచెను. ఎవరని విరాటుడనగా ద్రౌపది యనెను. అర్జునుడు నన్ను కాపాడుటకే సారథియై వచ్చెను సంగతి చెప్పవలదనెను. భయముచేత చెప్పకుంటిని అని ఉత్తరుడు సంగతినంతయు చెప్పెను. ఆహా ధర్మపుత్రుని సామాన్యుడని తలచితినే. భీమునిచేత వంటచేయించితినే. త్రైలోక్యవీరుని బాలికలకు ఆటచెప్పుటకు ఉంచుకొంటినే. నకుల సహదేవులచేత మిగుల హీనకార్యములు చేయించితినే అని విరాటుడు మిగుల చింతించెను. పాండవుల యొక్క నిజరూపములను పేరులను స్నేహము. వారు తమనిజమైన పేరులను పెట్టు

కొనగా స్నేహితుడు వచ్చెనని వారిస్వరూపములు వచ్చెను. వారు నిజమైన పేరులను వదలగా రూపమునకు కోపమువచ్చి వారినివిడిచి పోయియుండెను. పేరులు రాగా మరల రూపములు వచ్చెను. విరాటుడు పాండవుల చరణకమలములలో తనశిరము నుంచెను అది నెరసియుండుటచేత తామరపుష్పముమీద హంస కూర్చుండినటు లుండెను.

ఇటు లుండగా దుర్యోధనునియొద్దనుండి ఒక దూత వచ్చెను. మేము అజ్ఞాతవాసములో మిమ్ము కనుగొంటిమి. మరల పదుమూడు సంవత్సరములు వనమునకు పోవలయు ననెను. దూతా నేను చెప్పితినని చెప్పుము. వానికి తెలియదు. మేము యేనాడు బయలు జేరితిమి. తాత నడుగుము. తాత చెప్పవలయును. అని ధర్మరాజనెను. విరాటుడు తగు మర్యాదలు చేయుమండెను. అపుడు ఉత్తరుడు చెప్పెను. ఈ అర్జునుడు నన్ను కాపాడెనే ప్రత్రభిక్ష నిచ్చెనే యిట్టివానికి మనబిడ్డ నిచ్చినచో అపుడే కృతకృత్యుల మగుదుము. లేకున్న కృతఘ్నులమౌదు మనెను. ఆహాయని విరాటుడు అర్జునునితో చెప్పెను. సంబంధము మంచిది. నాకై అంగీకరించుము. నాపుత్రునికై గైకొనెదను. భార్యగ కాక కోడలుగ గ్రహించెదనని అర్జును డనెను. అదియేమి అందములేదా సంబంధము బాగుగ నుండలేదా. నీవు శూరుడవు. నీకు యీయవలయునని విరాటు డనెను. మహారాజా నీకూతురిని పెండ్లాడెదను. నేను తాళము కట్టువాడనని తలచియుండెను. ఇపుడు సవ్యసాచియని అందరికిని తెలియును. ఒక సంవత్సరము నీకూతురును నేనును కూడనుంటిమా. అందుకై యిచ్చెనని తలంపుదురు. నీకును అటులనే తోచును. నేను దానిని ఓడ్డగ తలచితిని. అది నన్ను తండ్రిగ తలచెను అని నీకును జనులకును తెలియపరచుటకై నాబిడ్డను చేసికొనెదను. లేకుండిన జనులకు కొంచెము సందేహము కలుగును. అభిమన్యుడు సామాన్యుడు కాడు. నాకంటెను హెచ్చు. భగవంతుని చెలియలైన సుభద్రపుత్రుడు అని అర్జునుడు అనెను. విరాటునికి ఇది యుక్తముగ తోచెను. భగవంతునికి శుభలేఖపోయెను. కృష్ణా నీయనుగ్రహముచేత పదుమూడుసంవత్సరములాయెను. విరాటుడు అభిమన్యునికి కన్యనిచ్చెద ననుచున్నాడు. అభిమన్యుడును సుభద్రయును విదురునింట నున్నారు. పిలుచుకొని రావలయును అని వ్రాయుగా స్వామి సుభద్రను అభిమన్యుని సకల యాదవులను అన్నను పిలుచుకొని సకల వాద్యఘోషములతోడ వచ్చెను. సకల బంధువులును చేరిరి. ఇరుప్రక్కలవారి బంధువులకును సంబంధ మేర్పడెను. అభిమన్యునికై ఆకన్యను అర్జునునియొద్ద ఒప్పగించితి. నేను నీకనియే తలచితిని. నీవు పెండ్లాడినను నీపుత్రునికి చేసినను సరియేను అని విరాటు డనెను. అర్జునుడు సకల కార్యనిర్వాహకుడైన కృష్ణుని ముందుంచుకొని ఉత్తరాకల్యాణము ఉపప్లావ్యపట్టణములో జరిపెను. భగవంతుని సన్నిధానములో అభిమన్యునికిని ఉత్తరకును వివాహమాయెను. ధౌమ్యాచార్యులు హోమము చేయించెను. అభిమన్యుడు ఉత్తరచేయి పట్టుకొని అగ్నికి ప్రదక్షిణము వచ్చెను. కన్యకు తగుకాలములో తగుభర్త లభించిన తండ్రిక

సంతోషమగును. జనకుడు యాజ్ఞవల్క్యాదులయెడ వేదాంతమును వినునపుడు కన్యను తగువానికిచ్చిన నెటుల సంతోషమో అటు లుండునని చెను. యోగ్యుడైన అల్లుడు లభించిన సంతోషమగును. యోగ్యుడైనను దుర్వృత్తికి పోవువాడైన సంతోషముండదు. అన్న పానాదులిచ్చి వస్త్రములిచ్చి సొమ్ములిచ్చి కాపాడుచుట్టి అల్లుడగ్గ నుండవలయును. యోగ్యుడై ప్రభువై యుండిన సంతోషమగును. అర్జునుడు సంబంధి. స్వామి సంబంధులు. కావున విరాటునికి పరమానందమాయెను. ఉపప్లావ్యపట్టణములో స్వామి పాండవులు బలరాముడు సకలయాదవులు వచ్చియుండిరి. ఉత్తరను అభిమన్యుని దివ్య పీఠములలో గూర్చుండబెట్టి దివ్యవస్త్రములిచ్చి విరాటుడు అశీర్వదించెను. పెండ్లికొడుకు యింటివారుగ స్వామి పారపెట్టెను. ఈ పెండ్లిని బ్రహ్మాదులుచూచి ఆనందించిరి. పుష్పవృష్టిచేసిరి. విరాటుడు పాండవులను మిగుల గౌరవించెను. అర్జునుడు సంబంధి. దానితోడ కొడుకును కాపాడెను. వారిపక్షపువాడు భగవంతుడు. కావున మిగుల ఉపచరించిరి. శకుని జూదమాడి వనమునకు పంపెనని తిట్టుకొనుచుంటిమి. వానివలననే కద వనవాస మేర్పడెను. ఈయుపచారమునకు కారణమాయెనని పాండవులు వాని పొగడిరి. పాండవులును స్వామియును మాటలాడుచుండిరి. కృష్ణా శకుని వనమునకు పంపెనే. నీయనుగ్రహము లేకుండిన పదుమూడు సంవత్సరములు గడచునా. నీయనుగ్రహముచేత పెండ్లియాయెను. నీవేకద కాపాడినవాడవు. కాపాడుచుండువాడవు. కాపాడబోవువాడవు అని స్తుతించిరి. స్వామి అటుల వివాహము చేయించి యేమి చేయబోవుచున్నారనెను. నీవు యేమిచెప్పిన అటుల చేసెదమని పాండవు లనిరి. స్వామి వీరి మనసుకు మిగుల ఉల్లాసము కలిగించి మీరెపుడు తలచిన అపుడు వచ్చెద ననెను. స్వామి అటుల చెప్పిపోవుట వసంతఋతువు వచ్చి పుష్పములను పుష్పింపచేసి మరల వచ్చెదనని పోయినటు లుండెను.

విరాటపర్వము ముగిసెను.

---

(51) యుద్ధోద్యోగము.

భగవంతుడు ఉత్తరాకల్యాణమును చేసి పోయెనని తెలుపబడెను. మధ్యకొంత సంగతియున్నది.

పాండవులు స్వామిని చూచి కృష్ణా నీవు ఊరికి పోబోవుచున్నావు. మేము యిచట నున్నాము. ఇక జరుగవలసిన కార్యమేమి. నీవు మోడనుండి చేయించిన చేయించుము. లేక యిటుల చేయుడని చెప్పుము అనిరి. బావా నీవు అర్జునుడు భీముడు నేను ఉన్నామని న్యాయమునకు విరుద్ధముగ నడువరాదు. వనవాసము అజ్ఞాతవాసము ముగించితిమి. మాయర్ధరాజ్యము నిచ్చెదవాయని అడుగుటకు ఒక మనుష్యుని పంపవల

యును. వారెవరు మన మెవరు అని మంచిబుద్ధిపుట్టి యిచ్చిన సరే. లేనివాడు ఉండనే
యున్నది. ఆపోవువాడు జ్ఞాపకము లేనివాడుగ నుండరాదు. ధర్మశీలుడుగను మిగుల
యోగ్యుడుగను నుండవలయును. ధనముగైకొని చెడ్డచేయువాడుగ నుండరాదు. కుల
క్షయమగును. కులక్షయమువలన గలుగు అనర్థములను తలచువాడుగ నుండవలయును.
కులీనుడుగ నుండవలయును. మంచిబుద్ధిమంతుడుగను సమర్థుడుగను నుండవలయును.
మనము చెప్పిపంపిన మాటలనే చెప్పువాడుగ నుండరాదు. వారడుగు విషమప్రశ్నలకు
తాను సమాధానము చెప్పగలవాడుగ నుండవలయును. అట్టిదూతను పంపుడు. వాడే
మిచెప్పునో చూతము అని స్వామి అనెను. బలరామచక్రవర్తి ప్రక్కన కూర్చుండి
యుండెను. స్వామి పాండవులయెడ ప్రీతిగలవాడుకదా. కావున పోయి కార్య
మును సాధించువాని బంపవలయునని నొక్కి చెప్పెను. అర్ధరాజ్యము చాలును. వాడెవడు
ధృతరాష్ట్రునికొడుకు. మీరు పాండుపుత్రులు అని స్వామి అనెను. కృష్ణా దుర్యోధ
నుకు హింసించినవాడని వాడీయకున్న నుండనే యున్నదని నొక్కి చెప్పుచున్నావు.
అటుల కూడదు అని బలరాము డనెను. స్వామికి పాండవులమీద ప్రీతి. బలరామునికి,
శిష్యుడగుటచేత, దుర్యోధనునిమీద ప్రీతి. అర్జునుడు విద్యల నేర్చెను. విరాటుడు
సంబంధి. మనవాడొకడున్నాడు అని బలరాము డనుకొని కృష్ణా అంతచురుకుగ చెప్ప
వలదు. కలహమని యేర్పాటు చేసికొని రారాదు. యుద్ధమే వలదు. సర్వేజనా స్సుఖినో
భవంతు అనియుండవలయును. పోయి అడుగవలయును. ఇచ్చిన సరే. లేకున్న ఉండనే
యున్నదని తలపరాదు. యుద్ధము వలదు. నీవు చెప్పుటచూడగా నాకు భయముగ
నున్నది. దుర్యోధనుడు నాశిష్యుడనెను. దుర్యోధనుడు అయోగ్యుడు వినడేమని
కృష్ణు డనగా యెట్టివారైనను మంచిగ చెప్పిన విందురు. పులిని సర్పమునుసహా మచ్చిక
పరచవచ్చునుకదా. దూతను బంపుము. పోగనే కలహమని వలదు. కొంచెము మంచిగ
మాటలాడవలయును అని బలరాము డనెను. దీని సాత్యకి వినెను. అతనికి యుయుధా
నుడనియు పేరు. సాత్యకి పోయినయెడల జయలక్ష్మితో వచ్చును. సత్యకమహారాజు
కొడుకు. భగవంతునితో చేరినవాడు. అతడు విని బలరామా యేమిచెప్పితివి. దుర్యోధ
నుడు చేసినది తలచిన కడుపు మండుచున్నది. ఎవరును వలదు. నేనుపోయి వాని చంపి
వచ్చెదను. నిండినసభలో ద్రౌపదిని పట్టుకొని ఇచ్చిరి. వస్త్రాపహారము చేసిరి. జూదమాడి
వీరిని వనమునకు పంపినదేమి ఘోషయాత్రయేమి జయద్రథుడు చేసినదేమి. ఎవరును
వలదు. నేను పోయెద ననెను. ఏమిరా కృష్ణుని పరిపరచితివి. వాడే అన్ని చెప్పుచున్నా
డని యోచింప నీవేమిరా చెలరేగితివి అని బలరాము డనెను. ఔను పోయెదను.
రాజ్యమంతయును యీయమనెదను. ఉపప్లావ్యపట్టణమునకు రమ్ము. పాదములలో
పడినట్లైన అర్ధరాజ్యము నీయమనెదను అని వానితో చెప్పెదనని సాత్యకి అనెను.
ద్రుపదరాజును పెండ్లికి ఇచ్చియుండెను. పదమూడుసంవత్సరములు గడచిగనక్క—

మంచిస్థితికి రాగా రాకుండుగా దానితోడ పెండ్లియొకటిచేసెను. కావున వచ్చియుండెను. కృష్ణుడు చెప్పినదియు బలరామా నీవు చెప్పినదియును సాత్యకి చెప్పినదియును బాగుగ నున్నది. ఒక కార్యము చేయుము. కృష్ణుడు చెప్పినటుల ఒకదూతను బంపుదు. నీవు చెప్పినటుల యుద్ధమే వలదనుట సరికాదు. వారు చేసినదాని తలచిన సాత్యకి చెప్పినటుల చేయవలయునని తోచుచున్నది. తగుమైన దూతను పంపుదము. మాయింట వయోవృద్ధుడు పురోహితుడు బ్రాహ్మణుడున్నాడు. అతడు బాగుగ చెప్పును. అతనియెడ కృష్ణుడు చెప్పిన లక్షణము లన్నియు నున్నవి. ఏమి విరాటరాజా పంపుదమా. మన పురోహితుడు మిగుల బుద్ధిమంతుడని ద్రుపదరాజనెను. కృష్ణుడు మొదలగువారు అటులే పంపు డనిరి. కృష్ణుడు పోబోవునపుడు విరాటరాజు విందుచేసెను. భగవంతుడు విరాటునింట విందారగించి బలరామునితోడను పరివారములతోడను బాంధవులతోడను రథ గజ తురగ పదాతులతోడను ద్వారకకు పోయెను. దుర్యోధనాదులును పాండవులును యుద్ధమని ఆయారాజులకు తెలిపిరి. లేఖలు మనుష్యులద్వారా వారివారికి తెలియపరచిరి. భగవంతు డున్నాడు. అతడు పాండవబంధువు. వారిప్రక్క చేరవలయును. దుర్యోధనాదులప్రక్క చేరి దెబ్బలు తినరాదు అని సాత్వికులు పాండవులప్రక్క చేరిరి. అసురస్వభావులు దుర్యోధనునిప్రక్క చేరిరి. దుర్యోధనుడు పాండవులు యెవరెవరికి లేఖలు వ్రాసిరో వారువారు వచ్చిరి. ఇచటను అచటను సైన్యములు చేరెను. పాండవులకు యేడక్షౌహిణులును దుర్యోధనాదులకు పదునొకండు అక్షౌహిణులును సేనలు చేరెను. దుర్యోధనుడు అయోగ్యుడే కాని బుద్ధిమంతుడు. వానికిని స్వామి బంధువేకద. కృష్ణుని సరిపరచవలయును. ఎదురుగ పోయినయెడల దాక్షిణ్యము ఒప్పునని తలచి దుర్యోధనుడు కృష్ణునింటికి పోయెను. అర్జునా సైన్యములను చేర్చితిమి. రావలయునని కృష్ణునితో చెప్పుమని ధర్మరాజు చెప్పగా అర్జునుడు రథములో పోయి ద్వారకచేరి రాజవీధిలో పోవుచుండెను. అర్జునుడు వచ్చుటను విని భుజించువారు అటులే లేచివచ్చిరి. స్నానముచేయువారు వస్త్రముకట్టుకొని వచ్చిరి. గవాక్షములగుండా స్త్రీలు యితనిచూచి కొంచెము నవ్విరి. సన్యాసియై మన సుభద్రను లంకించుకొని పోయినవాడు యోగ్యునివలె పోవుచున్నాడని మరికొందరు నవ్విరి. ఆ స్త్రీలనవ్వుల డాలు చంద్రికవలె వ్యాపించెను. వీడు బహుగొప్పవాడు. శూరుడు. అందగాడు. పదుమూడు సంవత్సరము లాయెను. సుభద్రను దీసికొని పోయినవాడు అని ప్రీతి, భక్తి, వేడుకచేత యువతులు నవ్వుకొనిరి. అర్జునుడు స్వామి మందిరమునకు పోయెను. అచటికి ఇంద్ర చంద్రాదులు చొరశక్యముకాదు. అర్జునుడు అల్లుడగుటచేత రావలయును రావలయును అనిరి. దౌవారికులు పిలుచుకొని పోయిరి. స్వామి నిద్రించుచుండెను. మనలనందరిని నిద్రపుచ్చి తాను తల్లివలె మేల్కొనియుండు స్వామికిసహా నిద్రయా. ఏమగునో చూతమని పడక వేసికొని కాలిదగ్గర గుండ్రముగనుండు దిండు

వేసికొని స్వామి పరుండెను. నిద్రించునటు లుండెను. అహాహా భాగ్యము. ఎప్పుడైనను యీపురికాలును చూతునా అని అర్జునుడు ఆనందమొందెను. స్వామిపాదములలో దివ్యలాంఛనము లున్నవని వేదము వర్ణించును అర్జునుడు అట్టిపాదమును సేవించుటకై స్వామి కాలిదగ్గర కూర్చుండెను. గుండ్రముగనుండిన పిండును కాలిదగ్గర చూచెను. అదిండు తాబేలువలె ఉండెను. భగవంతుని పాదములో గంగ పుట్టెను. గంగలోనుండిన తాబేళ్లలో నొకటి దరిపట్టి నిలిచెనేమోయని అర్జునుడు చూచెను. స్వామి తలప్రక్క దుర్యోధను డుండెను. వాడు అర్జునునికంటెను ముందుగ వచ్చియుండెను. వీడు గొల్లవాడు ఏదియో కార్యార్థమై వచ్చితిని. వీని కాలిక్రింద కూర్చుండవచ్చునా కొంతతడవు ఉండవలసినటులున్నది అని దుర్యోధనుడు తలదగ్గర కూర్చుండెను. అర్జునుడు అంజలిచేసి సేవించుచు కాలిదగ్గర కూర్చుండెను. అర్ధనిద్రలో లేపరాదు. నిద్రమధ్యలో చెప్పుమాటలను నమ్మరాదు. లేవనిమ్ము అని యుండిరి. వీరు వచ్చిరని స్వామికి తెలియును. నిద్రించునటు లుండెను. భగవద్గీత 6 అధ్యాయములో ధ్యానము సంగతి చెప్పబడెను. స్వామి నిదుర పోవుచుండగా భక్తులు చేతులు కాళ్ళు కదలింపక ధ్యానము చేయుదురే అది సుఖముగ నుండునటు లున్నది. అదెటు లున్నదో చూతమని కన్నుమూసిరేమోయని అర్జునునికి తోచెను. భగవంతునిచెవియొద్ద కుంకుమపూవుతో వ్రాయబడిన చిన్న చేప యుండెను. రుక్మిణికి శృంగారించునపుడు స్తనప్రదేశమున చేపలు పూలు మొదలగువాని వ్రాసియుందురు. ఆలింగనాదులు చేయునపుడు అవి స్వామికి అంటుకొనెను. అదెటులుండెననగా మీనధ్వజుని (మన్మథుని) జయించిన వాడు చంపినవాడు శివుడు. వాని తల పగులగొట్టినవాడు అర్జునుడు. వాని కాపాడుమని చెప్పినటు లుండెను. స్వామిని చూడగా మనసు చల్లగ నుండెను. పశ్చిమసముద్రములో వర్షము కురియుగా మేఘములు దాహముతాగుటకై వచ్చి త్రాగిపోయెను. ఒక మేఘము అధికముగ జలముత్రాగి పోలేకపోయెనని తోచుచున్నది. లేకున్న మేఘము వలె చల్లగనుండుటకు కారణమేమని అర్జును డనుకొనెను. స్వామి కన్నుతెరచి చూచెను. కృ– అర్జునా యెపుడు వచ్చితివి. అ– ఇపుడే వచ్చితిని. నీవు నిద్రించుచుంటివి. దు– కృష్ణా నేను నాలుగు గడియలుగ నున్నాను. కృ– అటులా చక్రవర్తియా. ఏల వచ్చితిరి. అ– యుద్ధమేర్పడెను. నిన్ను సహాయముగ రమ్మని పిలుచుటకు వచ్చితిని. కృ– దుర్యోధనా. దు– నాకును అదియే కార్యము. కృ– దుర్యోధనా నీవు మొదుట వచ్చితివి. వాడు మొదుట అగుపడెను. కావున నేమిచేతుననగా యిరువురికిని సహాయముచేసెదను. దు– కృష్ణా నీవు యిరువురికి యెటుల సహాయము చేయుదువు (పాపిగాన అటులడిగెను.) కృ– నాపుత్రులను బంపెదను. దు– ఎందరు. కృ– తొమ్మిది కోటులు. దు– సంతోషము. గొప్పవారా. కృ– యుద్ధమునకు పోయిన మరలిరారు. (అంతటితో హతమగుదురని స్వామియర్థము. ఇంతసమర్థులని వాడు అర్థము చేసికొనెను.) వారికి వారా

యుణులని పేరు. గోపకుమారులు. పరమశూరులు వారిని పంపెదను. నేను యుద్ధము చేయను. వేడుకచూచుచుండెదను. అ- కృష్ణా నీవు యుద్ధము చేయవలయునా. శస్త్రము పట్టవలెనా ఇంట నేయుండి అర్జునా యుద్ధము చేయుము అనరాదా. (అని అర్జునుడనెను. దుర్యోధనుడు స్వామిపుత్రులను కోరెను. స్వామి దుర్యోధనుని చేయిపట్టుకొని దుర్యోధనా అపుడే లేపరాదా యని తొమ్మిదికోటుల నారాయణబలమును పంపెను. వాడు వారిని పిలుచుకొని పోయెను.) కృ- అర్జునా రావలయునా. అ- రావలయును. కృ- శస్త్రము పట్టనే అ- వలదు. కృ- ఊరక కూర్చుండెదను. అ- చాలును కడగంటితో చూచిన చాలనా. చూడవలదు. సన్నిధానము చాలదా. నిన్న తలచి ఉత్తరగోగ్రహణములో జయించలేదా. సమీపములో నుండిన తలపవా ఏదినేని లభింపవలయునో అన్నియు లభింపదా. కృ- అర్జునా యికను తాళుము. అ- కృష్ణా ఇక అరనిమిషమైనను తాళను. పదుమూడు సంవత్సరములు న్యాయప్రకారము సహించితిని. నాకు బలములేదా. శక్తిలేదా. నీవుఉండగా భయమేల. నీవాడనేకదా చరాచర ప్రపంచమును సృష్టించి రక్షించుప్రభువు. నీవు ఉండగా నేమి. దేవాదిదేవుడవు. దేవ బ్రాహ్మణులయెడ మిగుల పక్షపాతము గలవాడవు. తపస్వులకు సాధులకు నీవు ప్రాణము. కృ- అర్జునా మిగుల మంచివాడవు. కటాక్షము చాలు ననుచున్నావు. ఊరక కూర్చుండిన నాకే లజ్జగ నుండునని యోచించుచున్నాను. (స్వామి గీతనుచేసి హృదయాకాశములో నుంచుకొని యుండెను. అర్జునునికి ఉపదేశింపదలచి యుండెను. అర్జునుడు తన్ను జారుడు చోరుడు అని తలచియుండుటచేత ఉపదేశించెదననిన వినడని తలచి సమయమును యోచించుచుండెను. భగవద్గీత 11 అధ్యా 41, 42, శ్లోకములలో కృష్ణా నిన్ను యేకాంతములోను పదుగురిలోను పరిహసించితినని అర్జునుడే చెప్పెను. అటులగుటచేత స్వామిగీతను మనసున నుంచుకొని యిటులనెను. నేను యుద్ధము చేయను. వేరెట్టికార్యమునైనను చేసెదను. అ- నీకేమి తెలియును. కృ- సారథ్యము చేసెదను. అ- అవా చెయుము, కృ- మీయింటికి గురువు దైవము పనివాడను సారథ్యము చేతునా. (సారథ్యము చేసెద ననుచున్నాడని అర్జునుడు తలచెను. సమయముచూచి గీతోపదేశము చేయుటకై స్వామి సారథ్యము చేయుటకు నిశ్చయించెను.) అవసరపడకుము. వారేమిచేయుదురో చూడుము. ఇక రెండు కాలలు నిదానింపుము అ- కృష్ణా నీకృప యెపుడు కలిగిన అపుడు జరుగనీయుము. వేరొక్కటియు కోరక నీకీకంట చూచిన చాలునని యుండు నన్న రెండు నెలలు తాళుమనుచున్నావే. నిను చాల నమ్మియున్నాను. (అని అర్జునుడు భారమును తలలో వేయగా) కృ- సరి నీమనోభావ మెరుగ నటులంటిని. నేను సారథ్యము చేయుటకు సమ్మతించితినిగావ యిపుడే వచ్చుచున్నాను. అనిచెప్పి స్వామి సాత్యకిని యాదవులు మొదలగువారిని పిలుచుకొని వచ్చెను.

మద్రదేశాధిపతియగు శల్యుడు వచ్చునపుడు దుర్యోధనుడు మార్గములో మర్యాదలు యేర్పరచి యుండెను. ఆమర్యాదలు తనమేనల్లుండ్రగు చేసిరని తలచి నేడు విందుచేసినవానికి నాప్రాణము నిచ్చెదనని శల్యుడనెను. దుర్యోధనుడు దాగియుండెను. శల్యుడీమాట అనగనే నేను చేసితినని దుర్యోధను డనెను. శల్యుడు సత్యసంధు డగుటచేత వానిప్రక్క ఉండుటకు సమ్మతించెను. నాసకల సేనలకు అధిపతిగ నుండుమని దుర్యోధను డనెను. సరి కడపట మోక్షమునకు పోవలయునని భగవత్సంకల్పమని శల్యుడనుకొని దుర్యోధనా నామేనల్లుండ్రగు నకుల సహదేవులను, యుధిష్ఠిర భీమార్జునులను చూచి వచ్చెదను. పోయి భగవత్సంకల్పము యిట్లాయెను. మీచేత చంపబడవలయునని స్వామిసంకల్పమని చెప్పి వచ్చెదను. అని దుర్యోధనుని పంపి పోయెను. ధర్మరాజు మొదలగువారు మర్యాదచేసిరి. మామా వచ్చితిరాయని ధర్మరాజనగా వచ్చి యేమ్మచితినని శల్యుడనెను. ఏమి మామాయని ధర్మరాజడుగగా యుద్ధములో యెన్నివేరా చూపుటకు వచ్చితిని. కడపట యిటులాయెను అని శల్యుడు దుర్యోధనుడు చేసిన మోసమును తెలిపెను. మామా నీవు సత్యము తప్పకుము. ఏడక్షౌహిణులు ఉన్నారు. కృష్ణుడున్నాడు. నీవు ఒకడు లేకున్న నేమి. ఒకటిమాత్రము చేయవలయును కృష్ణునికి బ్రహ్మసృష్టిలో సరిసమానముగ సారథ్యము చేయుతగినవాడవు నీవేను. కావున దుర్యోధనుడు నిన్ను ప్రార్థించి పాదములలోపడి కర్ణునికి సారథిగ యేర్పరచును. అపుడు వానికి అస్థైర్యము కలుగునటుల కొన్నిమాటలు చెప్పవలయును అని ధర్మరాజనెను. ఏమాటలు చెప్పిన వాడు తలయెత్తుటకు లేకపోవునో అమాటలు చెప్పెదను.ఎంత బాధకము కలుగవలయునో అటుల చేసెదను అని శల్యుడనెను. ఇంతచాలును. (శల్యునగా బాణము,) నీపేరు యెటులున్నదో అటుల చేయువలయును. బాణమువలె వాని మనసును చెడుపుము అని ధర్మరాజనెను. ధర్మపుత్రా భగవత్సంకల్పము. అచటికి పోవలసి వచ్చెను. పోయి న్యాయముగ చేయుచున్న సరికాదు. ఎచట కృష్ణార్జునులున్నారో అచట జయమున్నది. నేను కర్ణసారథ్యములో అటుల చేసెదను. అనిచెప్పి శల్యుడు అచటికి పోయి చేరెను. స్వామి వచ్చియుండెను. దుర్యోధనుడు పదునొకండు అక్షౌహిణుల సైన్యముతో సిద్ధముగనుండెను. అర్జునా మీరు పదుమూడు సంవత్సరములు రాజ్యము విడిచి పోగా పరదేశులౌదురనియు వాడు పదుమూడు సంవత్సరములు రాజ్యమేలుటచేత వానిమీద అందరును ప్రీతివహింతురనియు, నేనొకడనే మీకు సహాయుడనగుదుననియు తలచియుంటిని. ఏమి సైన్యమురా అని స్వామి అర్జునుని బుజముమీద చేయివేసికొని తమసైన్యమును చూపి చెప్పెను. కృష్ణుడు ఉత్తరాకల్యాణమునకు వచ్చునపుడు ముక్కుపట్టుకొని వచ్చెను. ఉత్తరగోగ్రహణములో యేనుగులు చంపబడెను. రక్తమాంసములు పడియుండినందున దుర్గంధముగ నుండెను. ఇప్పుడు సువాసనగ నుండెను. మదించిన యేనుగు లుండుటచేత మదజల వాసనగ నుండెను. అర్జునా

ఇంతసేన మీకు సహాయముగ వచ్చునని నేను తలపలేదురా యని స్వామి అనగా కృష్ణా అంతయు నీయనుగ్రహమని అర్జును డనెను.

(52) విదురనీతి.

ధృతరాష్ట్రమహారాజు పాంచాలరాజ పురోహితునితో యోచించి సంజయునితో చెప్పిపంపెదనని తగుమర్యాదచేసి పంపగా యెందుకైనను యుద్ధసన్నద్ధులుగ నుండుట యుక్తమనితలచి పాండవులు సేనలను సమకూర్చి అర్జునునిపంపి స్వామిని రప్పించిరి. ఇరు తెగలవారును యుద్ధసన్నద్ధులై యుండిరి. భగవద్గీత 1 అధ్యా 31 శ్లోకములో భీష్మాదులతో యుద్ధముచేయుట పరాక్రమ మగునాయని అర్జునుడు అనినటుల ధర్మరాజు రెండుతెగల సైన్యములనుచూచి చింతించగా శల్యుడు సమాధానము చెప్పెను. ఇంద్రుడు పడినబాధలో నిది యెంతమాత్రము. వృత్రాసురవధము మొదలైన వానిచేత పడినసంకటము చెప్పతరముకానిదిగ నున్నది. ఇంద్రాదిదేవతలకును కర్మము వదులలేదు. కావున మీరు నెమ్మదిగ నుండవలయును అని శల్యుడు చెప్పిపోయెను. కావున పాండవులు తమయొక్క దేవత్వమును మార్చుకొని వచ్చియున్నామనియు, తాము శ్రమపడుట ఆశ్చర్యము కాదనియు, పరమాత్మయే మానుషరూప మెత్తి శ్రీరామావతారమున అనేక బాధల పడెననియు అనేకవిధముల సమాధానపరచుకొని యుండిరి.

ధృతరాష్ట్రమహారాజు సంజయుని పిలిచి నీవు మహాయోగ్యుడవగుటచేత మాయుభయులకును క్షేమము కలుగునటుల మాయభిప్రాయములను తెలిపిరమ్మని పంపెను. సంజయుడు ఉపప్లావ్యమునకువచ్చి సాక్షాత్ భగవత్సన్నిధానమున పెద్దసభలోనుండు పాండుపుత్రులను జూచెను. భగవద్గీత 7 అధ్యా 19 శ్లో అనేకజన్మములకు పిమ్మట సర్వము వాసుదేవుడని తెలిసి నన్నాశ్రయించుచున్నాడు, అట్టిమహాత్మ దుర్లభమని స్వామి చెప్పెను. అట్టి అసాధ్యకరమైన భగవంతుని పరమానుగ్రహమునకు పాండవులు పాత్రులైయుండుటకు సంజయుడు ఆశ్చర్యపడి ధర్మపుత్రునితో కొన్ని వాక్యములు చెప్పనారంభించెను. పరమాత్మయొక్క పరమానుగ్రహపాత్రుడైన సంజయుడు పరమానందము నొంది నమస్కరించి రెండుకోటులలోను యుద్ధసన్నాహమై యున్నది. దాయాదులగుటచేత యుద్ధమునకు ప్రసక్తి కలిగినది. క్షత్రియ ధర్మమేను. మీరు పరమాత్మను సహాయముగ పొందియున్నారు. అటులే జరుపవచ్చును. మీకు యేడక్షోహిణులు వారికి పదునొకండు అక్షోహిణులు సేనయున్నది. మీరు యేవురు. వారు నూర్గురు. యుద్ధము పొసగిన విపరీతము సంభవించును. కావున బలాబలములను యోచింపవలయును అని చెప్పెను. ఆవాక్యము వినగనే ధర్మపుత్రునికి కోపమువచ్చి మీరు చెప్పిన దరిద్రవీరులకై బలాబలములను యోచించుటయా. మనభీమసేనుడు జీవించి

యుండ్డిన ఇంద్రాదిదేవతలు కూడి వచ్చినను భయములేదు. సంజయా యేమిచెప్పితివి. జాగ్రతగ మాటలాడుము. భీమునివంటివారే అర్జున నకుల సహదేవులు అనెను. ఆమాట వినగనే వారు పరమానందముతో నుప్పొంగిరి. సహదేవునికి మరియొక విశేషము. (అసహిష్ణువు.) వీరందరును మర్యాదకై అణగియుందురు. ఇతడు యెదుటనే అతిక్రమింపగలడు. కావున మాకు భయములేదు. అని నిష్ఠురముగ బలికెను. సంజయుడు గడగడలాడెను. ధర్మరాజు– సంజయా దుర్యోధనాదులు నశించి పోయిన మాకులమే నశించిపోవుటచేత ఆముసలివానికి బుద్ధివచ్చుటకై నావాక్యములుగ జెప్పుము. ముసలివాడు బుద్ధితెచ్చుకొని కొడుకుకు బుద్ధిచెప్పనియెడల పాండవుల కోపమను అగ్నిలో మిణుగురులవలె పడ్డి వారు నశించిపోవుదురని చెప్పుము. సం– ధర్మపుత్రా బహునిష్ఠురముగ మాటలాడుచున్నావు. ఇది నీస్వభావమునకు తగినది కాదు. మీయొక్క శాంతగుణము నెరిగినవారగుటచేతనే తమయొద్ద విన్నవించునటుల అజ్ఞాపించిరి. శాంతింపవలయును. ధ– సంజయా మాకు కలిగిన పరిభవము చాలును. పాంచాలియొక్క మానభంగవిషయము తలచిన దేహము మండుచున్నది. అట్టిసమయములో వృద్ధుడు చూచి సహించియుండెనుకదా. వయస్సుచెల్లియు ప్రయోజనము లేకుండువానిమాట వినతగదు. సం– మరి యెవరిమాట విందువు. ధ– సంజయా యీబ్రహ్మసృష్టిలో ద్వారకానాథునికి మించిన హితముకోరిన బంధువు లేడు. కావున వారియొక్క వాక్యముతప్ప మరియొకరి మాట వినను విద్యావంతుడుగను హితముకోరువాడుగను వీర్యవంతమై సుఖకరమై రోగమును పోగొట్టు ఔషధప్రాయుడుగను ఉండు శ్రీకృష్ణపరమాత్మయొక్క వాక్యమును మాత్రము విందును. వేరువిధముగ చెప్పను. (ధర్మపుత్రుడు యిటుల చెప్పగనే సంజయుడు కృష్ణునొద్దకు వచ్చి నమస్కరించి ధర్మపుత్రునికి చెప్పుమని కోరెను.) కృ– బావా నన్నేల ముందుకు త్రోయుచున్నారు. ఎందరో పెద్దలున్నారు. వారితో యోచించి తమకు యెటులతోచునో అటుల చేయరాదా. ధ– స్వామీ మీరటుల చెప్పరాదు. గరుడధ్వజుడైన మిమ్ము వినా గత్యంతరము లేనివారము. నీవు యెటుల చేయుడనిన అటుల చేయుటకు సిద్ధముగ నున్నాము. నీవు స్తోత్రప్రియుడవగుటచేత బిగువు చేయుచున్నావు. నీవేగతియని మాటిమాటికిని తెలుపవలయునా. ద్యూతమునకు ఒప్పుకొని సత్యపాశబద్ధుడనై వనవాసక్లేశములను సహించి, పన్నెండవమాసమున వాతవాదముచేయగా సమాధానపరచి వనవాసమును పూర్తిగ జరిపి అజ్ఞాతవాసమును జరిపి సత్యమును కాపాడుకొంటిని. ఈమార్గమున నేదైన తప్పు లుండ్డిన మన్నించి కాపాడుము బదులుచెప్పి పంపుము. కృ– అటులైన సరి. సంజయా ధృతరాష్ట్రుని యభిప్రాయమును దుర్యోధనుడు ఒప్పుకొనెనా. వాడు మిగుల అయోగ్యుడు. చెప్పినటుల వినడు పాండవులు పరమయోగ్యులు. ఎటులచెప్పిన అటుల చేయగలరు. వారి విషయమున చింతలేదు. తనపుత్రుని సరిపరచుకొనుమని చెప్పుము. అనిస్వామి తీవ

ముగ చెప్పిపంపెను. సంజయుఁడు నాలుగడుగులు పెట్టగా ధర్మపుత్రుఁడు పిలిచి సంజయా నేను ఆగ్రహముతో పలికినది చాలక మాపక్షమున శ్రీకృష్ణమూర్తియు చెప్పెను. ఇట్టిమాటలచే సంధి పొసగదని నాకు తోఁచుచున్నది. దుర్యోధనుఁడు అయోగ్యుఁడు. రాజ్యము రుచి మరిగినవాఁడు సులభముగ మాయంతట యీయఁడు. అర్ధరాజ్యము యిచ్చుటకు ప్రయత్నింపుము. అటుల సరిపడనియెడల పాండవులేవురికిని ఐదుగ్రామములైనను యీయుమని చెప్పుము. ఇదియే కడపటిమాట అని చెప్పెను. సంజయుఁడు నమస్కరించి వారియనుమతిని పొంది ధృతరాష్ట్రునియొద్దకు పోయి నమస్కరించి రాజా పాండవులకు యుద్ధములో ఉగ్రమైన ఉత్సాహము కలిగియున్నది. ధర్మపుత్రునికి ఆగ్రహము తలకెక్కి పోయెను. వారివిషయమున జరిపిన అన్యాయమునకై మనవారి కట్టిగతిరైనను రావలసినదేను అనెను. సంజయా వాస్తవమని ధృతరాష్ట్రుఁడనెను. పాండవులేవురికిని ఒకరికంటెనొకరికి అధికముగ ఆగ్రహము కలిగియున్నదనియు, ధర్మరాజునకు శ్రీకృష్ణునికిని ఆగ్రహము కలిగియున్నదనియు, విని ధృతరాష్ట్రుఁడు గడగడ వడకసాగెను. ఇంటిమీఁద కట్టియుండు ధ్వజము గాలిలేనిసమయములో పటపట కొట్టుకొనిన యెడల అపశకునమగును. వంశమునకు మూలపురుషుఁడైన ధృతరాష్ట్రుఁడు రాజనగరుకు మూలమైన పతాకములు కారణములేక కొట్టుకొనుటయు, తనకు కారణములేక వడకు పుట్టుటయు, చూచి యీరెండును అపశకునములని తలచి భయపడి యేమియు తోఁచక సంజయా యింటికి పొమ్ము. రాత్రి యాయెను. ఉదయమున సభలో దుర్యోధనాదులయెదుట ధర్మపుత్రుని వాక్యములను సవిస్తరముగ చెప్పుము అని పంపి, యెప్పుడును కోపమురాని ధర్మపుత్రునికి కోపము వచ్చుటయు సర్వలోక సముఁడైన జగత్కుటుంబియైన ద్వారకానాథుఁడు ఒకపక్షము వహించి మాటలాడుటయు తలచి భయపడుచు విచారములో నిద్రపట్టక తపించుచుండెను.

ధృతరాష్ట్రుఁడు అటుల నిదురలేక తపించుచు విదురుని రప్పించెను. విదురుఁడు అనేకనీతులు చెప్పెను. అందు ముఖ్యమైనది. సుఖము లారు, ధనము మీఁదమీఁద వచ్చుచుండవలయును. నిత్యము కలుగుటమాత్రము చాలదు. రోగములేక యుండవలయును. అనుకూలమైనభార్య యుండవలయును. నిష్ఠురవాక్యములు పలుకునదిగను ప్రియవాక్యములు పలుకునదిగను ఉండవలయును. ఇటు లుండుట దుర్లభము. బయటిసుఖమనియు లోపలిసుఖమనియు సుఖములు రెండు విధములు. ఊరిలో విశేషమర్యాదజరుగుట బయటి సుఖము. ఇంటికి రాగనే భార్య పులిపలెనుండి మర్యాదలేని మాటలచేత నొప్పించునదిగాక ప్రియవాక్యములు బలుకునదిగ నుండుట లోపలి సుఖము. పూర్వపుణ్యము వలననే యీరెండుసుఖములు కలుగునని స్కాందపురాణములో చెప్పియున్నది. దుర్యోధనునివంటి పుత్రుఁడుగాక సత్పుత్రుఁడు కలుగవలయును. ఆయువు గుణము కలిగినపుత్రుఁడు కావలయునని మృకండునిభార్య అతని యనుమతిమీఁద అడుగగా